# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా


RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 98 | సోమవారం 7-04 -2025 | పేజీలు : 12 | వెల-6




## వృద్ధిరేటులో ఏపీ రాష్ట్రానికి

# రెండో స్థానం



- ఏపీప 8.21%
- ఏపీ రైజింగ్
- తలసరి ఆదాయంలో మూడో స్థానం
- కేంద్ర గణాంకాల శాఖ నివేదిక
- రాష్ట్రం గాడిన పడింది
- ఆంధ్రప్రదేశ్ ఈజ్ రైజింగ్ 'ఎక్స్'లో చంద్రబాబు హర్షం
- జగన్ హయాంలో వృద్ధి రేటు 6.19 శాతమే

అమరావతి, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): గత ఆర్థిక సంవత్సరం(2024-25)లో జీఎస్‌డీపీ వృద్ధిరేటులోనూ, తలసరి ఆదాయం పెరుగుదలలోనూ రాష్ట్రం విశేషంగా రాణించిందని కేంద్రం వెల్లడించింది. 8.21 శాతం వృద్ధి రేటుతో రాష్ట్రం రెండో స్థానంలో, తలసరి ఆదాయం వృద్ధిలో మూడోస్థానంలో నిలిచినట్లు కేంద్ర గణాంకాలు-కార్యక్రమాల అమలు శాఖ (ఎంవోఎస్‌పీఐ) తెలిపింది. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తంచేశారు. రాష్ట్రప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో రాష్ట్రం గాడిలో పడిందని, ఆత్మవిశ్వాసం పెంచేలా ఫలితాలు వస్తున్నాయని ఆదివారం 'ఎక్స్'లో తెలిపారు. 'ఆంధ్రప్రదేశ్ ఈజ్ రైజింగ్' అని వ్యాఖ్యానించారు. కేంద్రం నివేదిక ప్రకారం.. వైసీపీ హయాంలో 2023-24లో వృద్ధిరేటు కేవలం 6.19 శాతమే ఉండగా.. 2024-25లో 8.21 శాతం సాధించి దేశంలోనే రెండో స్థానంలో నిలిచింది. ఒక్క ఏడాదిలోనే 2.02 శాతం పెరిగింది. వ్యవసాయం, పరిశ్రమలు, సేవలు, ఇంధన రంగం సహా పలు రంగాల్లో తీసుకొచ్చిన విధానాలతో మెరుగైన ఫలితాలు వస్తున్నాయని సీఎం తెలిపారు. ఇది రాష్ట్ర ప్రజల సమష్టి విజయమంటూ అందరికీ అభినందనలు తెలిపారు. బంగారు భవిష్యత్ కోసం కలిసి ప్రయాణాన్ని కొనసాగిద్దామని పిలుపిచ్చారు.

# ఎమ్మెల్యేల కినుక

- నామినేటెడ్ పదవుల భర్తీపై అసంతృప్తి
- రెండో విడతలో 6 ఏఎంసీలు జనసేనకు
- ఆ ఆరుచోట్లా టీడీపీ ఎమ్మెల్యేల ప్రాతినిధ్యం
- వారు సిఫారసు చేసిన నేతల పేర్లు పక్కకు
- సమాచారం కూడా ఇవ్వని అధిష్ఠానం
- అసంతృప్తి వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యేలు
- చంద్రబాబు దృష్టికి నామినేటెడ్ వ్యవహారం
- పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లాకు బుజ్జగింపుల బాధ్యత

నామినేటెడ్ పదవుల భర్తీపై టీడీపీ సీనియర్ నేతలు, ఎమ్మెల్యేల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఇటీవల భర్తీ చేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ)ల విషయంలో తమ మాట చెల్లుబాటు కాకపోగా.. కనీసం తమకు సమాచారం కూడా ఇవ్వకుండా జనసేనకు చైర్మన్ పదవులను కేటాయించడం ఏమిటని ఆరుగురు ఎమ్మెల్యేలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 218 వ్యవసాయ మార్కెట్ కమిటీలు ఉండగా ప్రస్తుతానికి 85 కమిటీలకు చైర్మన్లను నియమించారు. వీటిలో టీడీపీకి 68, జనసేనకు 14, బీజేపీకి 3 ఏఎంసీలు దక్కాయి. పొత్తులో భాగంగా నామినేటెడ్ స్థానాల్లోనూ జనసేన, బీజేపీకి అవకాశం ఇస్తున్నారు. ఇప్పుడు ఇదే టీడీపీలో అసంతృప్తికి కారణమవుతోంది. అసంతృప్త ఎమ్మెల్యేల విషయం తెలుసుకున్న పార్టీ అధినేత చంద్రబాబు వారికి సర్దిచెప్పే బాధ్యతను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు అప్పగించారు. పొత్తులో ఉన్నప్పుడు సర్దుబాట్లు తప్పవని, రెండేళ్లు ఓపిక పడితే మనవారికి అవకాశం దక్కుతుందని అసంతృప్త ఎమ్మెల్యేలకు చెప్పాలని పల్లాను చంద్రబాబు

# అమరావతిలో సైన్స్ సిటీ

**రూ.200 కోట్ల వ్యయంతో 50 ఎకరాల్లో నిర్మాణం**



## నేడు, రేపు అల్లూరి జిల్లాలో

# డిప్యూటీ సీఎం పర్యటన







# దాచాలంటే దాగునులే

- వయసు కనపడనివ్వకుండా చేసే మార్గాలెన్నో!
- యాంటీ ఏజింగ్ క్రీముల నుంచి.. లేజర్, కణజాల చికిత్సల వరకూ అందుబాటులో..
- 3 పదుల వయసు దాటిన మహిళల్లో చాలా మంది చూపు ఆయా చికిత్సల వైపు!
- మగవారిలో ఎక్కువగా హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్, బొటాక్స్ చికిత్సలు!
- రూ.వేల కోట్ల వ్యాపారంగా యాంటీ ఏజింగ్ రంగం
- అర్హత లేనివారితో ఈ చికిత్సలు చేయించుకుంటే కష్టాలు కొరితెచ్చుకున్నట్టే..
- ప్లాస్టిక్ సర్జన్ల హెచ్చరిక

# రమణీయం.. రాములోరి కల్యాణం



- భద్రాచలంలో వైభవంగా సీతారాముల కల్యాణోత్సవం
- ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం దంపతులు
- నేడు శ్రీరామ మహాపట్టాభిషేకం వస్త్రాలు సమర్పించనున్న గవర్నర్

భద్రాద్రి రాములోరి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. రామ నామ జపంతో భక్తులు పరవశించిపోతుండగా.. వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య సీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహించారు. శ్రీరామ నవమి సందర్భేగా ఆదివారం తెల్లవారుజామున 2 గంటలకే స్వామివారికి సుప్రభాత సేవ నిర్వహించారు. అనంతరం తిరువారాధన, ఆరగింపు, మంగళాశాసనం, అభిషేకం చేశారు. తదుపరి ధ్రువమూర్తులకు కల్యాణం నిర్వహించారు.

# ఎమ్మెల్యేల కినుక

ఆదేశించారు. రెండో విడతలో 6 ఏఎంసీలు జనసేనకు కేటాయించారు. ఆయా నియోజకవర్గాల్లో టీడీపీ ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ ఆరుగురు ఎమ్మెల్యేలు తాము సిఫారసు చేసిన పేర్లను పక్కనపెట్టి జనసేనకు ఏఎంసీలు కేటాయింపుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తమ నియోజకవర్గ పరిధిలోని ఏఎంసీలను భర్తీ చేసే సమయంలో కనీసం తమకు సమాచారం ఇవ్వాలన్న విషయాన్ని పార్టీ అధిషా'నం విస్మరించడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. కనీసం తాము సిఫారసు చేసిన పేర్లను పక్కన పెడుతున్న విషయాన్ని కూడా తెలియజేయకపోవడం దారుణమని వ్యాఖ్యానిస్తున్నారు.పార్టీ తీరు కారణంగా నియోజకవర్గాల్లో తాము అవమానాలకు గురవుతున్నామని ఎమ్మెల్యేలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఎమ్మెల్యేలతో మాట్లాడి బుజ్జగించే ప్రయత్నాలు చేస్తున్నారు.

**జనసేనలో జూనియర్లకు పదవులు** జనసేనలో మరీ జూనియర్లకు పదవులు దక్కుతుండటం కూడా టీడీపీ సీనియర్ నేతల్లో తీవ్ర అసంతృప్తికి కారణమవుతోంది. టీడీపీలో ఎప్పటి నుంచో పనిచేస్తున్న సీనియర్ నాయకులకు సైతం పదవులు దక్కడం లేదని వాపోతున్నారు. జనసేనలో మాత్రం తమ కన్నా ఆలస్యంగా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన వారికి పదవులు దక్కుతుండటాన్ని టీడీపీ సీనియర్ నేతలు జీరి?ంచుకోలేకపోతున్నారు. పార్టీ అధిషా'నం సైతం ఇలాంటి వారిని బుజ్జగించడంపై దృష్టి సారించడం లేదు.

**ఆ ఆరుచోట్లా ఇదీ పరిస్థితి** డిప్యూటీ స్పీకర్ రఘురామకృష?రాజు ప్రాతినిధ్యం వహిస్తున్న ఉండి నియోజకవర్గంలో ఉండి వ్యవసాయ మార్కెట్ యార్డుకు చైర్మన్‌గా జనసేనకు చెందిన జుట్టుగ నాగరాజును నియమించారు. ఇక్కడ రఘురామ టీడీపీ నుంచి మరొకరి పేరును సిఫారసు చేశారు.

కృషా? జిల్లా గన్నవరం నియోజకవర్గంలో గన్నవరం మార్కెట్ యార్డు చైర్మన్‌గా జనసేనకు చెందిన గరికపాటి శివశంకర్ పేరును ప్రకటించారు. ఇక్కడ కూడా టీడీపీ నుంచి స్థానిక ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు వేరే పేరును సిఫారసు చేశారు. కృషా? జిల్లా పెడన నియోజకవర్గంలో పెడన వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్‌గా జనసేనకు చెందిన అనంత లక్ష్మిని నియమించారు. ఇక్కడ స్థానిక టీడీపీ ఎమ్మెల్యే కాగిత కృష?ప్రసాద్ ఆ పార్టీ నుంచి వేరే పేరును పంపారు.

విశాఖపట్నం జిల్లాలో మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు భీమునిపట్నం వ్యవసాయ మార్కెట్ యార్డుకు టీడీపీ నుంచి ఒక పేరును సిఫారసు చేయగా జనసేనకు చెందిన రామస్వామి నాయుడు పేరు ప్రకటించారు. శ్రీకాకుళం జిల్లా రాజాం నియోజకవర్గంలో రాజాం వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్‌గా జనసేనకు చెందిన పొగిరి కృష?వేణిని నియమించారు. ఇక్కడ స్థానిక ఎమ్మెల్యే కొండ్రు మురళి టీడీపీకి చెందిన మరొకరి పేరు సిఫారసు చేశారు. బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్‌గా కొత్తపల్లి వెంకటలక్ష్మి (జనసేన)ని నియమించారు. కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు టీడీపీ నుంచి మరొకరి పేరు సిఫారసు చేశారు.

# రమణీయం.. రాములోరి కల్యాణం

ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజారామయ్యర్, కమిషనర్ శ్రీధర్ పాల్గొన్నారు. ఉదయం 9.45 గంటలకు వేద పండితుల మంత్రోచ్ఛరణ నడుమ ఊరేగింపుగా మిథిలా స్టేడియంలోని కల్యాణ మండపానికి స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను తీసుకొచ్చారు. స్వర? సింహాసనంపై స్వామివారిని, అమ్మవారిని ఆసీనులను చేశారు. కళ్యాణం సందర్భంగా భక్తరామదాసు చేయించిన నగలను వధూవరులకు ధరింపజేశారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఎనుముల రేవంత్‌రెడ్డి తొలిసారి సతీసమేతంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామి, అమ్మవార్లకు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. రేవంత్‌రెడ్డి, ఆయన సతీమణి గీత ఉదయం 11.33 గంటలకు రామాలయానికి చేరుకున్నారు. వేద పండితులు ఆశీర్వచనం అందజేశారు. పూజల తర్వాత సీఎం దంపతులు 11.45 గంటలకు మిథిలా స్టేడియానికి చేరుకున్నారు. అక్కడ జీలకర్రబెల్లం సమయంలో పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను రామయ్యకు సమర్పించారు. మధ్యాహ్నం 12 గంటలకు అభిజిత్ లగ్నం సమీపించగానే వేద పండితులు ఉత్సవమూర్తుల శిరస్సుపై జీలకర్ర బెల్లం ఉంచారు. అనంతరం మూడు సూత్రాలతో కన్నుల పండువగా మాంగళ్య ధారణ నిర్వహించారు. సీతారాముల కల్యాణాన్ని డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు తుమ్మల, పొంగులేటి తిలకించారు. అదేవిధంగా హైకోర్టు న్యాయమూర్తులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. టీటీడీ తరపున చైర్మన్ బీఆర్ నాయుడు శ్రీసీతారాములకు పట్టు వస్త్రాలు సమర్పించారు.

**భారీగా తరలివచ్చిన భక్తజనం** సీతారాముల కల్యాణాన్ని తిలకించడానికి తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. వసతి సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎండ తీవ్రతను తాళలేక అవస్థలు పడ్డారు. కల్యాణ మండపానికి చేరుకునే మార్గాల్లో బారికేడ్లను ఏర్పాటు చేయడంతో భక్తులు ఇక్కట్ల పాలయ్యారు. సీఎం రేవంత్‌రెడ్డి వచ్చే సమయంలో గంటపాటు సామాన్య భక్తులకు స్వామి వారి దర్శనాన్ని నిలిపివేశారు. ఒక మహిళా ఎస్సై అత్యుత్సాహం ప్రదర్శించారు. నిఘా వర్గాల సిబ్బందిని సైతం వెళ్లిపోవాలని హుకుం జారీ చేయడం గమనార్హం. ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు సీఎం రాకను చిత్రీకరించేందుకు ప్రయత్నించగా వారినీ ఆ ఎస్సై వెళ్లిపోవాలని హెచ్చరించారు. తమకు పాస్‌లు ఉన్నాయని చెప్పినా వినిపించుకోలేదు. చివరిలో కల్యాణ తలంబ్రాల కోసం భక్తులు తీవ్ర ఇబ్బంది పడాల్సి వచ్చింది.

**నేడు శ్రీరామ మహాపట్టాభిషేకం**

కల్యాణం అనంతరం ఒక్క రామయ్యకు మాత్రమే నిర్వహించే విలక్షణ ఉత్సవం మహాపట్టాభిషేకం. ఏటా శ్రీరామ నవమి మరుసటి రోజు జరిగే ఉత్సవాన్ని శ్రీరామ మహాపట్టాభిషేకంగా పేర్కొంటారు. ఇందులో భాగంగా శ్రీరాముడికి ఆభరణాలతో పాటు రాజదండం, రాజముద్రిక, ఛత్రం, శంఖు, చక్రాలు, కిరీటం ధరింపజేస్తారు. సోమవారం నిర్వహించే ఈ పట్టాభిషేకానికి భద్రాచలం దేవస్థానం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. శ్రీరామ మహాపట్టాభిషేకానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున గవర్నర్ జిష?దేవ్‌వర్మ పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు.

# దాచాలంటే దాగునులే

ఆమె ఓ పేజ్ 3 సెలబ్రిటీ. ఇటీవలే మనవరాలికి ఓణీల ఫంక్షన్ చేసింది. అప్పటిదాకా చాలా మందికి ఆమె వయసు హాఫ్ సెంచరీ దాటిందని తెలియదంటే ఆశ్చర్యమే! ఎందుకంటే ఆమె ముఖంలో చూద్దామన్నా వార్ధక్యపు ఛాయలు కనపడవు. అలా కనపడకుండా ఉండడానికి ఆమె ఏం మాయ చేస్తోంది?

మనిషి ఎన్ని సాధించినా తప్పించుకోలేనివి జర (ముసలితనం), మరణం.. అని చాలా మంది ఆధ్యాత్మికవేత్తలు చెబుతుంటారు! రోగం, జర, మరణం ప్రతి ప్రాణికీ తప్పవని తెలుసుకున్నాకే రాజకుమారుడైన సిద్ధార్థుడు తపస్సు చేసి బుద్ధుడయ్యాడు!! కానీ అదంతా గతం. మృత్యువు సంగతి పక్కన పెడితే.. ముసలితనాన్ని కనీసం కొన్నాళ్లపాటయినా జయించి, యవ్వనంగా కనిపించేలా చేసే పరిజ్ఞానాలు ఇప్పుడు చాలానే అందుబాటులోకి వచ్చాయి. ఎప్పటికీ యవ్వనంగాకనిపించాలనుకునేవారి సంఖ్య కూడా ఎక్కువైంది. ఒకప్పుడు సినీ తారలకు మాత్రమే పరిమితమైన యాంటీ ఏజింగ్ చికిత్సలు ఇప్పుడు సామాన్యులకూ చేరువయ్యాయి. డబ్బు ఎక్కువగా ఉన్నవారు.. కాస్తంత ఖరీదైనా సరే వినూత్నమైన పరిష్కారాల వైపు చూస్తున్నారు. యాంటీ ఏజింగ్ చికిత్సల కోసం కొందరు సరాసరిన నెలకు 10-15 వేల రూపాయలను ఖర్చు చేస్తోంటే, కొంతమంది 50-90 వేల రూపాయలను కూడా ఖర్చు చేస్తున్నారు. దీంతో యాంటీ ఏజింగ్ చికిత్సల వ్యాపారం బాగా జోరందుకుంది. సాధారణంగా వయసు పెరిగే కొద్దీ చర్మం సాగడంతోపాటు తేమ కోల్పోతుంది. ఫలితంగా ముడతలు, గీతలు, బుగ్గలు లోపలకు చొచ్చుకుపోవడం.. వంటి మార్పులు సంభవిస్తాయి. జుట్టు తెల్లబడడం, ఊడిపోవడం సరేసరి. జన్యుపరమైన కారణాలు, జీవనశైలి మార్పులు, రోజువారీ జీవితంలో మనం వాడే వస్తువుల్లో ఉండే రసాయనాల వల్ల వయసు మీరే ప్రక్రియ కొందరిలో మరికొంత వేగంగా జరుగుతుంది. అలాంటివారంతా యాంటీ ఏజింగ్ చికిత్సలపై ఆసక్తి చూపుతున్నారని అంబ్రోసియా క్లినిక్ వ్యవస్థాపకురాలు, ప్రముఖ ప్లాస్టిక్ సర్జన్ ప్రీతి శుక్లా తెలిపారు. క్లినిక్‌లకు వెళ్లి చేయించుకునే పెద్ద పెద్ద చికిత్సల సంగతి పక్కనపెడితే ప్రస్తుతం అందరూ ఎక్కువగా వాడుతున్నవి.. యాంటీ ఏజింగ్ క్రీములు. సూర్యుడి అతినీలలోహిత (యూవీ) కిరణాల బారిన పడకుండా చర్మాన్ని కాపాడే ఈ క్రీముల వల్ల.. ముడతలు పడటం, నుదుటిపై గీతలు రావడం వంటి సమస్యలను కొంతమేరకు నివారించవచ్చు. అయితే, ఇలాంటి క్రీమ్‌లతో ఫలితాలు పరిమితమేనని.. చాలా మంది కాస్మెటాలజిస్టులు, డెర్మటాలజిస్టులు, ప్లాస్టిక్ సర్జన్లు చెబుతున్నారు. ఎందుకంటే.. అందరికీ అనువుగా ఉండేలా వాటిని అతి తక్కువ గాఢతతో చేస్తారని, సాధారణ చర్మం కలిగినవారికి మాత్రం వాటితో కొంత ఫలితం ఉంటుంది తప్ప అందరికీ ఒకే స్థాయిలో ఉండదని వారు వివరిస్తున్నారు. ఇక.. ప్రస్తుతం భారతీయ యాంటీ ఏజింగ్ మార్కెట్‌లో ఎక్కువగా వినిపిస్తున్న మాట.. 'బయో రీ మోడలింగ్'. దీనిలో భాగంగా చర్మానికి తేమ అందించడంతో పాటు కొలాజెన్ ఉత్పత్తి అయ్యేలా చర్మాన్ని ప్రేరేపిస్తారు. చర్మంలో సాగే గుణాన్ని పెంపొందింపజేస్తారు. చికిత్సలేవైనా సరే, ఎంత చెప్పినా సరే ఒత్తిళ్లతో కూడిన ఉద్యోగాలు చేసేవారికి వాటితో మెరుగైనఫలితాలు రావడం కష్టమేనని హెయిర్‌లైన్ స్టూడియో అ?ధినేత, సెలబ్రిటీ స్టైలిస్ట్ వంశీ అభిప్రాయపడ్డారు. వేళకు పౌష్టికాహారం తీసుకుంటూ, కంటి నిండా నిద్రపోతూ, నిత్య వ్యాయామాలు చేసేవారికి ఈ చికిత్సలు బాగా ఉపకరిస్తాయని ఆయన పేర్కొన్నారు. "సహజంగా వచ్చేదే అందం, అది తెలుసుకుంటేనే ఆనందం" అంటారాయన.

**బోలెడన్ని చికిత్సలు..** వయసు మీద పడుతున్నా యవ్వనంగా కనిపించేలా చేయడానికి అనేక రకాల చికిత్సలున్నాయి. ప్రాథమికంగా యాంటీ ఏజింగ్ క్రీములు మొదలు.. కణజాల స్థాయిలో చర్మం పై ప్రభావం చూపే ఫేషియల్ సీరమ్‌లు, మాయిశ్చరైజర్ల దాకా పలు ఉత్పత్తులు, ప్రక్రియలు ఉన్నాయి. వాటిలో ముఖ్యమైనవి..

**బొటాక్స్:** ముఖంపై ముడతలను పోగొట్టడానికి ఇచ్చే ఒక న్యూరో టాక్సిన్ ప్రొటీన్ ఇది. దీనిని బ్యాక్టీరియం క్లోస్ట్రిడియం బొటులినమ్ అనే బ్యాక్టీరియా ఉత్పత్తి చేస్తుంది. దీనిని మన కండరాల్లోకి చొప్పిస్తే ఆ కండరాలు పనిచేయడం మానేస్తాయి. దీనివల్ల చర్మంపై గీతలు తగ్గుతాయి. ముడతలు పోతాయి. చర్మం మృదువుగా కనిపిస్తుంది. వయసు తక్కువగా అనిపిస్తుంది. అయితే.. ఈ ఇంజెక్షన్ సరిగ్గా చేయకపోయినా, అది సరైన కండరాల్లోకి వెళ్లకపోయినా ఫలితాలు చాలా ఇబ్బందిగా ఉంటాయి. సంవత్సరానికి 2-3 మూడు ఇంజెక్షన్లు చేయాల్సి ఉంటుంది. ఒక్కో సెషన్‌కూ 15-20 వేల రూపాయల వరకూ ఖర్చవుతుంది.

**ఫిల్లర్లు:** ఫిల్లర్స్‌లో హైల్యూరానిక్ యాసిడ్ ఉంటుంది. కళ్ల కింద గుంతలు, నవ్వినప్పుడు వచ్చే గీతలను పూరించడానికి వాడతారు. దీని ఖర్చు 20-40 వేల రూపాయల వరకూ ఉంటుంది. ఫిల్లర్ నాణ్యత, డాక్టర్ అర్హతలను బట్టి కూడా ఈ ఖర్చు మారుతుంటుంది.

**కెమికల్ పీల్:** ఈ పద్ధతిలో కెమికల్ సొల్యూషన్‌ను చర్మం లోపలకు జొప్పిస్తారు. తద్వారా చర్మం పై పొర తొలగిస్తారు. కొత్తగా వచ్చే చర్మం కాంతివంతంగా ఉంటుంది. ఈ యాంటీ ఏజింగ్ చికిత్స ఖర్చు ఒక్క సిటింగ్‌కు రూ.3 వేల నుంచి రూ.5 వేల దాకా ఉంటుంది.

**ఫోటోఫేషియల్:** ఇది కాంతి ఆధారిత చికిత్స. కొల్లాజెన్ ఉత్పత్తి మెరుగుపరచడానికి, వయసు ప్రభావం తగ్గించడానికి వినియోగిస్తారు. చర్మం మృదువుగా మారేందుకు, పునరుత్తేజం కావడానికి ఈ చికిత్స తోడ్పడుతుంది. దీనిలోనూ రెండు రకాలు ఉన్నాయి. ఒకటి ఎల్ఈడీ అయితే మరోటి ఇంటెన్స్ పల్స్‌డ్ లైట్ (ఐపీఎల్) థెరపీ. వీటికి ఒక్కో సెషన్‌కూ రూ.2 వేల నుంచి రూ.5 వేల దాకా వసూలు చేస్తున్నారు.

**ప్లేట్‌లెట్ రిచ్ ప్లాస్మా థెరపీ:** చర్మంపై ముడతలు, గీతలు పోగొట్టటానికి వాడుతున్నారు. దీని ఖర్చు సెషన్‌కు రూ.5 వేల నుంచి 12 వేల రూపాయల దాకా ఉంటుంది.

**లేజర్ చికిత్సలు:** వీటిని బ్లాక్ ప్యాచెస్ వంటి వాటి నిర్మూలన కోసం వాడుతుంటారు. సెషన్‌కు రూ.10 వేల నుంచి రూ.25 వేల వరకూ ఉండవచ్చు. పిగ్మెంట్ సంబంధిత చికిత్సలకైతే ఆరు సెషన్‌లు ఉంటాయి. ఈ లేజర్‌లో విభిన్న రకాలు ఉంటాయి. రకాన్ని బట్టి ఖర్చు కూడా మారుతుంటుంది. వీటిలో క్యు స్విచ్ లేజర్, ఫ్రాక్షనల్ లేజర్ వంటివి ఎక్కువగా వాడుతున్నారు.

**స్కిన్ బూస్టింగ్ ఇంజెక్షన్స్:** చర్మాన్ని యవ్వనంతో మెరిసిపోయేలా చేయడానికి ఈ చికిత్స చేస్తారు. వీటిలో పెప్టైడ్స్, ఎక్సోజోమ్స్, హైల్యూరానిక్ యాసిడ్స్ ఇలా చాలా ఉన్నాయి. ఈ ఇంజెక్షన్లన్నీ రూ.15-20 వేల ధరలో ఉంటాయి. చర్మ స్థితి, ఆరోగ్య పరిస్థితి, తదితర అంశాల ఆధారంగా ఎన్ని ఇంజెక్షన్లు ఇవ్వాలన్నదీ వైద్యులు నిర?యిస్తారు. వాహనాలకు సర్వీసింగ్ లాగా.. ఈ తరహా చికిత్సలను క్రమం తప్పకుండా చేయించుకోవాల్సి ఉంటుంది.

హెయిర్ గ్రోత్ ట్రీట్‌మెంట్: యాంటీ ఏజింగ్ చికిత్సల్లో జుట్టు కూడా ఒక భాగమే. ఇంకా చెప్పాలంటే.. జుట్టు ఒక ప్రధాన భాగం. అది బాగా పెరిగేందుకు చేసే ఈ చికిత్స ఒక్కో సెషన్‌కూ 15-20 వేల రూపాయల ఖర్చవుతుంది. హైఫూ (హై ఇంటెన్సిటీ ఫోకస్డ్ అల్ట్రాసౌండ్): ఇది.. కొలాజెన్ ఉత్పత్తిని ప్రేరేపించడం ద్వారా ముఖచర్మాన్ని బిగుతుగా చేసే నాన్ సర్జికల్ ఫేస్ లిఫ్ట్ ట్రీట్‌మెంట్. దీన్ని మూడు నెలలకోమారు చేయించుకుంటే మెరుగైన ఫలితాలు వస్తాయి. ఖర్చు రూ.30-40 వేలు అవుతుంది.

**థ్రెడ్ లిఫ్ట్:** ఇది కూడా.. సాగే చర్మాన్ని బిగుతుగా చేసే ఒక తరహా నాన్ సర్జికల్ కాస్మెటిక్ చికిత్స. ఈ చికిత్సలో భాగంగా.. కరిగిపోయే గుణం కలిగిన మెడికల్ గ్రేడ్ దారాలను వాడతారు. ఇటీవలి కాలంలో బాగా ప్రాచుర్యంలోకి వచ్చిన ఈ చికిత్సకు.. రూ.70 వేల నుంచి రూ.లక్ష దాకా ఖర్చవుతుంది. రెండు సంవత్సరాలకు ఒకసారి ఈ చికిత్స చేయాల్సి ఉంటుంది. మధుమేహం తదితర సమస్యలు ఉన్న వారికి అదనపు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది.

**బ్లెఫరో ప్లాస్టీ:** కనురెప్పల లోపాలను సరిచేసి, అందంగా కనిపించేలా చేసే శస్త్రచికిత్స. రూ.40 వేల నుంచి రూ. లక్ష దాకా ఖర్చవుతుంది.

**ఫేస్ లిఫ్ట్:** ముఖచర్మాన్ని బిగుతుగా చేసే శస్త్రచికిత్స. ఈ పద్ధతిలో ముఖం, మెడ సరిచేయడానికి రూ.5-6 లక్షల దాకా ఖర్చవుతుంది.

**నల్లగా ఉన్న వారు తెల్లగా మారడానికి..**

స్కిన్ లైటెనింగ్‌కి.. అంటే నల్లగా ఉన్న వారు తెల్లగా కావడానికి గ్లూటాథియోన్ అనే చికిత్స అందుబాటులోకి వచ్చింది. నిజానికి గ్లూటాథియోన్ అనేది శరీరంలో సహజంగా ఉత్పత్తి అయ్యే యాంటాక్సిడెంట్. శరీరంలో మెలనిన్ ఉత్పత్తిని తగ్గించడం ద్వారా చర్మాన్ని తెల్లబరచడానికి దీన్ని ఇప్పుడు ఇంజెక్షన్ల రూపంలో ఇస్తున్నారు. అయితే, ఇది ఎలా పడితే అలా చేసే చికిత్స కాదు. వ్యక్తి ఆరోగ్య పరిస్థితి, అవసరాలను బట్టి ఎంత మోతాదులో దానిని అందించాలన్నది డాక్టర్ నిర?యిస్తారు. ఇష్టం వచ్చినట్లు చేస్తే అది ప్రమాదానికి కారణమవుతుంది. ఈ చికిత్స 10-15 సిట్టింగ్స్ తీసుకుంటే ఫలితాలు ఉంటాయి. ఒక్కో సిటింగ్‌కూ రూ.10 వేల దాకా ఖర్చవుతుంది. బాలీవుడ్‌లో 50 ఏళ్లు దాటిన ఓ కండల వీరుడు. తన వయసులో సగమున్న కథానాయికతో కలిసి నటించడంపై విమర్శలువస్తే.. "ఆమెతో మాత్రమే కాదు, ఆమెకు పుట్టబోయే అమ్మాయితో కూడా నటిస్తాను. మీకేంటి బాధ?" అని ఎదురు ప్రశ్నించాడు. ఐదుపదుల వయసు దాటినా అతడిలో వార్ధక్యపు ఛాయలు అంతగా కనబడవు. ముప్పై ఏళ్లకే తెల్ల వెంట్రుకలు రావడం మొదలై.. నాలుగు పదుల వయసుకు ముఖం మీద చర్మం బిగుతును కోల్పోయి.. 50 ఏళ్లకే ముసలివారిలా కనిపించే సామాన్యులకు, అతడికి తేడా ఏంటి? ..ఇలా ఒకరు కాదు, ఇద్దరు కాదు. ఇటీవలికాలంలో చాలా మంది సెలబ్రిటీలను చూస్తే వయసు అస్సలు తెలియట్లేదు. అరవై, డెబ్బై ఏళ్లొచ్చిన హీరోలు సైతం 40-50ల్లో ఉన్నట్టుగా కనిపిస్తున్నారు. 'మమ్మీ..' అంటూ పిల్లలు ఆలింగనం చేసుకునే వరకూ తెలియనంత అందంతో మెరిసిపోతున్న అమ్మలకు ఇప్పుడు కొదవే లేదు. దీనికి కారణం.. ఇటీవలికాలంలో బాగా అందుబాటులోకి వచ్చిన యాంటీ ఏజింగ్ చికిత్సలే.

**పిల్లలు పుట్టాక..** ఆడవారిలో ఎక్కువ మంది ప్రెగ్నెన్సీ తరువాత బాడీ షేపింగ్ చికిత్సలు చేయించుకుంటున్నట్టు వైద్యులు చెబుతున్నారు. పిల్లలు పుట్టాక.. రొమ్ములు జారడం, ఆకృతి మారడం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నవారు, వాటిని సరిచేసుకోవడానికి చికిత్స చేయించుకుంటున్నారు. బ్రెస్ట్ ఫ్యాట్ ట్రాన్స్‌ఫర్, బ్రెస్ట్ లిఫ్ట్, బ్రెస్ట్ రిడక్షన్ లాంటివి వీటిలో ఉంటాయి. ప్రసవం అయిన తరువాత కూడా పొట్టభాగం పెద్దగా కనబడే వారు.. అబ్డామినో ప్లాస్టీ, టమ్మీ టక్ ట్రీట్‌మెంట్ చికిత్సలు చేయించుకుంటున్నారు. స్ట్రెచ్ మార్క్స్ (గర్భం దాల్చిన తరువాత పొట్ట దగ్గర వచ్చే చారలు) తొలగించుకోవడానికి కూడా చాలా మంది వైద్యులను సంప్రదిస్తున్నారు. వీటికి అయ్యే ఖర్చు దాదాపు రూ.50-60 వేల వరకూ ఉండవచ్చు.

**ముందుగా ప్రారంభిస్తే ఫలితాలు మెరుగ్గా..** చర్మం ముడతలు పడటం, చర్మం వదులుగా మారడం, నుదుటిపై గీతల వంటి సమస్యలకు.. బొటాక్స్, ఫిల్లర్లు, థ్రెడ్ లిఫ్ట్, సర్జరీ వంటి చికిత్సలు చేస్తాం. ఇప్పుడు రీజనరేటివ్ మెడిసిన్ కూడా అందుబాటులోకి వచ్చింది. ఏ చికిత్స అయినా 30-40లలో ప్రారంభిస్తేనే కోరుకున్న ఫలితాలు వస్తాయి. అర్హులైన, నైపుణ్యం కలిగిన ప్లాస్టిక్‌సర్జన్లు, డెర్మటాలజిస్టులను సంప్రదించి, నాణ్యమైన ఉత్పత్తులు వాడితే ఎలాంటి సమస్యలూ రావు. కానీ.. అర్హతలు లేనివారు ఇటీవలికాలంలో ఈ చికిత్సలను అందిస్తుండటం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాబట్టి ఆ విషయంలో జాగ్రత్తగా ఉండాలి.

**– డాక్టర్ ప్రీతి శుక్లా ప్లాస్టిక్ సర్జన్, ఫౌండర్, అంబ్రోసియా క్లినిక్**

అర్హులా? కాదా? చూసుకోవాలి యాంటీ ఏజింగ్ చికిత్సలు మూడు రకాలు. అవి.. పీల్స్, ఇంజెక్టబుల్స్, ఎనర్జీ బేస్డ్ డివైజెస్. మృతకణాలు, పిగ్మంటేషన్ వంటివాటిని తొలగించడానికి పీల్స్ వాడతాం. రెండో రకం...

# వృద్ధిరేటులో ఏపీ రాష్ట్రానికి రెండో స్థానం

2024-25లో రాష్ట్రం 8.21 శాతం వృద్ధిరేటుతో రూ.8.65 లక్షల కోట్ల జీఎస్‌డీపీని సాధించిందని కేంద్రం తన నివేదికలో వెల్లడించింది. ప్రస్తుత ధరల ప్రకారం 12.02 శాతం వృద్ధిరేటుతో రూ.15.93 లక్షల కోట్ల జీఎస్‌డీపీ నమోదైంది. ఈ విభాగంలో 5వ స్థానంలో నిలిచింది. వ్యవసాయ, అనుబంధ రంగాల్లో 15.41 శాతం వృద్ధిరేటు నమోదైంది.

వ్యవసాయ రంగంలో 22.98 శాతం, ఉద్యాన రంగంలో 21.29 శాతం నమోదైంది. పారిశ్రామిక రంగం ఇంకా స్తబ్దుగానేఉంది. 6.4 శాతం వృద్ధి మాత్రమే నమోదైంది. నిర్మాణ రంగంలో 10.28 శాతం, ఉత్పాదకం-5.18 శాతం, సేవలు 11.82 శాతం, విద్య, ఆరోగ్యం-12.15 శాతం, వాణిజ్యం, హెూటళ్లు, ఇతర రంగాల్లో 11.58 శాతం వృద్ధి నమోదైంది. రియల్ ఎస్టేట్స్, ఇతర రంగాలు 11.22 శాతం నమోదు చేశాయి. 2024-25లో తలసరి ఆదాయంలో 11.89 శాతం వృద్ధి నమోదైంది. తలసరి రాబడి రూ.2,66,240కు చేరింది. ఇందులో రాష్ట్రం 3వ స్థానంలో నిలిచింది. తమిళనాడు, కరా?టక మొదటి రెండు స్థానాల్లో ఉన్నాయి.

**బాబు హయాంలో గతంలోనూ డబుల్ డిజిట్** సీఎం చంద్రబాబు 15% వృద్ధి రేటు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందుకోసం కృషిచేస్తున్నారు. గత ఏడాది జూన్‌లో సీఎంగా బాధ్యతలు చేపట్టాక తీసుకున్న సాహసోపేత నిర?యాలు, సమస్యల పరిష్కారం.. 2019-24 మధ్య తలెత్తిన సమస్యల నుంచి రాష్ట్రం కోలుకోవడానికి దోహదపడ్డాయి. కేంద్ర గణాంకాల ప్రకారం.. ఆయన హయాంలోనే ఏపీ రెండు సార్లు డబుల్ డిజిట్ వృద్ధి రేటును నమోదుచేసింది. ఆయన సీఎంగా ఉన్నప్పుడు 2015-16లో 12.16, 2017-18లో 10.09% వృద్ధి రేటు సాధించినట్లు నివేదిక తెలిపింది.

# అమరావతిలో సైన్స్ సిటీ

నవ్యాంధ్ర రాజధాని అమరావతిలో సైన్స్ సిటీని ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సూచనప్రాయంగా అంగీకరించింది. దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం 50 ఎకరాలకు పైగా స్థలాన్ని కేటాయించనుంది. ఇందులో రూ.200 కోట్ల వ్యయంతో సైన్స్ సిటీని ఏర్పాటు చేస్తారు. దీనిలో పది మ్యూజియంలు, ఇంక్యుబేషన్ కేంద్రాలు, గ్లోబల్ రీసెర్చ్ కొలాబరేషన్, యువతలో ఆవిష్కరణలకు సంబంధించిన నైపుణ్యాల పెంపు కేంద్రాలు ఏర్పాటు చేస్తారు. వాస్తవానికి సైన్స్ సిటీల నిర్మాణానికి అయ్యే ఖర్చులో సగాన్ని కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ మంజూరు చేస్తుంది. మిగతా సగం రాష్ట్ర ప్రభుత్వమే భరించాలి. కానీ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో మొత్తం ఖర్చు భరించాలని సీఎం చంద్రబాబు చేసిన విజ్ఞప్తిని కేంద్రం పరిగణనలోకి తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో సైన్స్ సిటీని ఏర్పాటు చేయనున్నట్టు రాష్ట్ర సైన్స్ సిటీ సీఈవో వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సైన్స్ సిటీ ద్వారా అమరావతి సరికొత్త సాంకేతిక ఆవిష్కరణలకు కేంద్ర బిందువుగా మారుతుందని తెలిపారు. వచ్చే అయిదేళ్లలో సైన్స్ సిటీ నిర్మాణాన్ని పూర్తి చేస్తామని పేర్కొన్నారు

# నేడు, రేపు అల్లూరి జిల్లాలో డిప్యూటీ సీఎం పర్యటన

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సోమ, మంగళవారాలు అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీలో పర్యటించనున్నారు. సోమవారం ఉదయం హైదరాబాద్ నుంచి విమానంలో బయలుదేరి 8గంటలకు విశాఖపట్నం చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డుమార్గంలో అరకులోయ నియోజకవర్గం డుంబ్రిగుడ మండలం చాపరాయికి 11గంటలకు చేరుకుంటారు. దీనికి అవతల వైపున సుమారు 3కిలోమీటర్ల దూరంలో ఉన్న పెదపాడు గ్రామాన్ని సందర్శించి, రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి, అక్కడే బహిరంగ సభలో పాల్గొంటారు. అక్కడినుంచి డుంబ్రిగుడకు చేరుకుంటారు. అల్లూరి జిల్లాకు మంజూరు చేసిన సుమారు 200 రోడ్ల నిర్మాణాలకు వర్చువల్‌గా శంకుస్థాపన చేస్తారు. తర్వాత అరకులోయ వెళ్లి ఏపీటీడీసీ హరిత రిసార్ట్స్‌లో రాత్రి బసచేస్తారు. మరుసటి రోజు(మంగళవారం) ఉదయం 10 గంటలకు అరకులోయ మండలం సుంకరమెట్ట సమీపంలోని కాఫీ తోటలకు చేరుకుని, అటవీ శాఖ చెక్కలతో నిర్మించిన కాలిబాట వంతెనను ప్రారంభిస్తారు. అనంతరం రోడ్డు మార్గంలో పవన్ విశాఖపట్నం ఇందిరాగాంధీ జూలాజికల్ పార్కుకు చేరుకొని ఎకో టూరిజంపై అధికారులతో సమీక్షిస్తారు

# తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఎందుకు ఆత్మహత్య లకు పాల్పడుతున్నారు

### పార్టీని భుజాన మోసిన కార్యకర్తలు ప్రాణాలు తీసుకునే పరిస్థితి కల్పిస్తోంది ఎవరు

### న్యాయం జరగక రాష్ట వ్యాప్తంగా టీడీపీ కార్యకర్తలు స్తబ్దుగా ఉంటున్నారా

### స్థానిక నాయకుల వ్యవహార శైలి కారణమా లేక అధిషా'నం నిర్లక్ష్యం చేస్తోందా

### నిజంగానే కార్యకర్తలకు న్యాయం జరగడం లేదా

**నంద్యాల రూరల్, ఎప్రిల్ 06 పల్లె వెలుగు** గత ప్రభుత్వ హయాంలో పచ్చ జెండాను ప్రాణంగా ప్రేమించి భుజాన మోసిన తెలుగు తమ్ముళ్లు నేడు తమ ప్రభుత్వం వచ్చినా ప్రాణాలు తీసుకునేందుకు వడిగట్టాల్సిన అగత్యానికి కారకులు ఎవరు ??? ప్రభుత్వానికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో యుద్ధం చేసిన పసుపు సైనికులు నాడు జైళ్లకు వెళ్లి ఇబ్బందులు పడి నెలల తరబడి చిన్న బిడ్డలను వదులుకుని కుటుంబాలకు దూరంగా ఉండటం నిజం కాదా ??? అక్రమ కేసులు , జైళ్ళు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిసినా ఐదేళ్ళపాటు నాటి ప్రభుత్వ వ్యవహార శైలి, స్థానిక నేతల అక్రమాలపై ఎలుగెత్తి చాటడం వాస్తవం కాదా ??? దెబ్బలు తింటామని తెలిసి పసుపు జెండా ఒంటిపై కప్పుకుని గ్రామాల్లో ప్రచారాలు చేసిన కార్యకర్తలు ఇప్పుడు ఎక్కడున్నారు తమ పార్టీ అధికారం లోకి వచ్చిందన్న సంతోషమే కానీ కార్యకర్తలకు మేలు అన్నది అందని ద్రాక్షే... అని కార్యకర్తలు ఎందుకు నిట్టూరుస్తున్నారు ??? ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు గడుస్తున్నా రాష్ట్ర వ్యాప్తంగా కార్యకర్తల్లో నిస్తేజం నిజమే కదా ??? దీనికి కారకులు ఎవరు??? రాష్ట్రంలో పార్టీ కోసం కష్టపడ్డ వారు ప్రాణాలు తీసుకునేందుకు సిద్ధ పడ్డారంటే కారణం ఎవరు ఇప్పటికే రాష్ట్రంలో టీడీపీ కార్యకర్తల ఆత్మహత్యా యత్నాల ఘటనలు ఎందుకు జరిగాయి స్థానిక నాయకత్వం వ్యవహార శైలి ??? లేక కార్యకర్తల భవిష్యత్ కు భరోసా ఇవ్వలేకపోవడమే ఆత్మహత్యా యత్నాలకు కారణమా ??? ఎన్నికల ముందు ప్రతి కార్యకర్త గడప తొక్కిన నాయకులు నేడు పదవిని వెలగబెడుతూ తమ సంపాదన లో మునిగి తేలుతూ కార్యకర్తలను నిర్లక్ష్యం చేయడం నిజమేనా ??? ఇసుక , మట్టి తో పాటు ఇతర అనేక మార్గాల్లో సంపాదన లో బిజీ గా ఉంటున్న నాయకుల్లారా అంతకంటే విలువైన కార్యకర్తల ను దూరం చేసుకుంటున్న విషయాన్ని మర్చిపోతున్నట్లు ఉన్నారా ??? గెలిచిన నాయకులు నాలుగు రాళ్ళు వెనకేసుకునేందుకు పక్క పార్టీల వ్యక్తుల పనులు వేగంగా చేయిస్తున్నారని టీడీపీ శ్రేణులు ఎందుకు ఆరోపిస్తున్నాయో ఆలోచించండి ??? మరికొన్ని చోట్ల జిల్లా ఇన్చార్జి మంత్రులకు బాధిత కార్యకర్తల పరామర్శ లకు సమయం దొరకడం లేదా అని ప్రశ్నిస్తున్న పార్టీ శ్రేణులు ??? చాలా చోట్ల కంచే చెను మేసినట్లు సొంత పార్టీ నాయకులే కార్యకర్తల, సానుభూతిపరుల భూములను ఆక్రమించడం ఎంతవరకు సమంజసం ??? పార్టీ కేంద్ర కార్యాలయం లో ప్రజా దర్బార్ ఎందుకు ??? అక్రమాలకు పాల్పడే సొంత పార్టీ నేతలపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ??? టీడీపీ కోసం కష్టపడ్డ ఏ కార్యకర్త రాష్ట్రంలోని ఏ నియోజకవర్గంలో నూ సంతృప్తిగా లేడంట... ఎందుకో ఆ వైపుగా ఆలోచన చేశారా ??? కొత్త వింత ... పాత రోత అన్నట్లు రాష్ట్రంలో అనేక చోట్ల పక్క పార్టీల నేతలను ఎంఎల్ఏ లు నెత్తిన కూర్చోబెట్టుకుంటున్నారని టీడీపీ శ్రేణులు ఎందుకు ఆక్రోశం వ్యక్తం చేస్తున్నాయో ఆలోచించారా ?? ఆదాయ మార్గాల్లో బిజీగా ఉంటున్న అధికార పార్టీ నేతలు భవిష్యత్ ను ఊహించుకోండి... కార్యకర్త లేనిదే పక్క ఊర్లోకి అడుగు పెట్టలేని సంగతిని గుర్తుంచుకోండి ... పార్టీ కోసం పని చేసే వజ్రాల్లాంటి కార్యకర్తలను కాపాడుకోండి ?? టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ గారు... గ్రామ స్థాయిలో కార్యకర్తలను ఆర్థికంగా బలోపేతం చేయండి. అభివృద్ధి పనుల్లో అధిక శాతం కార్యకర్తలకు అప్పచెప్పండి. ఆర్థికంగా బలపడితే పార్టీ కోసం ప్రాణాలు అడ్డేస్తారు. మీమ్మల్ని నెత్తిన పెట్టుకుంటారు.మీరు భవిష్యత్ ముఖ్యమంత్రి. ఇప్పటికే ఆత్మహత్యాయత్నం చేస్తున్నారు. ఇంకా నిర్లక్ష్యం చేస్తే ఆత్మహత్యలే శరణ్యంగా మారే పరిస్థితులు దాపురిస్తాయి. అలాంటి పరిస్థితి వస్తే వారి పాడెలు మోయడం మినహా పార్టీకి మిగిలేది ఏమీ ఉండదు. కార్యకర్తలను చిన్న చూపు చూడకుండా ప్రతి కార్యకర్తకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోండి.

# శిథిలావస్థలో తుంబిగనూరు చారిత్రక ఆనకట్ట







**మంత్రాలయం ఏప్రిల్ 06 పల్లె వెలుగు (ప్రతినిధి)** శిథిలావస్తలో తుంబిగనూరు చారిత్రక ఆనకట్ట -కాలగరేలో కరిగిన రాయల కాలంనాటి జనపథం -రాష్టపాలకుల ద ృష్టి పడకపోవటం శోచనీయం - గతకాల వైభవానికి ఓ శిథిల స్వప్నం మంత్రాలయం ఏప్రిల్05 (నందిదినపత్రిక ప్రతినిధి) దక్షిణ భారతదేశంలో అత్యంత ప్రసిద్ధి చెందినది విజయనగర సామ్రాజ్యం. ఈ ప్రాంతం శ్రీక ృష?దేవరాయల కాలంలో చారిత్రక విశిష్టతను సంతరించుకొంది. ప్రజా రక్షణకు శత్రుదుర్భేధ్యమైన కోటలు, ఆధ్యాత్మిక భావనావీచికల ఆలయాలు రూపుదిద్దికొన్నాయి. అష్టదిగ్గజాల సాహితీ సమరాంగణం విశ్వవిఖ్యాతి నార్జించింది. రైతు సంక్షేమానికీ పెద్దపీటవేసి బావులు, చెరువులు, తవ్వబడ్డాయి. విజయనగర వాకిట ఐఃగళ్ళ రతనాలు అమ్మినారట. అదో స్వర?యుగం. మంత్రాలయం నియోజక పరిధిలోని కోసిగి మండలానికి చెందిన తుంబిగనూరు సమీపంలో 16వ శతాబ్ధంనాటి కాలానికి చెరిగిపోని చిహ్నాలమంటూ తుంగభద్రనదిలో ఏటవాలుగా నిర్మించిన ఆనకట్ట శిథిలాలు చాటుతున్నాయి. ఈ గ్రామానికి, విజయనగర సామ్రాజ్యానికి సంబంధం ఏమిటని అనుకుంటున్నారా.. ఉంది 1520వ సంవత్సరంలో శ్రీక ృష?దేవరాయలు తన చిన్న దేవేరి చిన్నమాదేవితో కలిసి రాయలు ఈప్రాంతానికీ వచ్చినట్లు చారిత్రక ఆనవాళ్ళు, ఆధారాలు ఉన్నాయి. తుంగభద్రనదీ తీరంలో ఆహ్లాదకరమైన రమణీయ వాతావరణం సంతరించుకొన్న తుంబిగనూరు ఆచక్రవర్తి దంపతులకు వేధిక అయ్యిందట. అక్కడి పావన తుంగభద్రానది అలల సోయగాలు, తీరంలో పరచుకొన్న ప్రక ృతి రమణీయత, నది అలలను ముద్దాడుతూ మంద గమనంతో కదలాడు పైరగాలులు క ృష?రాయల దేవేరి చిన్నమాదేవి మనస్సును దోచుకున్నాయి. చిన్నమాదేవి ఆలోచనే తుంగభద్రనదిపై ఆనకట్ట నిర్మిస్తే ఈ ప్రాంతం మరింత శోభాయమానమౌతుందని, భూములకు సాగునీరు అంది పుష్కలమైన పంటలతో రైతులు సుభిక్షంగా ఉంటారన్న ఆలోచన నుంచి పుట్టు కొచ్చింది తుంబిగనూరు ఆనకట్ట. చిన్నమాదేవి కోరిక మేరకు తుఃబిగనూరు సమీపంలో తుంగభద్రనదిపై ఆనకట్ట నిర్మాణానికి అంకురార్పణ జరిగింది. నదికి ఏటవాలుగా ఈవలి తీరం నుంచి ఆవలితీరం వరకు ఏటవాలుగా పటిష్టమైన ఆనకట్ట నిర్మించబడింది. నది ఉత్తర దిశ నుంచి దక్షిణదిశ వరకు ఏటవాలుగా నదిలో పటిష్టమైన రాతికట్టడం ఏర్పాటు చేయబడింది. ఈ ఆనకట్ట నది దక్షిణదిశలో వెడల్పు తగ్గి కాల్వగా మారింది. ఇదే నేడు రాంపురం కాల్వగా పిలువబడుతోంది. తుంబిగనూరు నుంచి మాధవరం గ్రామం వరకుగల గ్రామాలకు చెందిన 600 ఎకరాల భూములకు సాగునీరు అందిస్తూ తీరప్రాంతాన్ని సస్యశ్యామలం చేసి రైతుల ఇంట పంట సిరులను కురిపిస్తోంది. ఆనకట్ట నిర్మించిన వ్యక్తులు ఆనందంతో బండరాతి శిలలపై శ్రీక ృష?దేవరాయలు, చిన్నమాదేవి విగ్రహాలను తయారు చేశారు. ఆ విగ్రహాలు శిథిలావస్థలో తుంగాతీరంలో దర్శనమిస్తున్నాయి. శ్రీక ృష?దేవరాయల తర్వాత వచ్చిన రాజులుగానీ, ఆతర్వాత వచ్చిన ప్రాంతీయ పాలకులుగానీ, వీరి తర్వాత వచ్చిన పాలకులుగానీ ఈ చారిత్రక ఆనకట్ట గురించి పట్టించుకోక పోవడంతో ఆదరణ కరువై నదిలో బండరాళ్ళు తేలి బీటలువారి శిథిలావస్థకు చేరింది. 1983లో అప్పటి రాష్ట్రప్రభుత్వం శిథిలావస్తకు చేరిన ఈ ఆనకట్ట మరమ్మత్తులకు నిధులు విడుదల చేసింది. ఈ నిధులు ఖర్చు అయినట్లు ఖర్చు చూపినా ఈ ఆనకట్టకు మరమ్మత్తులు జరిగిన ఆనవాళ్ల ఆచూకి లేదు. వైఎస్సార్ జలయగ్నంలో భాగస్వామి కాలేకపోయింది. 2008లో దివంగత మహానేత డాక్టరు వైఎస్ రాజశేఖరరెడ్డి మానస పుత్రిక రు లక్షలకోట్ల జలయగ్నం జాబితాలో చారిత్రక తుంబిగనూరు ఆనకట్ట భాగస్వామి కాలేపోయింది. ఆ మహానేత తర్వాత వచ్చిన కిరణ్ కుమార్ రెడ్డిగానీ, ఈయన తర్వాత వచ్చిన చంద్రబాబునాయుడు గానీ ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం వల్ల తుంబిగనూరు ఆనకట్ట దయనీయంగా మారింది. జిల్లాఅధికారులకైనా తుంబిగనూరు ఆనకట్ట గుర్తుకురాలేదా..? కర్నూలు జిల్లా అధికారులకైనా ఈ ఆనకట్ట గుర్తుకు రాలేదా...? కర్నూలు జిల్లలో తుంబిగనూరు సమీపంలో తుంగభద్రనదిపై ఓ ఆనకట్ట ఉందన్న విషయం జిల్లా ఉన్నతాధికారులకైనా తెలియదా అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. మంత్రులుగానీ, జిల్లా అధికారులుగానీ ఎవ్వరూ ఈ ఆనకట్టను సందర్శించిన ఆనవాళ్ళు లేవనే చెప్పవచ్చు. దీంతో ఆనకట్ట కింద ఉన్న ఆయకట్టు రైతన్నలు మానసిక వేధనకు గురౌవుతున్నారు. పాలకులు, అధికారుల నిర్లక్ష్యం కారణంగా నాడు సిరులు పండిన భూములు నేడు బీళ్ళుగా మారి నాయకుల పాలనకు అద్ధం పడుతున్నాయని చెప్పవచ్చు. కాలగరరేలో తుంబిగనూరు:- ఒకప్పుడు సిరిసంపదలతో తులతూగిన తుంబిగనూరు గ్రామం 2009లో తుంగభద్ర నదికి వచ్చిన ఉప్పెనలాంటి భయంకర వరదలో శిథిలమైంది. పురాతన గ్రామమైనందున మట్టి మిద్దెల ఇళ్ళు వరదనీటికి కరిగిపోయి గ్రామస్తుల కళ్ళలో కన్నీరుగా నిలిచి, గత చరిత్రకు సజీవసాక్ష్యంగా ఆ గ్రామం దర్శనమిస్తోంది.







## శ్రీరాముడికి అక్క ఉంది.

# ఆమె ఎక్కడ పెరిగింది..?

### -పురాణాల్లో ఆమె గురించి ఏముంది.



**మంత్రాలయం ఏప్రిల్ 06 (పల్లె వెలుగు ప్రతినిధి)** శ్రీరాముడికి ఒక అక్క ఉంది. ఆమె ఎక్కడ పెరిగింది..? పురాణాల్లో ఆమె గురించి ఏముంది..? రాముడు, సీత, లక్ష్మణుడు, ఆంజనేయుడు, రావణుడు ఇలా రామాయణం లోని ప్రతిపాత్రల నేపథ్యం గురించి దాదాపు అందరికి తెలిసి ఉండవచ్చు. ఆమే పేరు శాంత. దశరథుడు-కౌసల్యకు పుత్రకామేషి‘ యాగం కంటే ముందే జన్మించిన సంతానం ఆమె. అంగవైకల్యంతో పుట్టిన ఆపాపకి ‘శాంత’ అని పేరు పెట్టి మహర్షుల సలహా మేరకు ఆపాపకు ‘శాంత’ అని పేరు పెట్టి మహర్షుల సలహామేరకు అంగదేశపు రాజైన రోమపాదుడికి దత్తత ఇచ్చాడు దశరథుడు. అక్కడ సరైన వైద్యంతో శాంత మామూలు స్థితికి వస్తుంది.

# మహిమాన్వితం శ్రీరామ భావనా వాహిని



**మంత్రాలయం ఏప్రిల్ 06 (పల్లె వెలుగు ప్రతినిధి)** శ్రీరామ భావన వాహిని తొమ్మిది నిన్న జరిగిన మాటలలో ఎటువేపు ఉన్నావూ కోకిల అని అడిగినమాటకి జవాబు చెప్పలేకపోయాను రూపదర్శనమా లేక ధ్యానమా బహుశా నువ్వున్న ఈ కలికాలంలో రూపధ్యానమా లేక నామస్మరణమా అని అడగాలేమో. రెండూ ఉండకూడదా సరేపద అక్కడ వాదం నడుస్తోంది. మళ్ళీ మందారం రసాలం (మామిడి ) సంవాదం నడుస్తోంది. రసాలం నామస్మరణ చాలదా అంటోంది ఆసాన్నిధ్యం నిరంతరం అనుభవిస్తున్న రసాలం, మందారమూ తక్కువ తినలేదు పదపోదాం మానసికంగా ఎక్కడికీ, చిత్రకూటానికి ఆయన తొందరగా నడుస్తూ శ్రీరామ దర్శనానికి త్వరపడుతూ తానొక రాజకుమారుణ?ని మరచి ఆపరుగు చూడు. భరతుడేనాచెట్లని కొమ్మల్నీ పొదలనీ బతిమాలుతున్నాడు అడ్డం రావద్దూ అని పాదాలలో ముళ్ళు దిగింది తెలుస్తోందా ఆపిచ్చి మారాజుకి ,అయ్యో వస్త్రం చిరిగింది చూసుకోడే ఎదురు దెబ్బలు పట్టించుకోడు ఆరామయ్య ఎలా ఉన్నాడో చూడు. పెద్ద రాతిబండపై దరేలు పరిచి పక్కనే సీతమ్మ కాస్త వెనుక లక్ష్మణ స్వామి ఏమి ఆజటాజూటం తలలో గంగలేదే శివుడికి తనకీ బేధమేలేదే అక్కడ ఏనుగు చర్మం ఇక్కడ నారచీరలు వీరాసనంలో ఈయన దక్షిణామూర్తి ఆరామచంద్రుడా పరబ్రహ్మం అలా కూర్చుని దర్శనం ఇస్తుంటే ఇంకేం కావాలీ భరతుడికైనా ఎవరికైనా. ఎందుకయ్యా రాజ్యభోగాలు భరతుడు లౌకిక రాజ్యమేలా త్రైలోక్య రాజ్యాధికారాన్నీ తోసిరాజంటాడేమో. నీకో రహస్యం చెప్పనా అంది నాతో వచ్చిన కోకిల దేవతలు అంతా కైక మనసు మార్చడంలో మంథరని ప్రధాన పాత్రధారినిగా చాలా సులభంగా చేయగలిగారు. అదే భరతుడి మనసు మార్చడంలో విఫలం అయ్యారు.వారి నిస్సహాయత చూసి పరమాత్మ నవ్వి ఆబాధ్యత తీసుకున్నాడు. మరి ఏంమాయ చేశాడూ అని అడుగుతూ ఆస్వామి చుట్టూ వెలుగుచూసి మైమరచి చూస్తూ ఉండిపోయాడు.

# మన్యంకొండ శ్రీ అలవేలు మంగతాయారు దేవస్థానం



**మంత్రాలయం ఏప్రిల్ 06 (పల్లె వెలుగు ప్రతినిధి )** కోటకదిర రైల్వేస్టేషన్‌లో దిగితే అక్కడి నుంచి ఐదు కిలోమీటర్ల దూరంలో ఈదేవస్థానం ఉంది. కేవలం ప్యాసింజర్ రైళు మాత్రమే ఇక్కడ ఆగుతాయి.సీజన్‌లో పెళ్లిళ్ల హెూరు. అమ్మవారి సన్నిధిలో పూజలు చేస్తే కొలిచిన వారికి నిత్య సుమంగళిత్వం, సంతానం, సిరిసంపదలు లభిస్తాయని భక్తుల విశ్వాసం. అందుకే పెళ్లి కావల్సిన వారు, సంతానం లేని వారు అమ్మ సన్నిధిలో ముడుపులు కట్టడం ఆచారం. మన్యంకొండ శ్రీఅలమేలు మంగతాయారు దేవస్థానం మంగళవాయిద్యాలతో హెూరెత్తిపోతుంటుంది. ప్రతిరోజు సుదూరప్రాంతాల నుంచి వచ్చే భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి దేవస్థానం ఆవరణలో పెళ్లిళ్లు చేసుకుంటారు. ఒకేరోజు 12 నుంచి 25 పెళ్లిళ్ల దాకా ఇక్కడ జరుగుతాయి. అమ్మవారికి ఆలయంలో నిత్యకళ్యాణంతో పాటు కుంకుమార్చన, ఏడాదికి ఒకసారి అంగరంగ వైభవంగా కల్యాణ మహెూత్సవం నిర్వహిస్తారు.మన్యంకొండ శ్రీఅలమేలు మంగతాయారు దేవస్థానం వద్ద భక్తులు ఉండటానికి ఎటువంటి సత్రాలు లేవు. కాక?పోతే దేవస్థానానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న గుట్టపైన శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానం వద్ద భక్తులు ఉండటానికి సత్రాలు ఉన్నాయి. భక్తులు ఆసత్రాల వద్ద ఉండవచ్చు. దీనికి గాను దేవస్థానానికి రోజుకు కొంత చొప్పున రుసుం చెల్లించాల్సి ఉంటుంది. అవసరమైన వారు అక్కడ ఉండొచ్చు.

# వృద్ధాప్యంలో ప్రవేశిస్తున్న ప్రతి వారి పట్ల మన్ననగా వ్యవహరించిండి.



**మంత్రాలయం ఏప్రిల్06 పల్లె వెలుగు´ (ప్రతినిధి)**ప్రతివారి పట్ల మన్ననగా ఉండాలి. వ ృద్ధాప్యంలో ఉన్న ఆతరువాత ఎదురయ్యే పరిస్థితులలో మిమ్ములను మీరే సిగ్గుపడే పరిస్థితికి గురికాకండి. నాన్న వదిలేసి వెళ్లిన ఆచేతి ముద్రలు నన్ను వెంటాడుతూనే ఉన్నయి. నాన్న వయస్సు పెరిగేకొద్దీ శరీరం కూడా బాగా బలహీనపడిపోయింది. గదిలోనే అటూఇటూ నడవడానికి గోడ ఆసరా అవసరమవుతోంది. తన చేతులు పడినచోట గోడ మీద ఆముద్రలు పడుతున్నాయి నాభార్యకు అది చిరాకు. తరచూ నాతో చెబుతోంది. గోడలు మురికిగా కనిపిస్తున్నాయనేది ఆమె కంప్లయింట్. ఓరోజు ఆయనకు బాగా తలనొప్పి ఉండటంతో తలకు కొంత నూనె పట్టించి కాసేపు మసాజ్ చేసుకున్నాడు. అవే చేతులతో గోడను పట్టుకుని నడిచేసరికి ఆ ముద్రలు మరింత స్పష్టంగా పడ్డాయి గోడ మీద నాభార్య నామీద అరిచింది. నేనూ సహనం కోల్పోయి నాన్న మీద అరిచాను. నడిచేటప్పుడు అలా గోడను పట్టుకోకు అని గట్టిగా కేకలేశాను. గాయపడ్డట్టుగా తన కళ్లు. నావైపు అదోలా చూశాడు. నాకే సిగ్గనిపించింది. ఏం మాట్లాడాలో ఇక తెలియలేదు. ఆతరువాత గోడలను పట్టుకుని నడవగా చూడలేదునేను. ఓరోజు బ్యాలెన్స్ తప్పి పడిపోయాడు. మంచం మీద పడిపోయాడు. తరువాత కొన్నాళ్లకే కన్నుమూశాడు. నాలో అదే దోషభావన. ఆరోజు తను నావైపు చూసిన చూపు నన్ను వెంటాడుతూనే ఉంది. నన్ను నేను క్షమించు కోలేకపోతున్నా. కొన్నాళ్లకు మా ఇంటికి రంగులు వేయించాలని నిర?యించుకున్నాం. పెయింటర్స్ వచ్చారు. తాతను బాగా ప్రేమించే నాకొడుకు నాన్న వదిలేసి వెళ్లిన ఆగోడ మీద మాత్రం కొత్త పెయింట్ వేయకుండా అడ్డుకున్నాడు. అరిచాడు. ఆపెయింటర్స్ సీనియర్లు, క్రియేటివ్ కూడా మీతాత చేతిముద్రలు చెరిగిపోకుండా చూస్తాం, వాటి చుట్టూ సర్కిళ్లు గీసి, డిజైన్లు వేసి, ఓ ఫోటో ఫ్రేములా మార్చి ఇస్తాం సరేనా అని సముదాయించారు అలాగే చేశారు. ఇప్పుడు ఆ చేతి ముద్రలు మా ఇంట్లో ఓ భాగం. ఆడిజైన్‌ను మా ఇంటికి వచ్చినవాళ్లు అభినందించే వాళ్లు. వాళ్లకు అసలు కథ తెలియదు. తెలిస్తే నన్ను ఎంత అసహ్యించు కునేవాళ్లో, కాలం ఆగదు కదా, వేగంగా తిరుగుతూనే ఉంది.నాకూ వయస్సు మీద పడింది%ౌ% శరీరం నా అదుపులో ఉండటం లేదు కొన్నిసార్లు. నాకిప్పుడు అదే గోడ ఆసరా కావల్సి వస్తోంది.నాన్న పడిన బాధ ఏమిటో నాకిప్పుడు తెలిసొస్తోంది. ఎందుకు అనిపించిందో తెలియదు, గోడఆసరా లేకుండానే నడవటానికి ప్రయత్నిస్తూ ఉన్నాను.ఓరోజు అది చూసి మా అబ్బాయి పరుగున వచ్చాడు, నా భుజాలు పట్టుకున్నాడు. గోడ ఆసరా లేకుండా అస్సలు నడవొద్దు, పడిపోతవ్ అని మందలించాడు.మనవరాలు వచ్చింది, నీ చేయి నా భుజాల మీద వేసి నడువు తాతా అంది ప్రేమగా నాలో దుఖం పొంగుకొచ్చింది. అసలే తండ్రిని నేనే పోగొట్టు కున్నాననే ఫీలింగు, అలాంటి ధోరణి ఏమాత్రం చూపించని నా పిల్లలు, నేను ఆరోజు నాన్న మీద అరవకపోతే ఇంకొన్నాళ్లు బతికేవాడు కదా అనే బాధ నామనవరాలు మెల్లిగా నన్ను నడిపించుకు వెళ్లి సోఫాలో కూర్చోబెట్టింది. తన డ్రాయింగ్ బుక్ తీసి చూపించింది. గదిలోని గోడ మీద నాన్న చేతిముద్రలనే ఆమె డ్రాయింగ్ బుక్‌లో గీసింది. టీచర్ బాగా అభినందించిందని చెప్పింది పిల్లలు పెద్దల్ని ఇలా గౌరవించడం మన సంస్క ృతి’ అని రాసిందామె ఆ స్కెచ్ మీద నాగదిలోకి వచ్చి పడుకున్నాను. మౌనంగా రోదిస్తున్నాను. నన్ను వదిలి వెళ్లిపోయిన నాన్నను క్షమించమని పదే పదే ప్రార్థిస్తున్నాను. తరువాత మెల్లగా నిద్ర పట్టేసింది. ఏమో తరువాత ఏమైందో నాకు తెలియదు. నాఆత్మ నాన్న వైపే వేగంగా పయనిస్తున్నట్టే ఉంది.

# శ్రీరామనవమి సందర్భంగా పానకం , వడపప్పు పంపిణీ చేసిన ఎన్ఎండి ఫిరోజ్



**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 06 . పల్లె వెలుగు )**:నంద్యాల స్థానిక 24 వ వార్డు సాయిబాబా నగర్ దగ్గర వార్డు ఇంచార్జ్ సాయిరాం రాయల్ , జ్యోతి రాయల్ ఆధ్వర్యంలో శ్రీరామనవమి పండుగ సందరేగా ఏర్పాటుచేసిన పానకం , వడపప్పు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ హాజరై పంపిణీ చేయడం జరిగింది .ఈ సందరేగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ తెలుగువారందరికీ శ్రీరామ నవమి శుభాకాం క్షలు తెలిపారు. శ్రీరామచంద్రుడు ఆదర్శనీయులు, సుపరిపాలనకు ఆద్యులు. కష్టాలెన్ని ఎదురైనా ధర్మాన్ని విడిచిపెట్టని శ్రీరామచంద్రుడే మనకు మార్గదర్శి అన్నారు. సమస్యల నుంచి పారిపో కుండా, సంక్షోభాలను ఎదుర్కొని, విజయాలు ఎలా సాధించవచ్చో రాముడు నిరూపిం చారని. లోక కల్యాణం కోసం ఆదర్శ పాలన సాగించిన శ్రీరాముడి బాటలో సాగుదాము అన్నారు. అంతిమంగా ధర్మమే విజయం సాధిస్తుందన్నారు .. అనంతరం భక్తాదులకు పానకం , వడపప్పు పంపిణీ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# హిందూ మత విశ్వాసాల ప్రకారం దశరథుడు, కౌసల్య దంపతులకు శ్రీరాముడు జన్మించాడు.

**మంత్రాలయం ఏప్రిల్07** త్రేతాయుగంలో చైత్ర శుద్ధ నవమి రోజున, వసంత బ్నుతువు కాలంలో, పునర్వసు నక్షత్రం కర్కాటక లగ్నంలో మధ్యాహ్నం 12 గంటలకు పుట్టాడు. అందుకే ఈ పవిత్రమైన రోజున ప్రతి సంవత్సరం మన దేశంలో శ్రీరామ నవమి వేడుకలను జరుపుకుంటారు. ఈ ఏడాది ఏప్రిల్ 17వ తేదీన బుధవారం నాడు శ్రీరామ నవమి పండుగ వచ్చింది. శ్రీరాముడు మధ్యాహ్నం సమయంలో జన్మించాడని.. అందుకే పర్వదినాన పూజలన్నీ మధ్యాహ్నం సమయంలో నిర్వహించాలని పండితులు చెబుతారు. పురాణాల ప్రకారం, విష?వు ఏడో అవతారమే శ్రీరాముడు. తనకు చిన్నప్పటి నుంచి దురాశ, దుర్గుణాలు వంటివి లేవు. అందుకే శ్రీరాముడిని ఉత్తమ పురుషుడిగా పరిగణిస్తారు. తన బాటలోనే నడవాలని ఇప్పటికీ పెద్దలు చెబుతారు. తన రాజ్యంలో ఎవ్వరికీ ఏ కష్టం రాకుండా ఆదర్శవంతమైన పాలన సాగించారని చరిత్ర ద్వారా తెలుస్తోంది. అంతేకాదు శక్తివంతమైన శత్రువులను సంహరించి.. బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచాడు. అందుకే శ్రీరామ నవమి వంటి రోజున రామయ్య ఆశీస్సుల కోసం, తమ జీవితంలో విజయం కోసం ప్రార్థిస్తారు. శ్రీరాముని ప్రాముఖ్యత రామాయణంలో శ్రీరాముడికి వశిష్ట మహర్షి నామకరణం చేశారు. ఇందులో రమంతే యోగినో యత్రరామ అని ఒక అర్థం అంటే.. యోగీశ్వరులు ఏ దేవుడి నుంచి ఆస్వాదన చెందుతారో వారే రాముడు అని అర్థం. శ్రీరామ నవమి రోజున రామ నామస్మరణ చేయడం వల్ల అనేక రెట్లు పుణ్య ఫలం లభిస్తుందని చాలా మంది నమ్ముతారు. శ్రీరామనవమి రోజే సీతారాముల కళ్యాణం జరిగిందని, పట్టాభిషేకం కూడా ఇదే రోజు జరిగిందని చెబుతారు. అందుకని తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా సీతారాముల కళ్యాణం నిర్వహిస్తారు. రామ నవమి నాడు ప్రత్యేక పూజలు చేయడం, కళ్యాణం నిర్వహించడం, రామ మంత్రాలు జపించడం వల్ల వెయ్యి రెట్ల ఫలితం కలుగుతుందని విశ్వసిస్తారు. అంతేకాకుండా రామ నామాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో జపించడం వల్ల అనేక సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుందని పండితులు చెబుతారు. పూజా విధానం శ్రీరామనవమి రోజున సూర్యోయం కంటే ముందే నిద్ర లేవాలి. మీఇంట్లో మామిడి ఆకులు, కొబ్బరి కాయను కలశంపై ఉంచాలి. శ్రీసీతారాములకు ధూపం, దీపం, పండ్లు, పువ్వులు, వస్త్రాలు, ఆభరణాలు సమర్పించాలి. శ్రీరాముల వారికి తీపి పదార్థాలను నైవేద్యంగా సమర్పించాలి. పూజ పూర్తయిన తర్వాత విష? సహస్రనామం పఠించి హారతి ఇవ్వాలి. చివరగా మీ సామర్థ్యం మేరకు అన్నదానం చేయాలి. రామ జపం ‘రామ’ అనే రెండక్షరాలను జపించడం వల్ల మనలో ఏకాగ్రత పెరిగి ఆధ్యాత్మిక రంగంపై ఆసక్తి పెరిగేలా చేస్తుంది. అంతేకాదు ఈ ఒక్క నామంతో దుష్టశీతాలను పోగొట్టుకోవచ్చు. ఈ మంత్రాలను పఠించడానికి ముందు ఆ భగవంతుని ఫోటో లేదా విగ్రహం ముందు దీపం వెలిగించాలి. ఇలా చేయడం వల్ల శుభ ఫలితాలొస్తాయని పండితులు చెబుతున్నారు. శ్రీరాముని అనుగ్రహం కోసం శ్రీరామ నవమి రోజున రాముని విశిష్టత తెలిపే ఈ శ్లోకాలను కూడా చదివించండి. వారు రాముని జీవితం ఆదర్శంగా తీసుకునేలా తీర్చిదిద్దండి.



# ఊర్లో పండగైతే..ఆ ఇంట్లో మాత్రం ఆర్తనాదాలు..

**గుత్తి( అనంతపురం జిల్లా )ఏప్రిల్ 6 పల్లె వెలుగు** మనిషి జీవితం నీటి పై గాలి బుడగ లాంటి ది. ఏ నిమిషానికి ఏమి జరుగునో ఎవరికి తెలుసు? చావనిది కూడా, ఎప్పుడు? ఎక్కడ? ఎలా? వస్తుందో ఎవరికి తెలుసు ఒక రకంగా చెప్పాలంటే తెలియకపోవడం మంచిది. తెలుసుకొని చేసేదేముంది? విధి ని మార్చగలమా? అలా తెలుసుకుంటే,

**ప్రతి నిమిషం చావే.**

**అసలు విషయానికొస్తే,** గుత్తి మండలం చర్లపల్లి గ్రామ సమీపంలో పండగ రోజు ఆదివారం ఆ ఇంట్లో విషాదం చోటుచేసుకుంది. పెద్దోడి గ్రామానికి చెందిన విజయ్(18) ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కిందపడి మ ృతి చెందాడు. రాళ్లు తీసుకురావడానికి కూలీలతో కలిసి వెళ్ళాడు. రాళ్లు వేస్తున్న సమయంలో కింద నిలబడిఉన్న విజయ్ పై ట్రాక్టర్ దూసుకెళ్లింది. దీంతో అతడు అక్కడికక్కడే మ ృతి చెందాడు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



## డ్రోన్లతో పోలీసులు నిఘా!



**అనంతపురం అర్బన్ ఏప్రిల్ 6 పల్లె వెలుగు** ఈ మధ్యకాలంలో పండగలను, ఊరేగింపులను, అడ్డం పెట్టుకొని, కొంతమంది అరాచక శక్తులు, సాంఘిక వ్యతిరేక శక్తులు దొమ్మీలకు పూనుకుంటారు. మత ఘర్షణలకు కారణమవుతుంటారు. అలా జరగకుండా అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నగర పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. శ్రీరామనవమి పర్వదినాన్ని పరిష్కరించుకొని ఆదివారం జిల్లా కేంద్రంలో విశ్వహిందూ పరిషత్ వారు చేపట్టిన బైకు ర్యాలీ ని విజయవంతం చేశారు. నగరంలో శ్రీ రాముని చిత్రం పట్టాన్ని నగరపుర వీధుల్లో ప్రదర్శించారు. ట్రాఫిక్ ఇబ్బందులు, ఇలాంట అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు డ్రోన్ల సహాయంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.

## తాగునీటి సుజల ప్లాంట్ మరమ్మత్తులు చేయరా ?

**చిత్తూరు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు ఏప్రిల్ 6** కుప్పం పట్టణంలోని ఎం ఎఫ్ సి ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో తాగు నీటి సుజల ప్లాంట్ అడుగు భాగంలో రంధ్రం ఏర్పడి తాగునీరు వ ృధాగా వెళు తుంది. జై ప్రకాష్ రోడ్, ఎన్టీఆర్ కాలనీ వాసులు తరచూ నీటి ప్లాంట్ ను ఉపయోగించుకుంటారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సుజల ప్లాంట్ మరమ్మత్తు చేసి నీటి వ ృధాను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.



## పూజా కార్యక్రమంలో మన్నె గౌతమ్ రెడ్డి



**డోన్, పల్లె వెలుగు ఏప్రిల్ 06** శ్రీరామనవమి పండుగ సందరరేగా పూజా కార్యక్రమంలో యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ కుమార్ రెడ్డి. శ్రీరామ నవమి పండుగ సంద ర్భం గా... డోన్ పట్టణంలో శ్రీశ్రీశ్రీ సాయి బాబా మందిరము నందు సీతా రాములు కళ్యాణము పూజా కార్యక్రమునకు హాజరై స్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలుగుదేశం యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ కుమార్ రెడ్డి .

## జిల్లాలో ?2.16 కోట్ల పంట నష్టం, ప్రాథమిక అంచనా : ఉమామహేశ్వరమ్మ



**అనంతపురం జిల్లా ఏప్రిల్ పల్లె వెలుగు** అనంతపురం జిల్లాలో కురిసిన అకాల వర్షాల కారణంగా జిల్లా వ్యాప్తంగా సుమారు ?2.16 కోట్ల పంట నష్టం వాటిలినట్లు జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమామహేశ్వరమ్మ ప్రాథమికంచిన వేశారు. ఎల్లనూరు, సింగన మల్ల, గార్లదిన్నె, పెద్దవడుగూరు, తాడిపత్రి, తదితర మండలాలలో పంట నష్టం వాటిలినట్లు గుర్తించామన్నారు. ఒసే అధికారులు సిబ్బంది క్షేత్రస్థాయిలోకి వెళ్లి అంచనా వేసినట్లు తెలిపారు.

## హిందూమత విశ్వాసాల ప్రకారం దశరథుడు, కౌసల్య దంపతులకు శ్రీరాముడు జన్మించాడు.



**మంత్రాలయం ఏప్రిల్06 పల్లె వెలుగు (ప్రతినిధి)** త్రేతాయుగంలో ఛైత్ర శుద్ధ నవమి రోజున, వసంత ఋతువు కాలంలో, పునర్వసు నక్షత్రం కర్కాటక లగ్నంలో మధ్యాహ్నం 12 గంటలకు పుట్టాడు. అందుకే ఈపవిత్రమైన రోజున ప్రతి సంవత్సరం మన దేశంలో శ్రీరామ నవమి వేడుకలను జరుపుకుంటారు. ఈ ఏడాది ఏప్రిల్ 17వ తేదీన బుధవారం నాడు శ్రీరామ నవమి పండుగ వచ్చింది. శ్రీరాముడు మధ్యాహ్నం సమయంలో జన్మించాడని. అందుకే పర్వదినాన పూజలన్నీ మధ్యాహ్నం సమయంలో నిర్వహించాలని పండితులు చెబుతారు. పురాణాల ప్రకారం, విషు?వు ఏడో అవతారమే శ్రీరాముడు. తనకు చిన్నప్పటి నుంచి దురాశ, దుర్గుణాలు వంటివి లేవు. అందుకే శ్రీరాముడిని ఉత్తమ పురుషుడిగా పరిగణిస్తారు. తన బాటలోనే నడవాలని ఇప్పటికీ పెద్దలు చెబుతారు. తన రాజ్యంలో ఎవ్వరికీ ఏ కష్టం రాకుండా ఆదర్శవంతమైన పాలన సాగించారని చరిత్ర ద్వారా తెలుస్తోంది. అంతేకాదు శక్తివంతమైన శత్రువులను సంహరించి. బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచాడు. అందుకే శ్రీరామ నవమి వంటి రోజున రామయ్య ఆశీస్సుల కోసం, తమ జీవితంలో విజయం కోసం ప్రార్థిస్తారు. శ్రీరాముని ప్రాముఖ్యతరామాయణంలో శ్రీరాముడికి వశిష్టమహర్షి నామకరణం చేశారు. ఇందులో రమంతే యోగినో యత్ర రామ అని ఒక అర్థం అంటే. యోగీశ్వరులు ఏ దేవుడి నుంచి ఆస్వాదన చెందుతారో వారే రాముడు అని అర్థం. శ్రీరామ నవమి రోజున రామ నామస్మరణ చేయడం వల్ల అనేక రెట్లు పుణ్య ఫలం లభిస్తుందని చాలా మంది నమ్ముతారు. శ్రీ రామనవమి రోజే సీతారాముల కళ్యాణం జరిగిందని, పట్టాభిషేకం కూడా ఇదే రోజు జరిగిందని చెబుతారు. అందుకని తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా సీతారాముల కళ్యాణం నిర్వహిస్తారు. రామ నవమి నాడు ప్రత్యేక పూజలు చేయడం, కళ్యాణం నిర్వహించడం, రామ మంత్రాలు జపించడం వల్ల వెయ్యి రెట్ల ఫలితం కలుగుతుందని విశ్వసిస్తారు. అంతేకాకుండా రామ నామాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో జపించడం వల్ల అనేక సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుందని పండితులు చెబుతారు. పూజా విధానం శ్రీరామనవమి రోజున సూర్యోయం కంటే ముందే నిద్ర లేవాలి. మీ ఇంట్లో మామిడి ఆకులు, కొబ్బరి కాయను కలశంపై ఉంచాలి. శ్రీసీతారాములకు ధూపం, దీపం, పండ్లు, పువ్వులు, వస్త్రాలు, ఆభరణాలు సమర్పించాలి. శ్రీరాముల వారికి తీపి పదార్థాలను నైవేద్యంగా సమర్పించాలి. పూజ పూర్తయిన తర్వాత విషు? సహస్రనామం పఠించి హారతి ఇవ్వాలి. చివరగా మీ సామర్థ్యం మేరకు అన్నదానం చేయాలి. రామ జపం 'రామ' అనే రెండక్షరాలను జపించడం వల్ల మనలో ఏకాగ్రత పెరిగి ఆధ్యాత్మిక రంగంపై ఆసక్తి పెరిగేలా చేస్తుంది. అంతేకాదు ఈ ఒక్క నామంతో దుషాలీతాలను పోగొట్టుకోవచ్చు. ఈ మంత్రాలను పఠించడానికి ముందు ఆ భగవంతుని ఫోటో లేదా విగ్రహం ముందు దీపం వెలిగించాలి. ఇలా చేయడం వల్ల శుభ ఫలితాలొస్తాయని పండితులు చెబుతున్నారు. శ్రీరాముని అనుగ్రహం కోసం శ్రీరామనవమి రోజున రాముని విశిష్టత తెలిపే ఈశ్లోకాలను కూడా చదివించండి. వారు రాముని జీవితం ఆదర్శంగా తీసుకునేలా తీర్చిదిద్దండి.

## జెడ్ఎస్ సాఫ్ట్ టెక్ ఆఫీసును ప్రారంభించిన ఎన్ఎండి ఫిరోజ్



**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 06 .పల్లె వెలుగు** నంద్యాల స్థానిక పద్మావతి నగర్ లో నయన ఆస్పటల్ ఎదురుగా ఎస్ఎండి యూనుస్ ఏర్పాటుచేసిన జెడ్ఎస్ సాఫ్ట్ టెక్ ఆఫీసును నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు .ఈ సందరరేగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ఇక్కడ ఐటీ కోర్సులకు సంబంధించి అన్ని కోర్సులను నేర్పించబడునని అందరికంటే తక్కువ ధరలలో 100% జాబ్ అసిస్టెంన్స్ తో కోర్సులు నేర్పించబడునని ఈ అవకాశాన్ని నంద్యాల నంద్యాల చుట్టుపక్కల ప్రాంత నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు . అలాగే జెడ్ఎస్ సాఫ్ట్ టెక్ కంపెనీని నంద్యాలలో ఏర్పాటు చేసినందుకు నిర్వాహకుడు ఎస్ఎండి యూనుస్ ను ఫిరోజ్ అభినందించారు.ఈ కార్యక్రమంలో ఇజాజ్ అహ్మద్ , ఇమ్రాన్ , ఇస్మాయిల్ , కలాం , రెహమాన్ , ఉస్మాన్ , అబూబకర్ తదితరులు పాల్గొన్నారు.



## 45 వ భారతీయ జనతా పార్టీ ఆవిర్భాఇటవ దినోత్సవ వేడుకలు.



**బేతంచెర్ల ఎప్రిల్ 6( పల్లె వెలుగు )** బేతంచెర్ల పట్టణంలో ఆదివారం నాడు బిజెపి నాయకులు మరియు టౌన్ కమిటీ సభ్యులు మరియు మండల కమిటీ సభ్యులు.కలిసి బీజేపి 45 వ వార్షికోత్సవ ఉత్సవంను, బేతంచెర్ల టౌన్ అధ్యక్షులు గుండా అశ్వర్థ నారాయణ అధ్యక్షతన మరియు బేతంచెర్ల టౌన్ మరియు రూరల్ కమిటీ సభ్యుల సహకారంతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డోన్ అసెంబ్లీ కన్వీనర్ శ్రీ సందు వెంకటరమణ,అలాగే డోన్ మండల అధ్యక్షుడు అడ్వకేట్ రవికుమార్ హాజరై,జెండాఆవిష్కరించి,భారతీయ జనతా పార్టీ ఆవిరావేం గురించి ప్రజలకు,మిత్రులకు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు నాగ మోహన్ రెడ్డి, బిజెపి మండలాధ్యక్షులు ఆంజనేయులు,బిజెపి నాయకులు మధుమోహన్ రెడ్డి, డోన్ సీనియర్ అడ్వకేట్ నందిపల్లె నారాయణ టీచర్ శ్యామ్, బిజెపి టౌన్ ప్రధాన కార్యదర్శి రవి శంకర్ నాయుడు, లెక్చరర్స్ రవి, హరి,కార్యదర్శి హరిక ృష?,ఉపాధ్యక్షులు శివ, సభ్యులు రామక ృష?, నాగేంద్రప్ప, సముద్రాల మణికంత,ఎల్ఐసి శ్రీనివాసులు,రాముడు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి దంపతుల చేతుల మీదుగా సీతారాముల కళ్యాణ మహోత్సవం





**బనగానపల్లె. ఏప్రిల్ 06 . పల్లె వెలుగు ):**సకల గుణాభి రాముడు.. పిత ృ వాక్య పరిపాలకుడు.. ఏకపత్ని వ్రతుడు.. కష్టాలకు ఎదురు ఎదురొడ్డి నిలిచిన మహనీయుడు.. అయోధ్య నేలిన శ్రీరామచంద్రుడు.. అని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. ఎన్ని యుగాలు గడిచినా శ్రీరాముడి జీవితం సర్వదా ఆదర్శప్రాయం.. ఒకే మాట.. ఒకే బాణం.. ఒకే సహధర్మచారిని.. ఇదే రాముని విధానం.. అందరికీ ఆచరణీయమని మంత్రి పేర్కొన్నారు.. ఈ సందరరేగా రాష్ట్ర ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు.శ్రీరామ నవమి సందరరేగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి – బీసీ ఇందిర రెడ్డి దంపతులు మరియు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో, బనగానపల్లె శ్రీ ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలోఆదివారం నాడు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవము వేలాది మంది భక్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా, కనుల విందుగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా, ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా తదితర అధికారులతో పాటు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఈ మహోత్సవానికి బనగానపల్లె వ్యాప్తంగా భారీ ఎత్తున జన సందోహం తరలివచ్చి శ్రీ సీతారాముల కళ్యాణం తిలకించి.. భక్తిశ్రద్ధలతో తీర్థ ప్రసాదములు స్వీకరించడం జరిగింది. ఈ సందరరేగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.





## ఘనంగా అభిజిత్ లగ్నంలోసీతారామ కళ్యాణం.

**దొర్నిపాడు ఏప్రిల్ 6 పల్లె వెలుగు** దొర్నిపాడు మండలంలోని అన్ని గ్రామాలలో గల సీతారాముల దేవాలయాలతో పాటు మండల కేంద్రమైన దొర్నిపాడు లోని శ్రీ కోదండ రామస్వామి దేవాలయాలలో ఆదివారం శ్రీరామనవమి పర్వదినం సందరరేగా శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. భద్రాచలంలో శ్రీ సీతారాముల వారి కళ్యాణం నిర్వహించే అభిజిత్ లగ్నంలో వేద పండితులు శశికాంత్ శర్మ మార్కండేయరావు ,పి ప్రసాద్ శర్మలు ,కళ్యాణ క్రతవును నిర్వహించారు. వేలాదిమంది భక్తులు కళ్యాణ్ ఉత్సవాన్ని తిలకించారు. కళ్యాణం సందరరేగా ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. సీతారాముల కళ్యాణం సందరరేగా చిన్నారి బాలికలచే కోలాట కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందరరేగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజలు, మహిళలుపెద్ద సంఖ్యలో సీతారాముల కళ్యాణ వేడుకలు తిలకించారు





## ఉదయం 9-30 నుండి మ.12-30 గం.ల వరకే అర్జీల స్వీకరణ

### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 06 . (పల్లె వెలుగు** :వేసవి తీవ్రత ద ృష్ట్యా ప్రజారోగ్యాన్ని ద ృష్టిలో ఉంచుకొని ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఉదయం 9-30 నుండి మ.12-30 గంటల వరకే అర్జీల స్వీకరణ పూర్తి చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వేసవి ఉషో?గ్రతలు రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఉ.9-30 గంటలకే ప్రారంభించి మ.12-30 గంటలకు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలందరూ గమనించి సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# ఆప్కాస్ లో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలి

## -మంత్రి ఫరూక్ కి సిఐటియు వినతి



నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 06 . (పల్లె వెలుగు ):నంద్యాల పట్టణంలో వాటర్ వర్క్స్, స్ట్రీట్ లైటింగ్, ఆఫీస్ స్టాఫ్, పంప్ హౌస్ వర్కర్స్, వాల్ ఆపరేటర్స్, డిస్ట్రిబ్యూషన్ వర్కర్స్ మొత్తం 268 మంది కార్మికులు ఆప్కాస్ లో పనిచేయడం జరుగుతుందని వీరందరినీ వెంటనే రెగ్యులర్ చేసి అన్ని రకాల బెనిఫిట్స్ సౌకర్యాలను కల్పించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో మైనార్టీ శాఖ మంత్రి న్యాయశాఖ మంత్రి వర్యులు శ్రీ ఎన్ఎండి ఫరూక్ కి సమస్యలతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది. మంత్రి సానుకూలంగా స్పందించి మున్సిపల్ శాఖ మంత్రి ద ృష్టికి తీసుకెళ్లేందుకు క ృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్, కె మహమ్మద్ గౌస్, మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు రామాంజనేయులు, ఉపాధ్యక్షులు బాల దుర్గ, యూనియన్ నాయకులు సతీష్,చిన్నస్వామి శ్రీనివాసులు శివరాంశంకర్,గోపాల్,హరిక ృష? ,శివరామ్,శంకర్, నరసింహ,జములయ్య,ప్రసాద్,వెంకటేష్ లు పాల్గొనడం జరిగింది.అనంతరం సిఐటియు పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు లక్ష్మణ్,కే మహమ్మద్ గౌస్ లు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆప్కాస్ ని ఇటీవల మంత్రివర్గం రద్దు చేయాలని నిర?యం చేయడం జరిగింది. అయితే దీనిపైన అనేక అనుమానాలు ఉన్నాయి.ఆప్కాస్ రద్దు చేస్తే ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించకుండా కాంట్రాక్ట్ %డ% ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని, కుటుంబాలను ఆదుకోవాలని, అదేవిధంగా ఇటీవల మున్సిపాలిటీలలో పనిచేస్తూ చనిపోయిన కార్మికుల కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని మన నంద్యాల మున్సిపాలిటీలో తులసిరామ్ మధు, బసవయ్య, రాజశేఖర్ లు చనిపోవడం జరిగింది. వారి స్థానాలలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలని, అదేవిధంగా ప్రభుత్వ శాఖలలో మాదిరిగానే మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కార్మికులందరికీ 62 సంవత్సరాల పదవి విరమణ వయస్సు పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యాలను కల్పించాలని గత ప్రభుత్వ హాయంలో 22 రోజుల సమ్మె కాలంలో చేసుకున్న జీవోలను వెంటనే విడుదల చేయాలని, ఆప్కోస్ రద్దు చేయాలని ప్రభుత్వం నిర?యిస్తే ప్రైవేట్ ఏజెన్సీలు వద్దని కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, ఇప్పటికే రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు చేయడం జరిగింది. కావున తమరు ఈ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ద ృష్టికి తీసుకెళ్లి పరిష్కరించగలరని కోరామని తెలిపారు.

# ముందస్తు పన్ను చెల్లింపునపై 5% రాయితీ

## నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు



కర్నూలు (పల్లె వెలుగు నగరంలో ఆస్తి పన్నును ముందస్తుగా చెల్లించి 5% రాయితీ పొందాలని నగర ప్రజలకు కమిషనర్ యస్.రవీంద్ర బాబు ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. 2025-26వ అర్థ, రెండవ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి భవనాలు ఖాళీ స్థలం పన్నులను ఈనెల 30 లోగా చెల్లిస్తే 5% పన్ను రాయితీ వర్తిస్తుందని, మే నుండి ఎటువంటి రాయితీ వర్తించదని పేర్కొన్నారు. నగరపాలక కార్యాలయంలో, మీ సేవ, ఆన్‌లైన్ కేంద్రాల్లో, స్థానిక సచివాలయాల్లో పన్నులు చెల్లించవచ్చని, నగర ప్రజలు సదవకాశాన్ని ఉపయోగించుకొని, నగదు ఆదా చేసుకోగలరని సూచించారు. ఆదివారం మధ్యాహ్నం నుండి నూతన ఆర్థిక సంవత్సర పన్ను డిమాండ్ జనరేట్ అయిందని, పన్నులు చెల్లిస్తేనే నగరాభివ ృద్ధి, మౌలిక వసతుల కల్పన సాధ్యమైవుతుందని కమిషనర్ ఉద్ఘాటించారు.

# మాజీ కౌన్సిలర్ శివశంకర్ యాదవ్ ని పరామర్శించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్



నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 06 . (పల్లె వెలుగు ):నంద్యాల స్థానిక నూనెపల్లె లో నివాసం ఉంటున్న మాజీ కౌన్సిలర్ శివశంకర్ యాదవ్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ పరామర్శించడం జరిగింది . ఈ సందరరేగా వారు మాట్లాడుతూ గత పది రోజుల కిందట స్థానిక కరెంట్ ఆఫీస్ ఎదురుగా ప్రమాదవశాత్తు కిందపడి చేయి ఫ్రాక్చర్ కావడంతో ఈ విషయం తెలుసుకున్న ఎన్ఎండి ఫరూక్ ఆదివారం వారి ఇంటికి వెళ్లి శివశంకర్ యాదవ్ ని పరామర్శించి వారు త్వరగా కోలుకొని చురుగ్గా కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆకాంక్షించారు ... ఈ కార్యక్రమంలో చాబోలు ఇలియాస్ , అస్మద్దిన్ , బాలా అకాడమీ రవి , అజ్మీర్ , గుద్దేటి వెంకటేశ్వర్లు , జెపి , తిమ్మయ్య పాల్గొన్నారు.

# హజ్ యాత్రికుల శిక్షణ తరగతుల కార్యక్రమం లో పాల్గొన్న రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్





నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 06 . (పల్లె వెలుగు :నంద్యాల పట్టణంలోని నేషనల్ పీజీ కాలేజీ నందు, హజ్ సొసైటీ నంద్యాల జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన హజ్ యాత్ర శిక్షణ తరగతులు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర న్యాయ మరియు మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రి నశ్యం మహ్మద్ ఫరూక్ హాజరై, యాత్రికులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ హజ్ శిక్షణ తరగతుల్లో, నంద్యాల జిల్లా నుండి ఎంపికైన హజ్ యాత్రికులకు హజ్ నియమావళి, ఆచరణలు, ప్రార్థనలు మరియు ప్రయాణంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఇస్లామిక్ విద్యావేత్తల ద్వార విశేషమైన మార్గనిర్దేశనం ఇవ్వబడింది. హజ్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ ఇంతియాజ్ అహ్మద్, అనేక ఇస్లామిక్ పండితులు, ముఫ్తీలు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ అనుభవం మరియు విలువైన సూచనలు అందించారు.ఈ సందరరేగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ హజ్ యాత్ర అనేది ప్రతి ముస్లింకి జీవితంలో ఒక పవిత్ర కల. అలాంటి యాత్రకు నంద్యాల జిల్లా నుండి వెళ్ళే యాత్రికులందరికీ నా హ ృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ మీ ఆధ్యాత్మిక ప్రయాణం సాఫల్యవంతం కావాలని ఆకాంక్షిస్తున్నానని తెలిపారు.అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ముస్లింల అభివ ృద్ధికి అంకితమై ఉందని,మస్జీద్ ఇమాములు, మౌజాన్లకు గౌరవవేతనం అందించడమే కాదు, ముస్లిం యువతకు నైపుణ్యాభివ ృద్ధి శిక్షణ, సబ్సిడీ లోన్లు, విదేశీ విద్య పథకాలు వంటి పలు సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నాం. హజ్ యాత్రికులకు కూడా సబ్సిడీ అందిస్తున్నామన్నారు, ముస్లింల సంక్షేమం మరియు రక్షణ కొరకు చంద్రన్న ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమైన అంశమని ఈ సందర్భంగా వారికీ తెలియజేశారు.అనంతరం హజ్ మరియు ఉమ్రా యాత్ర హ్యాండ్‌బుక్"ను ఆవిష్కరించి, యాత్రికులకు విలువైన మార్గదర్శకంగా అందించారు.హజ్ యాత్రికులందరూ ఉత్సాహంగాఈ కార్యక్రమంలో పాల్గొని ఈ పవిత్ర యాత్రను జీవితం లో మరపురాని అనుభవంగా మార్చుకునేలా శిక్షణ తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఇస్లామిక్ పండితులు, ముఫ్తీలు, హజ్ సొసైటీ సభ్యులు, హజ్ యాత్రికులు తదితరులు పాల్గొన్నారు.

# కోల్స్ ఆనందాపురం గ్రామంలో కొత్త బోర్ కు శ్రీకారం చుట్టిన సర్పంచ్



పాములపాడు ఏప్రిల్ 6 (పల్లె వెలుగు :-పాములపాడు మండలంలోని, మన జూటూరు గ్రామ పంచాయతీ, కోల్స్ ఆనందపురం గ్రామంలో కొత్త బోర్ కు గ్రామ సర్పంచ్ నాయిని సావిత్రమ్మ తరపున నాయిని.మద్దిలేటి, నాయిని ఉపేంద్ర లు శ్రీకారం చుట్టడం జరిగింది. ఈ సందరరేగా గ్రామ సర్పంచ్ నాయిని.సావిత్రమ్మ, నాయిని ఉపేంద్ర, నాయిని.మద్దిలేటి లు మాట్లాడుతూ వేసవి కాలాన్ని ద ృష్టిలో ఉంచుకొని కోల్స్ ఆనందాపురం గ్రామంలో ప్రజలకు ఎటువంటి నీటి ఎద్దడి లేకుండా కొత్త బోర్ వేసి, మోటారు బిగించి, పైపులు ద్వారా నీటిని విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఈ కొత్త బోరులో నీలఊట బాగా పడి నీళ్లు పుష్కలంగా పొరలి పారతుండడంతో గ్రామ ప్రజలలో ఆనందోత్సవాలు వెల్లివిరిసాయన్నారు. జూటూరు గ్రామపంచాయతీలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కారం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిరావే దినోత్సవం



**- మండలంలో రెపరెపలాడిన బిజెపి జెండా**

**- సాంప్రదాయ, సాంఘిక నియమాలు, దృఢమైన జాతీయ రక్షణ భావజాలాల కలిగిన పార్టీ**

**- మండల అధ్యక్షులు రాయపాటి మురళీ మోహన్-**

పాములపాడు ఏప్రిల్ 6 (పల్లె వెలుగు -: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు డాక్టర్ అభిరుచి మధు అధ్యక్షతన పార్టీ ఆవిరావే దినోత్సవాలు అధ్యక్షులు రాయపాటి మురళీమోహన్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన పాములపాడు లో భారతీయ జనతా పార్టీ 45వ ఆవిరావే దినోత్సవం ఘనంగా నిర్వహించారు. బిజెపి పార్టీ ని స్థాపించిన అటల్ బీహారీ వాజ్ పేయ్ చిత్రపటానికి పూలమాలవేసి, జెండాను ఎగరవేయడం జరిగింది. ఈ సందరరేగా మండల అధ్యక్షులు రాయపాటి మురళీమోహన్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ మరియు ఈ దేశ చరిత్రలో ఎన్నో సంస్కరణలు చారిత్రాత్మక నిర?యాలు గొప్ప గొప్ప నాయకులను అందించిన సిద్ధాంతం కలిగిన అంత్యోదయ నినాదంతో ప్రజా సేవే లక్ష్యంగా నడుస్తున్నటువంటి ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అటువంటి గొప్ప చరిత్ర కలిగిన పార్టీ భారతీయ జనతా పార్టీ ఆవిరావే దినోత్సవం నేడు పాములపాడు లో ఘనంగా నిర్వహించాము, భారతీయ జనతా పార్టీ (భాజపా), భారతదేశంలోని ప్రముఖ జాతీయ స్థాయి రాజకీయ పార్టీలలో ఒకటి. 1980లో ప్రారంభించిన ఈ పార్టీ దేశములోని హిందూ అధిక సంఖ్యాక వర్గ మత సాంఘిక, సాంస్క ృతిక విలువల పరిరక్షణను ధ్యేయంగా చెప్పుకుంటుంది. సాంప్రదాయ సాంఘిక నియమాలు, ద ృఢమైన జాతీయ రక్షణ దీని భావజాలాలు. అటల్ బిహారీ వాజ్‌పేయి, లాల్ క ృష? అద్వానీ లచే 1980 ఏప్రిల్ 6న భారతీయ జనతా పార్టీ స్థాపించబడింది. అటల్ బిహారీ వాజ్‌పేయి భాజపా తొలి అధ్యక్షుడిగా నియమించబడ్డాడు. "భారతీయ" అంటే "భారతీయుడు" మరియు "జనతా" అంటే "ప్రజలు". బిజెపి రాజకీయ నమ్మకాలు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్) నమ్మకాలను పోలి ఉంటాయని, భారతదేశాన్ని శక్తివంతమైన, సౌభాగ్యకరమైన దేశంగా తీర్చిదిద్దడం, భారతదేశపు ఘనమైన ప్రాచీన సంస్క ృతిని ప్రపంచానికి చాటిచెప్పడం, దేశాన్ని అభివ ృద్ధిపథంలోకి పయనింపజేయడం, ప్రపంచంలో భారతదేశాన్ని శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్ది ప్రపంచశాంతి, అంతర్జాతీయ న్యాయంలో భారత పాత్రను పెంచడం మొదలగునవి పార్టీ రాజ్యాంగములో ఉన్న కొన్ని విశాలమైన ఆశయాలు. అంతేకాకుండా దేశాన్ని శక్తివంతమైన ప్రజాస్వామిక రాజ్యంగా తీర్చిదిద్ది పౌరులందరికీ కుల, మత, లింగ భేదాలు లేకుండా రాజకీయ, ఆర్థిక, సాంఘిక న్యాయాన్ని, స్వేఛను కల్పించడం పార్టీ ఆశయాలుగా పెట్టుకుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బొరవెల్లి రేణుక, ఆవులయ్య, చంద్రా రెడ్డి, గోపాలక ృష?య్య, నాగేంద్ర, రమణయ్య, వెంకటయ్య, వేణు, భూషణం, శ్రీక ృష?, వెంకటేశ్వర్లు, నాగమణి, శివ లక్ష్మి, లక్ష్మీదేవి, సురేష్, మద్దిలేటి, మొయిలమ్మ, నారాయణ, పుల్లయ్య, నాగరాజు, చంద్రకళ, సుజాత, శివ జంబులయ్య, విజయలక్ష్మి, చరిత, శ్రీనిక, శ్రీరామ్ మరియు వివిధ గ్రామాల కార్యకర్తలు, ప్రజలు, పాల్గొన్నారు.

# నందవరం చౌడేశ్వరి ఆలయ అభివృద్ధి కి రూ.50000 చందా కానుక




బనగానపల్లె ఏప్రిల్ 6 (పల్లె వెలుగు నందవరం చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం అభివ ృద్ధి కి ప్యాపిలి వాస్తవ్యులు తమ్మినేని రాజశేఖర్ నాయుడు ధర్మపత్ని సుగుణ వారి కుటుంబ సభ్యులు ఆదివారం రూ. 50,000/ చందాను కానుకగా అందజేశారు కార్యనిర్వాహణాధికారి,అసిస్టెంట్ కమిషనర్ %+% కామేశ్వరమ్మ , మాజీ చైర్మన్ పి.వి.కుమార్ రెడ్డి ఆలయ అర్చక,వేద పండితుల సమక్షంలో అమ్మవారి ఆలయ అభివ ృద్ధి కి అందజేశారు

# ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

శిరివెళ్ళ: ఈ రోజు 06-04-2025 నంద్యాల జిల్లా, ఆళ్లగడ్డ అసెంబ్లీ, సిరివెల్ల మండల అధ్యక్షుడు తపసి విజయ్ క ృష? మరియు ఆళ్లగడ్డ తాలూకా ఇంచార్జి మందుల రామక ృష? గారు భారతీయ జనతా పార్టీ, 45 ఆవిరావే దినోత్సవ సందరరేగా ఇంటి పైన బీజేపీ జెండాను ఘనంగా ఎగరవేయడం జరిగింది. ఈ సందరరేగా మండల అధ్యక్షుడు గుర్రాల చిన్న యాదవ్ మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ, 1980, ఏప్రిల్ ఆరో తేదీన బిజెపి ఆవిరవేంచి నేటికీ 45 ఏళ్ల అయిందని ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీ భారతీయ జనతా పార్టీ అని 13 కోట్ల కార్యకర్తలు ఉన్న ఏకైక పార్టీ బిజెపి పార్టీ అని ఈ సందరరేగా మాట్లాడడం జరిగింది. చుట్టుపక్కల ప్రజలు ఈ కార్యక్రమంలో. పాల్గొనడం జరిగింది. బిజెపి పార్టీ సభ్యులందరికీ బిజెపి పార్టీ ఆవిరావే దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.



# పండగలు మన సంస్కృతిని తెలుపుతాయి.

బుక్కపట్నం ( సత్య సాయి జిల్లా ) ఏప్రిల్ 6 (పల్లె వెలుగు పండగ వెలుగు పండగలు మన సంస్క ృతిని తెలుపుతాయి. ప్రజల గుండెల్లో సంతోషాన్ని నింపుతాయి భావితరాలకు మన సంస్క ృతిని అందిస్తాయి. పండగ అంటే కేవలం కొత్త బట్టలు వేసుకోవడం, పిండి వంటలు చేసుకోవడం మాత్రమే కాదు,శ్రీ రాముల వారిని ఆదర్శం తీసుకోని వారి అడుగు జాడల్లో నడవడం. ప్రతి పండగకి ఒక సంస్కృతి ఉంటుంది. అది మనం తెలుసుకోవాలి, ఆచరించాలాలి. శ్రీరామనవమి వేడుకలు ఆదివారం పుట్టపర్తి నియోజకవర్గంలో సంబరాలు అంబరాన్ని తాకాయి . కొత్తచెరువు బుక్కపట్నం లో జరిగిన శ్రీరామనవమి ఉత్సవాలకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి అతిథులుగా పాల్గొన్నారు. కొత్తచెరువు రామాలయంలో చెరువుగట్టు రామాంజనేయ స్వామి దేవాలయంలో తేరు రథోత్సవానికి, బుక్కపట్నంలో సీతారాముని కళ్యాణానికి (మామ కోడళ్లు) హాజరు కావడం ప్రజల్లో చాలా ఆనందంగా ఉంది.




# అంగరంగ వైభవంగా సీతారామస్వామి వార్ల కళ్యాణ మహోత్సవం...

సిరివెళ్ల( ( పల్లె వెలుగు కలసపాడు మండల పరిధిలోని తెల్లపాడు గ్రామంలో శ్రీరామనవమి సందరరేగా సీతారామస్వామి దేవాలయం నందు సీతారామస్వామి వారి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. వందల సంఖ్యలో పాల్గొన్న భక్త జన సందోహం నడుమ స్వామి వారి కళ్యాణ మహోత్సవం పూజారి రమణయ్య స్వామిఆధ్వర్యంలో నిర్వహించారు. తదానంతరం గోడపు రెడ్డిరమణారెడ్డి రేణుక దంపతులు, కడప రమణారెడ్డి లక్ష్మీదేవి దంపతులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# శ్రీ సీతారాముల వారికి ముత్యాల తలంబ్రాలు సమర్పించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి







**ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 6** స్థానిక నాయకులు దుగ్గిరెడ్డి రఘునాథ రెడ్డి ఆధ్వర్యంలో సీతారాముల వారికి ముత్యాల తలంబ్రాలు సమర్పించే కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి శ్రీ రాముల పేటలోని స్థానిక నాయకులు దుగ్గిరెడ్డి రఘునాథ రెడ్డి వారి ఇంటి దగ్గర నుంచి ముత్యాల తలంబ్రాలు తీసుకొని కోనేటి కాల్వ వీధిలోని శ్రీ సీతారాముల దేవాలయం దగ్గరికి నడుచుకుంటూ వెళ్ళి సీతారాముల వారికి ముత్యాల తలంబ్రాలు సమర్పించే కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మాజీ కౌన్సిలర్ ఘంటసాల సావిత్రమ్మ ,తెదేపా మాజీ పట్టణ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు ,ఘంటసాల శ్రీనివాసులు ,ఘంటసాల అనిల్,తెదేపా పట్టణ అధ్యక్షుడు %జు.ఎ% సుధాకర్ రెడ్డి ,కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రా రెడ్డి ,కౌన్సిలర్లు వంగనూరు మురళీధర్ రెడ్డి మునీర్ గారు,రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు ,మాజీ కౌన్సిలర్ తలారి పుల్లయ్య ,జంబాపురం రామాంజనేయులు రెడ్డి ,చీమల రాజశేఖర్ రెడ్డి ,గంజికుంట ఆంజనేయులు ,చిలకల కృషా? రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న కర్నూలు పోలీసులు.

### చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.



**కర్నూలు పల్లె వెలుగు** ......కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు ,నేరచరిత్ర గలవారికి ,చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

## శ్రీరామనవమి ఉత్సవాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య



**ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 6** శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా గోపవరం పంచాయితీ ద్వారకానగర్ నందు గల సీతారాముల వారి దేవస్థానం నందు ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్సీ, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ బచ్చల పుల్లయ్య కార్యక్రమంలో నాయకులు చిన్నపుల్లయ్య సుధాకర్ యాదవ్ కులాయిరెడ్డి అంజి మిలిటరీ చంద్ర ద్వారాకనాదరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# వైభవంగాశ్రీ సీతా రాముల కళ్యాణ మహోత్సవం

**ఏలూరు చీఫ్ బ్యూరో , ఏప్రిల్6 పల్లె వెలుగు**

ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం వద్ద గల శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవాలయంలో గత 90 సంవత్సరాలుగా పరంపరగా నిర్వహించబడుతున్న శ్రీ సీతా రాముల వారి కళ్యాణ మహోత్సవం ఈరోజు వైభవంగా నిర్వహించినారు. ఈ మహోత్సవాన్ని ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ సతీమణి ధాత్రి రెడ్డితో కలిసి ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు ఈ కార్యక్రమము లో సంప్రదాయబద్ధంగా, వేదిక మంత్రోచ్ఛారణలతో శ్రీరాముని కళ్యాణం సందర్భంగా వేద పండితులు ధర్మోపదేశాలు చేశారు. పోలీసు సిబ్బంది సహా పలు శాఖల అధికారులు, భక్తులు భారీ సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ కళ్యాణ మహోత్సవం సందర్భంగా భక్తులకు ప్రసాద వితరణ, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, "ఇలాంటి సంప్రదాయ కార్యక్రమాలు మన సంస్కృతిని తదుపరి తరాలకు పరిచయం చేస్తాయి. ప్రతి ఒక్కరు భాగస్వాములై భక్తితో పాల్గొన్నందుకు అందరికి శుభాలు కలగాలి అని, పోలీస్ సిబ్బంది మరియు ప్రజలు అందరికి మంచి జరగాలి అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్య చంద్రరావు ఏ ఆర్ అదనపు ఎస్పి ఎన్ ఎస్ ఎస్ శేఖర్ , ఏలూరు డిఎస్పీ డి శ్రావణ్ కుమార్ ఎస్ బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు ఏ.ఆర్ డిఎస్పీ చంద్రశేఖర్ రావు ఆర్. ఐ పవన్ కుమార్ ఏలూరు 1 టౌన్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ కైకలూరు రూరల్ ఇన్స్పెక్టర్ వి రవికుమార్ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ సంఘ సభ్యులు పోలీస్ అధికారులు పాల్గొన్నారు



## శ్రీరాముల వారి దేవాలయాలు , శోభయాత్రలకు పటిష' బందోబస్తు.



**కర్నూలు పల్లె వెలుగు .** . ..... శ్రీరామ నవమి పండుగ సందర్భంగా ఆదివారం కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ పోలీసు అధికారులకు గట్టి భద్రత , ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సిబ్బందికి ఆదేశించారు.జిల్లా ఎస్పీ ఆదేశాలతో కర్నూలు జిల్లా పోలీసులు ఆయా పోలీసుస్టేషన్ ల పరిధులలోని దేవాలయాల దగ్గర గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.అదే విధంగా కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్ పర్యవేక్షణలో కర్నూలు ఒన్ టౌన్ సిఐ రామయ్య నాయుడు ఆధ్వర్యంలో కర్నూలు ఒకటవ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలోని తెలుగు గేరి నుండి శ్రీరాముల వారి శోభయాత్ర బయలు దేరి రంగరాజ్ గేరి, మెయిన్ బజార్ మీదుగా బాదం మసీదు, పూల బజారు, చౌక్ బజార్, గడియారం హాస్పిటల్ , మించిన్ బజార్ , బొంగుల బజార్ తిరిగి తెలుగు గేరి కి చేరింది. శ్రీరాముల వారి శోభాయాత్రకు పటిష' బందోబస్తు ఏర్పాటు చేశారు.శోభాయాత్రను ప్రశాంత వాతావరణంలో నిర్వహించే విధంగా పకడ్బందీ చర్యలు చేపట్టారు.



## మానవత్వం చాటుకున్న మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్



**ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 6** ప్రొద్దుటూరు గవర్నమెంట్ హాస్పిటల్ నందు మెడా పుల్లయ్య వృద్దుడు చికిత్స పొందుతూ మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి రెండు రోజులు గడిచిన బంధువులు ఎవరు లేకపోవడంతో హాస్పిటల్ సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబాహన్, అహమద్ హుస్సేన్,ను సంప్రదించగా వారు వెంటనే స్పందించి ఈరోజు ఉదయం 09:30 లకు ఆర్య వైశ్య స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, టౌన్ వైస్ ప్రెసిడెంట్ మునేంద్ర, నరేంద్ర కృప ఆగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు ,రమేష్ , సంతోష్,మరియు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు... మా శ్రీ అమ్మ శరణాలయం లోని వృద్దులకు సహాయం చేయదలచి ఎవరైనా దాతలు ఉంటే ఈ నెంబర్లను సంప్రదించ వలసిందిగా కోరుచున్నాము.. 82972 53484, 9182244150.

## శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న ఎం.పి బస్తిపాటి నాగరాజు

### సీతారాముల కల్యాణాన్ని తిలకించి, ప్రత్యేక పూజలు చేసిన ఎం.పి



**కర్నూలు పల్లె వెలుగు ...** సీతారాముల ఆశీసులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు ఆకాంక్షించారు.. తన సొంత గ్రామమైన కర్నూలు రూరల్ మండలం పంచలింగాల గ్రామంలో ని శ్రీ కోదండ రామ స్వామి ఆలయంలో నిర్వహించిన శ్రీరామ నవమి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు..ఈ సందర్భంగా గ్రామస్థులతో కలిసి సీతారాముల కల్యాణాన్ని తిలకించిన ఎం.పి, అనంతరం స్వామి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు...ఎన్ని కష్టాలు వచ్చినా ఏనాడు ధర్మాన్ని వీడని శ్రీ రాముడి జీవితం అందరికి ఆదర్శనీయమన్న ఎం.పి నాగరాజు , ఆయన చూపిన ధర్మ మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని సూచించారు...ఈ కార్యక్రమంలో ఎం.పి వెంట గ్రామ టీడీపీ నాయకులు పాల్గొన్నారు...



## వెంకటాపురంలో వైభవంగా శ్రీరామనవమి వేడుకలు.



**పురవీధులలో ఆధ్యాత్మిక వైభవాన్ని చాటిన కర్నూల్ ఇస్కాన్ బృందం వారి హరే కృష? నగర సంకీర్తన** **శిరివెళ్ల :** మండల పరిధిలోని వెంకటాపురం గ్రామ పంచాయతీలో శ్రీరామనవమి వేడుకలు అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించారు.మామిడి తోరణాలు రంగు రంగుల పూల అలంకరణ చేసి ఆలయ పరిసరాలలో చలువ పందిర్లు వేసి వేద పండితులు సీతారాముల కల్యాణం వైభవంగా జరిపించారు. సీతారాముల వేడుకలను కనులారా వీక్షించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వేదపండితుల మంత్రోఛరేణలు మంగళ వాయిద్యాలు మధ్య జరిగిన స్వామివారి కల్యాణ వేడుకలను వీక్షించి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులను తీర్చుకున్నారు. సాయంత్రం సీతారాముల కళ్యాణ వైభవం సందర్భంగా సాయంత్రం కర్నూల్ ఇస్కాన్ బ ృందం వారిచే హరే క ృష? మంత్ర నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించి గ్రామంలోని పురవీధులలో ఆధ్యాత్మిక వైభవాన్ని చాటారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన.



**శిరివెళ్ల : పల్లె వెలుగు** మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించినట్లు ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ హరినాథ్ రెడ్డి పేర్కొన్నారు. సాయి బాలాజీ నర్సింగ్ హెూమ్ ఆధ్వర్యంలో బీపీ షుగర్ గుండె జబ్బుల నిపుణులు మరియు కీళు ఎముకల వైద్య నిపుణులు గరిణీ మరియు స్త్రీ వ్యాధి నిపుణులు పాల్గొంటున్నారని తెలియజేశారు. బీపీ షుగర్ పరీక్షలతో పాటు ఈసీజీ సేవలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఉచిత వైద్య శిబిరంలో సాయి బాలాజీ నర్సింగ్ హెూమ్ నుండి ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ ఎం హరినాధ రెడ్డి ఎం డి బీపీ షుగర్ గుండె జబ్బుల వైద్య నిపుణులు. డాక్టర్ దిలీప్ కుమార్ రెడ్డి,ఎమ్మెస్ ఆర్థోపెడిక్, డాక్టర్ లక్ష్మీప్రసన్న ఎంబిబిఎస్, డిజిఓ గరిణీ శ్రీ వ్యాధి నిపుణులు. డాక్టర్ రమణారెడ్డి డాక్టర్ ప్రణీత్ తదితర ప్రముఖ వైద్యులు ఈ ఉచిత వైద్య శిబిరంలో వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. సుమారు 300 మందికి పైగా ఉచిత వైద్య సేవలు అందించినట్లు పేర్కొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ను సద్వినియోగం చేసుకోండి



**తిరుపతి చీఫ్ బ్యూరో ఏప్రిల్ 6 పల్లె వెలుగు** వేసవికాలం ఎండల ద ృష్ట్యా ఈ ఏప్రిల్ 7 వ తేదీ సోమవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక, 9.30 నుండి 10.30 గంటల వరకు నిర్వహించే డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏప్రిల్ 7 వ తేది సోమవారం ఉదయం 9 గంటల నుండి 1 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం, 9.30 నుండి 10.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఫోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ తెలియజేశారు

# అత్యంత వైభవంగా సీతా రాముల వారి కళ్యాణం




**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 06 . పల్లె వెలుగు ):** శ్రీ విశ్వవసు నామ సంవత్సర శుక్లపక్షం, చైత్రమాసం, నంద్యాల శ్రీ సంజీవ్ నగర్ కోదండ రామాలయంలో వెలసిన సీతారాముల వారికి ఈ మాసం ఆదివారం సీతా రాముల వారి కళ్యాణం అత్యంత వైభవంగా జరిగినది. ఉదయం 10 గంటలకు శ్రీ భగవత్ సేవా సమాజ్ వారి ఆధ్వర్యంలో మరియు కరణం సుధీంద్ర ఆచార్యులు వారి అర్చకత్వంలో ఈ కళ్యాణం నిర్వహించబడినది. కళ్యాణదాతలగా కీర్తి శేషులు గోళ్ళ వెంకటనారాయణ శెట్టి వారి కుటుంబ సభ్యులు మరియు హైదరాబాద్ వాస్తవ్యులైన ఏ బాలక ృష? వారి దంపతులు కళ్యాణదాతలుగా కూర్చోవడం జరిగినది. 12.01 నిమిషములకు అభిజిత్ లగ్నము నందు సీతారాముల వారి మాంగల్య ధారణ అనేకమంది భక్తుల మధ్య కళ్యాణం జరిగినది. దాదాపు 3000 మంది భక్తజనుల సమూహముతో కళ్యాణం ఎంతో అదుతేంగా శ్రీ భగవత్ సేవా సమాజ్ వారు జరిపించడం జరిగినది. వచ్చిన భక్తాగ్రేసులందరకు పై సమాజ్ వారు తీర్థ ప్రసాదములు, పానకము మరియు మజ్జిగ అందజేయడం జరిగినది. అదేవిధంగా సాయంత్రం 6 గంటలకు సంజీవ్ నగర్ మరియు శ్రీనివాస్ నగర్ పురవీధుల గుండా గ్రామోత్సవం అనగా స్వామి వారి ఊరేగింపు



జరిగినది. సోమవారం సీతారామచంద్రుల వారికి కళ్యాణం అనంతరం పట్టాభిషేకం జరుగును. భక్తాదులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని ఆ సీతారామ చంద్రుల వారి అనుగ్రహం పొందగోరుదురని శ్రీ భగవత్ సేవా సమాజ్ వారు ఆశిస్తున్నారు.






# సివిల్ కాంట్రాక్టర్ నన్నే భాయ్ గారి జిలాన్ కు బహుమతి ప్రధానం




**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 6పల్లె వెలుగు** భవన నిర్మాణాలలో ఉత్తమ ప్రతిభ కనబరించిన నన్నే బాయ్ గారి జిలాన్ ఎస్ ఎస్ కె ఎంటర్ప్రైజెస్ ఎస్ శేఖర్ .సివిల్ కాంట్రాక్ట్ నన్నే బాయ్ గారి జిలాన్ జె డబ్ల్యూ ఇనుముకడ్డీలు జువారి సిమెంట ఎక్కువగా వినియోగదారులకు ఉపయోగించేలా మంచి పబ్లిసిటీ ఇవ్వడం ద్వారా ఎస్ ఎస్ కే కంపెనీ వారు ఎల్జి ఏర్ కండిషన్ బహుమతిగా అందజేశారు.

# నరసన్న పల్లి అంగన్వాడి సెంటర్లో నాగవేణి అనే గర్భిణీ స్త్రీ కి 25 కోడిగుడ్లు మొత్తం చెడిపోయినవి



**మఠం మండలం పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్. 6** బ్రహ్మంగారి మఠం మండలంలోని నరసన్నపల్లి అంగన్వాడి సెంటర్లిలో నాగవేణి అనే గర్భిణీ స్త్రీ కి 25 కోడి గుడ్లు ఇవ్వడం జరిగింది.ఇచ్చిన అన్ని కోడి గుడ్లు చెడిపోయాయి. కోడి గుడ్లు చెడిపోయాయి కడప జిల్లా పొలిటికల్ పవర్ న్యూస్ బ్యూరోఏప్రిల్ 06:- అంటూ మహిళా అంగన్వాడీ టీచర్ దగ్గరకు వెళ్లి తెలుపగ ఉండేవి అవే తీసుకుంటే తీసుకో లేక పోతే అక్కడ వేసి వెళ్లి పో అంటూ సమాధానం ఇచ్చినట్లు గ మహిళా తెలిపింది. పౌష్టికఆహారం అంటూ పురుగులు పట్టిన చిక్కీలు, కుళ్ళిన కోడి గుడ్లు ఇవ్వడం ఎంతవరకు సమజసం గుడ్లు సప్లై చేసే కాంట్రాక్టర్ ఎన్ని సార్లు తెలిపిన ఇలానే చేస్తున్నాడు అంటూ ఇతర అంగన్వాడి టీచర్స్ తెలిపారు.

# శ్రీరామనవమి సందర్భంగా పానకం , వడపప్పు పంపిణీ







## -మంత్రి ఫరూక్ , యువ నాయకులు ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 06 . పల్లె వెలుగు ):** నంద్యాల స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు బద్రిశెట్టి రవికుమార్ కుమార్ , నేరవాటి ఆనంద్ గుప్తా , నేరవాటి క ృష? సాయి రోహిత్ , కవర్లు అంగడి పుల్లయ్య ఆధ్వర్యంలో శ్రీరామనవమి పండుగ సందర్భంగా ఏర్పాటుచేసిన పానకం , వడపప్పు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మరియు నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ హాజరై పంపిణీ చేయడం జరిగింది .ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ , ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ తెలుగువారందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు.శ్రీరామచంద్రుడు ఆదర్శనీయులు, సుపరిపాలనకు ఆద్యులు. కష్టాలెన్ని ఎదురైనా ధర్మాన్ని విడిచిపెట్టని శ్రీరామచంద్రుడే మనకు మార్గదర్శి అన్నారు. సమస్యల నుంచి పారిపోకుండా, సంక్షోభాలను ఎదుర్కొని, విజయాలు ఎలా సాధించవచ్చో రాముడు నిరూపించారని. లోక కల్యాణం కోసం ఆదర్శ పాలన సాగించిన శ్రీరాముడి బాటలో సాగుదాము అన్నారు.

అంతిమంగా ధర్మమే విజయం సాధిస్తుందన్నారు .. అనంతరం భక్తాదులకు పానకం , వడపప్పు పంపిణీ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు

# శ్రీరాముని పాలన మాదిరిగానే మా ఎన్డీయే ప్రభుత్వ పాలన..

## రాష్ట్ర మంత్రి టి.జి భరత్





**కర్నూలు పల్లె వెలుగు .. ....** శ్రీరాముని పాలన ఏ విధంగా ఉండేదో అదే విధంగా తమ ఎన్డీయే ప్రభుత్వ పాలన ఉందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. శ్రీరామనవమి పురస్కరించుకుని నగరంలోని ఆలయాలను ఆయన సందర్శించారు. లేబర్ కాలనీ, కప్పల్ నగర్, వెంకటరమణ కాలనీ, సీతారామ్ నగర్, శ్రీరాం నగర్, అరోరా నగర్, బిర్లాగడ్డ, బుధవారపేట, బాబూజీ నగర్, దండగేరి, రాంబొట్ల దేవాలయం, జొహరాపురం, కొత్తపేట ప్రాంతాల్లోని ఆలయాలను సందర్శించి సీతారాముల కల్యాణోత్సవం సందర్భంగా నిర్వహించిన పూజల్లో పాల్గొన్నారు. అనంతరం పలు ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు భోజనం స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ శ్రీరాముని ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని ప్రార్థించినట్లు చెప్పారు. ప్రజలకిచ్చిన హామీలన్నీ నెరవేర్చి రాష్ట్రాన్ని సంక్షేమం, అభివ ృద్ధిలో ముందుకు తీసుకెళ్లేందుకు తమ ప్రభుత్వంపై రాములవారి ఆశీస్సులు ఉండాలన్నారు. అయోధ్యలో రాముని ఆలయం నిర్మాణం పూర్తైన ఈ తరంలో మనం పుట్టడం మన అద ృష్టమన్నారు.

# తుర్తూరు శ్రీ రంగనాథ స్వామి కి పట్టు వస్త్రాల సమర్పణ

## శ్రీ రంగనాథ స్వామికి పట్టు వస్త్రాలనీ సమర్పించడానికి వెళుతున్న తహసిల్దార్ దంపతులు



**జూపాడు బంగ్లా మార్చి 6 పల్లె వెలుగు )** దశాబ్దాలుగా తర్తూరు తిరుణాల కర్నూలు జిల్లాలోని పేరెన్నికగన్నది అనాదిగా రెవెన్యూ వారు శ్రీ రంగనాథస్వామి పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయితి ఆ కోవలో భాగంగా జూపాడుబంగ్లా తహసిల్దార్ దంపతులు శ్రీ రంగనాథ స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించారు. రంగనాథుని ఆలయం పూజారి ఆధ్వర్యంలో పెళ్ళి కుమారుని చేసి అలంకరించి పురవీధుల గుండా స్థానిక పంచాయతీ కార్యాలయం నుంచి బాజా భజంత్రీలతో ఊరేగించారు. ఈ తిరునాల రైతు తిరుణాలగా పేరెన్నిక గన్నది. బ్రహ్మోత్సవాలు ప్రారంభమైన నేటి నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చి రంగనాథ స్వామిని మూలవిరాట్టుతో పాటు వందల సంవత్సరాలుగా పూజలందుకుంటున్న చెక్క బొమ్మను అలంకరించారు. అనంతరం గ్రామస్తులు సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్ల యాదవ్, ఆలయ చైర్మన్ నారాయణరెడ్డి, ఆత్మకూరు తహసిల్దార్ రత్న రాధిక, కొత్తపల్లి తహసిల్దార్ ఉమారాణి, శ్రీ రంగారెడ్డి, ఏవో సాయి కుమార్, రెవెన్యూ సిబ్బంది టిడిపి నాయకులు సీఎం రామ్మోహన్ రెడ్డి, రమణారెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మహానంది మండలంలో వాడవాడలా శ్రీరామనవమి వేడుకలు

## తిమ్మాపురం,అబ్బీపురం గ్రామాల్లో వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం





**మహానంది ఏప్రిల్ 06 పల్లె వెలుగు –** మహానంది మండలంలోని అన్ని గ్రామాల్లో వాడవాడలా శ్రీరామనవమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.మహానంది మండల కేంద్రం తిమ్మాపురం, అబ్బీపురం,బుక్కాపురం,పలు గ్రామాల్లో శ్రీరామనవమి పండుగ పురస్కరించుకొని శ్రీ సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహించారు.తిమ్మాపురం గ్రామంలోని రామాలయం ఆవరణలో రెంటచింతల రఘుకుమార్ శర్మ ఆధ్వర్యంలో శ్రీ సీతా రాములవారి ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి,కళ్యాణ వేదికపై కొలువుదీర్చారు.గణపతి పూజ పుణ్యాహవాచనం,కంకణ ధారణ,జీలకర్ర బెల్లం,మాంగళ్య ధారణ,ముత్యాల తలంబ్రాలు క్రతువులు వైభవంగా నిర్వహించారు.సీతమ్మ తరపున యేలికంటి పహర్లాదు,సునీత దంపతులు,కొండమాల చక్రపాణి జయలక్ష్మి దంపతులు, శ్రీరాములవారి తరపున మోడీగారి వెంకటేశ్వర్లు,లక్ష్మీదేవి దంపతులు,పులిమద్దీ విజయభాస్కర్,లక్ష్మీదేవి దంపతులు కళ్యాణం పెద్దలుగా వ్యవహరించారు.అనంతరం భక్తులకు పానకం,వడపప్పు, ప్రసాదాలు పంపిణీ చేశారు.నూతన దంపతులైన శ్రీ సీతా రాములవారికి సాయంత్రం వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పొలిమేర రెడ్డి కుటుంబ సభ్యులు,కనమర్లపూడి రామయ్య,యర్రగుంట్ల బాలయ్య,లక్ష్మీదేవి,దంపతులు,తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఉల్లి మధు,కల్లె మద్దిలేటి,లక్కాకుల చిన్న కాశయ్య,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని వీక్షించారు.







# పండగ పూట విషాదం.. కృష్ణా నదిలో స్నానానికి దిగి.. ముగ్గురు యువకులు గల్లంతు



**విజయవాడ చీఫ్ బ్యూరో ఏప్రిల్ 6 పల్లె వెలుగు** పండగ పూట క ృష? జిల్లాలో తీవ్ర విషాదం నెలకొంది. క ృష్ణా? నదిలో స్నానానికి దిగిన ముగ్గురు యువకులు గల్లంతయ్యారు. కొత్తపేట వద్ద క ృష్ణా? నదిలో స్నానానికి దిగి మోదుముడి గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు గల్లంతయ్యారు. గల్లంతయిన యువకులు మత్తి వర్ధన్ (16), , మత్తి కిరణ్ (15) , మత్తి దొరబాబు (15) గా గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు ప్రమాద స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ముగ్గురిలో ఒకరు మ ృతిచెందగా నదిలో యువకుడి మ ృతదేహం లభ్యమైంది. మరో ఇద్దరి కోసం క ృష? నదిలో గాలింపు చేపట్టారు అధికారులు. కిరణ్ మ ృతదేహం లభ్యమవటంతో పోస్టుమార్టం నిమిత్తం మ ృతదేహాన్ని అవనిగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి పోలీసులు తరలించారు. ఈ విషాద ఘటనతో మోదుమూడి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. యువకుల కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది.

# భక్తిశ్రద్ధలతో శ్రీరామ నవమి వేడుకలు

## -అలరించిన సీతారాముల కళ్యాణ మహోత్సవాలు

**కొత్తపల్లి– పల్లె వెలుగు** మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజలు శ్రీరామనవమి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఆదివారం జరుపుకొన్నారు. మండలంలోని ఎర్రమఠం, ముసలిమడుగు, శివపురం, కొక్కెరంచ, దుద్యాల, గువ్వలకుంట్ల, వీరాపురం గ్రామాలలోని ఆలయాల్లో భక్తులు భక్తితో శ్రీరామనవమి పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఎదురుపాడు గ్రామంలో రామలయంలో పురోహితులు హరిక ృష?, రాముల ఆధ్వర్యంలో, కొత్తపల్లిలోని ఆంజనేయ స్వామి దేవస్థానం, శ్రీసీతారామ లక్ష్మణ ఆలయంలో పురోహితులు లక్ష్మీనరసయ్య శర్మ సీతారాముల కళ్యాణ మహోత్సవాలు అలరించాయి. ఉత్సవమూర్తులకు గణపతిపూజ, అభిషేకాలు, కుంకుమార్చన, జీలకర్ర బెల్లం, మాంగళ్యధారణ కార్యక్రమంతో సీతారాముల కళ్యాణ మహోత్సవాలు భక్తుల సమక్షంలో కన్నుల పండుగగా జరిగాయి.



# గిరిజనులు భక్తిభావనను అలవర్చుకోవాలి

**కొత్తపల్లి– పల్లె వెలుగు :** గిరిజనులు గత జీవితాన్ని మరచిపోయి భక్తిభావనను అలవర్చుకోవాలని కర్నూలు జిల్లా రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ రామస్వామి, రిటైర్డ్ జిల్లా టీబీ నివారణాధికారి మోక్షేశ్వరుడులు అన్నారు. ఆదివారం శ్రీరామనవిమి సందర్భంగా సమరసత్తా సేవఫౌండేషన్ ఆధ్వర్యంలో భ్రమరాంభ గూడెంలోని రామాలంలో గిజనులకు చీరలు, టవల్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనులు గత జీవితాన్ని వదిలి భక్తిభావనను పెంపొందించుకోవాలన్నారు. వారిలో భక్తిభావనను పెంపోందించేందుకు శ్రీశైలం, తిరుపతి దేవస్థానాలను సందర్శించే వెసలుబాటు కల్పిస్తామన్నారు. అదేవిధంగా గిరిజనుల చిన్నారులు విద్యను అభ్యసించేందుకు తల్లిదండ్రులు చొరువ చూపాలన్నారు. విద్యతోనే అభివ ృద్ధి సాధ్యమౌతుందన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ తహసీల్దార్ రామక ృష?, టీబీ సూపర్వైజర్ మస్తానయ్య, రామాలయ కమిటీ అధ్యక్షుడు హనుమంత రెడ్డి, గిరిజనలు పాల్గొన్నారు.



# గ్రామీణ నిరుద్యోగ యువతి, యువకులకు ఉచిత శిక్షణా మరియు కచ్చితమైన ప్రైవేటు ఉద్యోగ అవకాశాలు

**పాములపాడు ఏప్రిల్ 6 పల్లె వెలుగు**–పాములపాడు లోని, సేవా భారతి (వై ఆర్ డి ఎస్) కార్యాలయం దగ్గర ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ప్రభుత్వం స్వయం ఉపాధి కొరకు ఏర్పాటుచేసిన, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగ యువతి,యువకులకు ఉచిత శిక్షణ మరియు ప్రైవేటు ఉద్యోగాల కల్పన కొరకు దరఖాస్తు చేసుకోవాలని ఇండియన్ ఆర్మీ మాజీ సైనికుడు %౿% ప్రముఖ సమాజ సేవకుడు ముడియాల.వెంకటరమణారెడ్డి కోరారు. ఈ సందరమేుగా మాజీ సైనికుడు ఎం. వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని నిరుద్యోగ యువతి,యువకులకు రాష్ట్రా నైపుణ్యాభివ ృద్ధి సంస్థ(ఎస్ ఈఈడిఏపి)వారు 19సం నుండి 30సం మధ్య వయసు కలిగి, ఇంటర్ మరియు డిగ్రి పూర్తిచేసుకుని ఉన్న నిరుద్యోగ యువతకు జిల్లా గ్రామీణాభివ ృద్ధి సంస్థ (డి ఆర్ డి ఏ), జిల్లా నీటి యాజమాన్య సంస్థ(డి డబ్ల్యూ ఎం ఏ) వారి ఆధ్వర్యంలో కేంద్ర నైపుణ్యాభివ ృద్ధి డి డి యు–జీకేవై ద్వారా 90 రోజుల పాటు ఐటి వెబ్ డెవలపర్ మరియు బ్రాడ్ బ్యాండ్ టెక్నీషియన్, కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్,కోర్సులలో ఉచితంగా హాస్టల్ సదుపాయం, భోజన వసతి, యూనిఫాం మరియు శిక్షణలో కావలసిన మెటీరియల్ ఇచ్చి, అనుభవజ్ఞులైన అధ్యాపకుల ద్వారా శిక్షణా ఇచ్చి, హైదరాబాదు, బెంగళూరు,చెన్నై, విజయవాడ, మహా నగరాల్లోని కంపెనీలలో 100% కచ్చితమైన ఉద్యోగం ప్రయివేట్ సెక్టార్ నందు కాల్పించబడును అన్నారు. ఈ శిక్షణలలో ట్రైనింగ్ తీసుకొనే యువత యొక్క తల్లిదండ్రులు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులలో 2020 నుండి 2024 ఆర్థిక సంవత్సరాల మధ్య కాలంలో 100 రోజుల పని పూర్తి చేసుకున్న వారికి శిక్షణ సమయంలో ఉన్నతి పథకం ద్వారా,ఉపాధి హామీ పథకం ద్వారా పారితోషికం ఇవ్వబడును అన్నారు. ఈ శిక్షణలో జాయిన్ అవ్వడానికి చివరి తేది 04/04/2025, శిక్షణా 05/04/2025వ తేది నుండి ప్రారంభం అవుతాయన్నారు. శిక్షణా తీసుకొనుటకు ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతి,యువకులకు క్రింద లింక్ 5 ద్వారా పేర్లు లాభాలు చేసుకోవచ్చు అన్నారు. లేదా మీ జిల్లా కేంద్రాలలో ఉన్న డిఆర్ డిఎ–టిటిడిసి స్వయం ఉపాధి కేంద్రాలకు వెళ్లి పూర్తి సమాచారం తెలుసుకోవచ్చునన్నారు. మన కర్నూలు జిల్లాకు సంబంధించి తాండ్రపాడు దగ్గర ఉన్న డిఆర్డిఏ ట్రైనింగ్ సెంటర్ ను సంప్రదించవచ్చు అన్నారు.



# 20 ఎకరాల్లో మామిడి తోట దగ్ధం.

## విద్యుత్ వైర్లు తగిలి మంటలు అంటుకోవడంతో భారీగా ఆస్తి నష్టం



**నెల్లూరు చీఫ్ బ్యూరో ఏప్రిల్ 6 పల్లె వెలుగు** నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గంవింజమూరు మండలం మోట చింతలపాలెం సమీపంలో 20 ఎకరాల మామిడి తోట దగ్ధం అయింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగి ఎండిపోయిన గడ్డిని అంటుకోవడంవలన, కొన్ని మామిడి చెట్లు అగ్నికి ఆహుతి అయ్యి, సుమారుగా ఏడు లక్షల నష్టం వాటిల్లందని మామిడి తోట యజమాని దొర్సానమ్మ తెలియజేశారు. ఈ మామిడి తోటను లీజుకు తీసుకొని సాగు చేస్తున్నామని, సుమారుగా 10 లక్షల మేర పెట్టుబడి పెట్టి ఉన్నామని పంట చేతికి వచ్చే సమయంలో ఇలా జరగడం ఉన్న తీవ్ర నష్టం సంభవించిందని ఆమె లబోదిబో అంటున్నారు. ప్రభుత్వమే మమ్మల్ని ఆదుకోవాలని వారు వేడుకుంటున్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదినోత్సవాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలి



జవహర్ నాయక్:- రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గిరిజన ఉపాధ్యాయ సంఘం

**ఆత్మకూరు ఏప్రిల్06 పల్లె వెలుగు** ప్రపంచ మేధావి, అందరివాడు, ధర్మశాస్త్ర పండితుడు,భారత రాజ్యాంగ నిర్మాత,భారత రత్న,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి జన్మది నోత్స వాన్ని ప్రభుత్వమే అధికా రికంగా నిర్వహించాలని గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జవహర్ నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం నాడు మీడియాతో ఆయన మాట్లాడుతూ14వ సంతానముగా జన్మించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు చిన్నతనం నుంచి అనేక అవమానాలు ఎదుర్కొని,క ృషి,పట్టుదలతో చదివి,36 డిగ్రీలు పూర్తిచేసి,ప్రపంచ మేధావిగా పేరు పొందారని,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు 60 దేశాలు తిరిగి,రెండు సంవత్సరాల,11 నెలల,18 రోజులు కష్టపడి భారత రాజ్యాంగం ను రాయడం జరిగిందన్నారు. భారతీయులకు ఓటు హక్కు కల్పించారని,ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్లు,మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు,ఉద్యోగ కార్మికులకు 8 గంటల పనిని కల్పించారని,స్వతంత్ర భారత దేశానికి తొలి న్యాయ శాఖ మంత్రిగా పనిచేసి సేవలు అందించారు. అలాంటి గొప్ప వ్యక్తి జయంతి( ఏప్రిల్..14)ని మన రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించటం హర్షించదగ్గ విషయం అని,అయితే ప్రభుత్వమే అధికారికంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి( ఏప్రిల్..14 ) నిర్వహించాలని,అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని నిర్వహించాలని,ప్రతి అధికారి జయంతి ఉత్సవాల్లో పాల్గొనాలని ఆయన కోరారు.

# కమనీయం శ్రీ సీతా రాములు కళ్యాణం



**నందవరం పల్లె వెలుగు ఏప్రిల్ 6** శ్రీ సీతారాముల కల్యాణం కమనీయం గా జరిగింది. ఆదివారం శ్రీరామనవమిని పురస్కరించుకుని ఆలయ అర్చకులు అధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చనాలా నడుమ శ్రీ ఆంజనేయ స్వామికి, ఉత్సవ మూర్థులు సీతారామ సహిత లక్ష్మణ స్వామి వారికీ పాలు, పెరుగు, తేనె,కొబ్బరినీరు వంటి వివిధ పళ్ళ రసాలు ద్రవ్యాలతో విశేష పంచామ ృతాభిషేకం నిర్వహించి కర్పూర హారతులు ఇచ్చారు. అనంతరం ఆలయ ఆవరణలో పాంచరాత్ర ఆగమం ప్రకారం అభిజిత్ లగ్నం లో ఆయా గ్రామాల్లో ముగతి రామలక్ష్మణుల ఆలయం నందు శ్రీ బెల్డెన్ స్వామి ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం కమనీయం గా నిర్వహించారు. ముందుగా విశ్వక్ సేనా పూజ, పుణ్యాహవచనం, గణపతి పూజ, కంకణ ధారణ, మాంగళ్య ధారణ చేశారు. అనంతరం మంగళ వాయిద్యాలు,భాజా భజంత్రీలు నడుమ శ్రీ సీతారాముల ఉత్సవ విగ్రహాలను తిరుచ్చిపైన వేంచింప జేసి గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విరుపాక్షి రెడ్డి, గ్రామ పెద్దలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

# ఫోటో షాప్ ప్రారంభోత్సవం చేసిన మన్నే గౌతమ్ కుమార్ రెడ్డి



**పల్లె వెలుగు ఏప్రిల్ 06** డోన్ పట్టణం, కొత్తపేటలో లాల్ ఆహ్వానం మేరకు లాల్ వెడ్డింగ్ ఫోటో షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలుగుదేశం యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ కుమార్ రెడ్డి.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

# రేపు సోమవారం 7న జనాల సమస్య ల పై అర్జీలు స్వీకరిస్తాం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్




**అనంతపురం ఏప్రిల్ 7 పల్లె వెలుగు** అనంతపురం కలెక్టర్ గారి కార్యాలయంలో ఈనెల 7న అంటే రేపు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఆదివారం తెలిపారు. ప్రజా సమస్యలపై ఉదయం 9 గంటల నుంచి ఒంటిగంట వరకు వినతి పత్రాలను స్వీకరిస్తామని పత్రిక ముఖం గా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొంటారని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# టోల్ ప్లాజాల దగ్గర 'ఫేస్ వాష్ అండ్ గో '




**అనంతపురం జిల్లా ఏప్రిల్ 6 పల్లె వెలుగు** 'నజర్ హటి దురెటన ఘటి' ఇది ఒక హిందీ సామెత దీని అర్థం దృష్టి మల్లింది,ప్రమాదం జరిగింది. ఇది ఎక్కువ గా బస్సు, కార్ డ్రైవింగ్ చేసే మొదలైన డ్రైవర్ లకు వర్తిస్తుంది. డ్రైవర్లు చేసే చిన్న పాటి నిర్లక్ష్యం భారీ మూల్యం చెల్లించాలిసి ఉన్నటుంది అది ప్రాణమే కావచ్చు. ఏదైనా కావచ్చు. ఈ ప్రమాదాలు ముఖంగా రాత్రి సమయం లో, తెల్లవారుజామున జరుగుతాయి. కావున అనంతపురం జిల్లా యస్. పీ. జగదీష్ ఆదేశాల మేరకు పోలీసులు జిల్లా వ్యాప్తం గా తెల్లవారుజామున జరిగే రోడ్ ప్రమాదాలు నియాంత్రించాలనే సంకల్పం తో జిల్లా లోని జాతీయ రహదారుల పై 'ఫేస్ వాష్ అండ్ గో 'కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పోలీసులు పలు టోల్ ప్లాజా ల వద్ద కార్లు, లారీలు, బస్సు, ఆటో తదితర వాహనాల డ్రైవర్లు కు నీళ్ల లతో ముఖ్యం గా కడిగించి పంపారు.

# అకాల వర్షం నేలకొరిగిన మామిడి తోట






**ఆత్మకూరు ఏప్రిల్06 పల్లె వెలుగు** ఆత్మకూరు మండల పరిధిలో సాయంత్రం కురిసిన అకాల గాలి వర్షానికి కురుకుంద గ్రామ సమీపంలోని మామిడి తోటలో భారీగా మామిడి కాయలు రాలిపడడంతో పాటు పలు మామిడి చెట్లు నేలకొరిగాయి మామిడికాయలు కోతకు వచ్చిన సమయంలో నేల రాలడంతో తోట యజమాని ఆవేదన వ్యక్తం వ్యక్తం చేస్తున్నాడు తనను ప్రభుత్వమే ఆదుకోవాలని రైతు మహాబతుల్లా అధికారులను వేడుకుంటున్నాడు

# రేపు కడపకు మంత్రులు రాక టీడీపీ మహానాడు స్థల పరిశీలనకు పర్యటన..

**కడప చీఫ్ బ్యూరో ఏప్రిల్ 6 పల్లె వెలుగు** టీడీపీ మహానాడు స్థల పరిశీలనలో భాగంగా కడపకు సోమవారం పలువురు మంత్రులు, నేతలు రానున్నారు. కడపలో రానున్న మేలో తెదేపా మహానాడు కార్యక్రమం నిర్వహించనుంది. ఈ నేపథ్యంలో స్థల పరిశీలనకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, జిల్లా ఇన్చార్జ్ మంత్రి సవిత, మంత్రులు పయ్యావుల కేశవ్, బీసీ జనార్దన్ రెడ్డి, రాంప్రసాద్ రెడ్డి రానున్నట్లు పార్టీ నేతలకు సమాచారం అందింది. రెండు, మూడు ప్రాంతాల్లో స్థలాలను పరిశీలించి పార్టీ అధిష్టానానికి నివేదించనున్నారు. అనంతరం తుది నిర?యం జరగనుంది. కార్యక్రమంలో భాగంగా మంత్రులు ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్షించనున్నారు. ఈ నెల 11న జరిగే సీతారాముల కల్యాణోత్సవానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దంపతులు పట్టువస్త్రాల సమర్పణ సన్నాహాలపై అధికారులతో చర్చించనున్నారు.

# వదువరులను ఆశీర్వదించిన నియోజకవర్గ ఇన్చార్జి ఎస్ ఎల్ ఈరలక్కప్ప



**అమరాపురంపల్లె వెలుగు ఏప్రిల్ 06:** మండల కేంద్రమైన ఆరోనపల్లి గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పుట్టమ్మ కరియప్ప ల కుమార్తె లక్ష్మి, కరా?టక రాష్ట్రం పావగడ తాలూకా కొత్తూరు గ్రామానికి చెందిన నాగమ్మ కరియప్ప కుమారుడు మహేష్ కుమార్ అనే వరుడు విరి వివాహం అమరాపురం మండలం ఆరోనపల్లి గ్రామం వధువు స్వగ ృహం నందు వివాహం జరిగినది. ఈ వివాహ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మడకశిర నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త శ్రీ ఎస్ ఎల్ ఈరలక్కప్ప మరియు వైకాపా సీనియర్ నాయకుడు, అమరాపురం మేజర్ పంచాయతీ సర్పంచ్ వాగేష్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం వారికి పూలమాలలు వేసి శాలువాతో సత్కరించారు. కుటుంబ సభ్యులు వివాహ మహొూత్సవానికి హాజరైన ప్రతి ఒక్కరికి క ృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఈరలక్కప్ప స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులతో సమావేశమై పార్టీ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్థాయిలో అందరూ కలసికట్టుగా పార్టీని బలోపేతానికి క ృషి చేయవలసిందిగా నాయకులకు సూచించారు.పార్టీ నాయకులకు ఏ కష్టం వచ్చినా అండగా వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉంటుందని, కష్టపడి పనిచేసిన నాయకులకు భవిష్యత్తులో మంచి గుర్తింపు దక్కుందని ఆయన నాయకులకు సూచించారు. అదేవిధంగా మన పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి రాబోయే ఎన్నికలలో ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని ఎవరు అధైర్యపడకుండా ధైర్యంగా ఉండాలని పార్టీ నాయకులకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో, స్థానిక సర్పంచ్ భాగ్యమ్మ నరసింహమూర్తి, నారాయణప్ప, పాండప్ప, పాత్రికేయుడు ఉప్పారపల్లి సిద్దేశ్ తదితర వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# కెంకెర సిద్దేశ్వర కుమారుని పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న పాత్రికేయులు

**అమరాపురం పల్లె వెలుగు ఏప్రిల్ 06**: మండల పరిధిలోని కెంకెర గ్రామంలో పల్లె వెలుగు దినపత్రిక పాత్రికేయుడు సిద్దేశ్వర కుమారుడు గగన్ దీప్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శివరం ఈశ్వరప్ప మరియు తోటి పాత్రికేయులు ఈనాడు హనుమంతరాయప్ప, వార్త శివాచారి, అక్షయ న్యూస్ మల్లికార్జున్ గౌడ్, భూమి సిద్దేశ్వరప్ప, ఆంధ్రజ్యోతి చంద్రప్ప, విశాలాంధ్ర విద్యాసాగర్, ప్రభ జగన్నాథ్ హాజరై చిరంజీవి గగన్ దీప్ ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రతి పాత్రికేయునికి మరియు బంధుమిత్రులకు, స్నేహితులకు పాత్రికేయుడు సిద్దేశ్వర కుటుంబం తరపున ప్రత్యేక క ృతజ్ఞతలు తెలియజేశారు.



# ఏప్రిల్ 7వ తేదీన (సోమవారం) జిల్లా కలెక్టరేట్ నందు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరణ.

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం: చీఫ్ బ్యూరో ఏప్రిల్ 6, పల్లె వెలుగు** ఏప్రిల్ నెల 7వ తేదీన సోమవారం భీమవరం కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరం నందు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం యధావిధిగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. డివిజన్, మండల స్థాయిలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో డివిజన్, మండల స్థాయి అధికారులు అందరూ విధిగా హాజరుకావాలని తెలిపారు.

# మహానంది పుణ్యక్షేత్రంలో నేత్ర శోభితంగా శ్రీ సీతారాముల కళ్యాణం







## ముత్యాల తలంబ్రాల్లో మురిసిపోయిన శ్రీ సీతా రాములువారు

**మహానంది,ఏప్రిల్ 06 పల్లె వెలుగు ):-** మహానంది పుణ్యక్షేత్రంలో శ్రీ సీతారాముల కళ్యాణాన్ని నేత్ర శోభితంగా నిర్వహించారు.శ్రీరామనవమి పండుగ పురస్కరించుకొని ఆలయ ఈవో ఎన్.శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.క్షేత్రంలో వెలిసిన శ్రీ సీతా లక్ష్మణ హనుమత్సమేత కోదండరాముల స్వామివారి మూలమూర్తులకు అభిషేకం,ప్రత్యేక అలంకారాలు,విశేష పూజలు నిర్వహించారు.అనంతరం శ్రీ సీతారాముల ఉత్సవ మూర్తులను ఊరేగింపుగా కళ్యాణ మండపంలోకి చేర్చారు.అక్కడ వేదపండితులు,అర్చకులు ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో ఉత్సవ మూర్తులను ఆశీనులు గావించారు.అనంతరం అభిజిత్ లగ్నంలో అర్చకులు,వేద పండితుల వేద మంత్రోచ్చారణ మధ్య సీతారాముల కళ్యాణం కమనీయంగా సాగింది.ముత్యాల తలంబ్రాలతో నూతన దంపతులు మురిసిపోయారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.సాయంత్రం హనుమద్వాహనంపై శ్రీ సీతాలక్ష్మణ సమేత కోదండరామ స్వామివారి గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్వామివారి కళ్యాణానికి నంద్యాల జిల్లా జడ్జి పి.వాసు,తనుజా దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ దాతలు అవ్వారు గౌరినాథ్,సరస్వతి దంపతులు,టెంపుల్ ఇన్స్పెక్టర్లు సుబ్బారెడ్డి,నాగ మల్లయ్య,దేవస్థానం అధికారులు,సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





# అత్యంత వేడుకగా శ్రీరామ నవమి వేడుకలు





**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 06 .పల్లె వెలుగు** తిరుమల తిరుపతి దేవస్థానము నుండి ఆర్థిక సహకారంతో ఎస్సీ, ఎస్టీ మత్స్యకారుల ప్రాంతాలలో నిర్మాణమైన శ్రీ రామాలయం మరియు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానాలలో ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా 312 దేవస్థానాలలో శ్రీరామ నవమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా నాలుగు కేంద్రాలలో శ్రీరామనవమి వేడుకలు నిర్వహించినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. ఈ సందరరేగా తిరుమల నుండి వచ్చిన రక్షాకంకణాలు, గోవింద నామాలు కార్డులు, కుంకుమ ప్రసాదంతోపాటు వడపప్పు, పానకం, భజన, అలంకరణ తదితరాలకోసం దేవస్థానం నుండి 3000-00 రూపాయలు అందించారు. కొత్తపల్లి గ్రామం మరియు మండలం, శ్రీభ్రమరాంబ చెంచుగూడెంలోని శ్రీ రామాలయం, కొలిమిగుండ్ల మండలం, నందిపాడు గ్రామంలోని శ్రీరామాలయం, కొలిమిగుండ్ల మండలం, బెలుం సింగవరం గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం, ఆళ్లగడ్డ మండలం, బత్తలూరు గ్రామంలోని శ్రీ కోదండ రామాలయలలో ఈ వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కర్నూలు జిల్లా విశ్రాంత జాయింట్ కలెక్టర్ రామస్వామి, జిల్లా విశ్రాంత వైద్య అధికారి డాక్టర్ పూజారి మోక్షేశ్వరుడు, ఆత్మకూరు తహసిల్దారు రామక ృష?, కొత్తపల్లి శ్రీ రామాలయం కమిటీ అధ్యక్షులు యం.హనుమంత రెడ్డి, అర్చకులు ఆర్తి మూగన్న, పెద్ద సంఖ్యలో చెంచులు, ఆయా ఆలయాల అర్చకులు కె.శ్రీనివాసులు, వై. ప్రతాప్, పి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

**చెంచుగూడెంలో దుస్తులు పంపిణీ** కొత్తపల్లి చెంచుగూడెం లోని శ్రీ రామాలయం కేంద్రంగా జరిగిన శ్రీరామనవమి వేడుకల్లో డాక్టర్ మోక్తేశ్వరుడు జాయింట్ కలెక్టర్ రామస్వామి, ఆత్మకూరు తహసిల్దార్ రామక ృష? 63 మందికి చీరెలు, 50 మందికి టవర్లు అందించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ శ్రీరామచంద్రుడు సర్వ మానవాళికి ఆదర్శమార్గాన్ని చూపిన మహితాత్ముడని, వారి మార్గం సర్వకాలాలకు మార్గదర్శమని కొనియాడారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఇటువంటి కార్యక్రమాలు చేయడం ఎంతో ముధావహమని కొనియాడారు.

## రాష్ట్ర మంత్రులతో కలసి జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ ఒంటిమిట్ట లో పర్యటన




**కడప చీఫ్ బ్యూరో ఏప్రిల్ 6 పల్లె వెలుగు** రేపు సోమవారంఉదయం 10.00 గంటలకు ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పై రాష్ట్ర మంత్రులు, జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి టిటిడి అధికారులు, జిల్లా అధికారులతో కలసి పర్యటిస్తారు. అనంతరం టిటిడి పరుపాలన సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించనున్నారు. కావున మీడియా ప్రతినిధులు సదరు సమావేశానికి హాజరై విస్తృత కవరేజ్ చేయవలసిందిగా కోరడమైనద

## ఎట్టకేలకు చిక్కిన చిరుత.

**తిరుపతి చీఫ్ బ్యూరో ఏప్రిల్ 6పల్లె వెలుగు** ఎస్వీ యూనివర్సిటీ, వేదిక్ యూనివర్సిటీలలో గత కొంతకాలంగా తిరుగుతున్న చిరుత. ఆదివారం ఫారెస్ట్ అధికారులుఏర్పాటు చేసిన బోనులో పట్టుబడింది. ఎస్ వి యూనివర్సిటీ, వేదిక్ యూనివర్సిటీ విద్యార్థులకు, సిబ్బంది కి కొంత ఊరట. చిరుత ను జూ డాక్టర్ అరుణ్ సహాయం తో ఫారెస్ట్ సిబ్బంది అటవీ ప్రాంతం లోకి తరలింపు. చిట్వేల్ మండలం బాలాయపల్లి అటవీ ప్రాంతంలో చిరుతను వదిలివేత.



## ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మహానంది, ఏప్రిల్ 06 పల్లె వెలుగు:-** మహానంది మండలం గాజులపల్లి గ్రామంలో 45వ భారతీయ జనతా పార్టీ ఆవిరావే దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఆదివారం బీజేపీ నాయకులు,జిల్లా కార్యవర్గ సభ్యులు పడకండ్ల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బీజేపీ జెండాను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ప్రధాని నరేంద్రమోదీ చేస్తున్న సబ్కా సాత్ సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్ మంత్రాన్ని సాకారం చేసేందుకు పార్టీ క ృషి చేస్తుందన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి అభివ ృద్ధి పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ప్రతీ కార్యకర్త క్షేత్రస్థాయిలో గ్రామాలకు వెళ్లి బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న అభివ ృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.ప్రతీ గ్రామంలో కార్యకర్తల సంఖ్యను పెంచి పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు. బిజెపి సీనియర్ నాయకులు నిమ్మకాయల సుధాకర్ మాట్లాడుతూ..దేశ శ్రేయస్సు కోసం స్థాపించిన పార్టీ బిజెపి పార్టీ అని, ఎందరో త్యాగజనుల పోరాట ఫలితమే బిజెపి అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, బ్రహ్మయ్య,కే ఈ.కిరణ్ కుమార్ గౌడ్,నాగరాజు,దస్తగిరి రెడ్డి, శ్రీనివాసులు, సుబ్బయ్య,బాలక ృష?,సుబ్బారెడ్డి, సత్యనారాయణ ఆచారి, ఎమ్మార్పీఎస్ నాయకులు నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

## గుండుమల జన్మదిన వేడుకలు విజయవంతం చేయండి: మండల కన్వీనర్ గణేష్



**అమరాపురం పల్లె వెలుగు ఏప్రిల్ 06:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మడకశిర నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి జన్మదిన వేడుకలకు మండలంలోని తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీ కుటుంబ సభ్యులకు మరియు జి టి ఎస్ అభిమానులందరూ నేడు పుట్టినరోజు సందరరేగా సోమవారం 7-04-2025 ఉదయం 8 గంటలకు అమరాపురం లో చౌళమాంబదేవి దేవాలయంలో పూజ కార్యక్రమం అలాగే 9 గంటలకు మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు కేక్ కటింగ్ ఉంటుందని, మండలంలో ఉన్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ముఖ్య నాయకులు, ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, జడ్పిటిసి, మాజీ జడ్పిటిసిలు, సర్పంచులు, మాజీ సర్పంచులు, మండల్ తెలుగుదేశం పార్టీ కమిటీ సభ్యులు, జన్మభూమి కమిటీ సభ్యులు, బూత్ క్లస్టర్ యూనిట్ ఇన్చార్జిలు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డ్ మెంబర్స్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, ఆయకట్టు అధ్యక్షులు, డైరెక్టర్లు, పార్టీ అనుబంధ నాయకులు, కార్యకర్తలు మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు మరియు ఎన్టీఆర్ అభిమానులు మరియు జి టి ఎస్ అభిమానులు అందరూ రావాలని మండల కన్వీనర్ గణేష్ పిలుపునిచ్చారు.

## అగ్ని ప్రమాద బాధితులకు సహాయం టీడీపీ నాయకురాలు శశికళ కొండారెడ్డి




**మహానంది,ఏప్రిల్ 06 పల్లె వెలుగు :-** మహానంది మండలం గాజులపల్లి గ్రామ పరిధిలోని ఆంజనేయపురంలో గత నాలుగు రోజుల క్రితం జరిగిన షార్ట్ సర్క్యూట్ అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయి నిరాశ్రయులైన బాధిత కుటుంబానికి టీడీపీ నాయకురాలు శశికళ కొండారెడ్డి తనవంతుగా మౌలాలి కుటుంబానికినిత్యావసర సరుకులు,దుస్తులు, వంట పాత్రలు,3000 రూపాయలు నగదు బాధిత దంపతులకు అందజేశారు.ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ షార్ట్ సర్క్యూట్ వల్ల సర్వం కోల్పోయిన బాధిత కుటుంబానికి ఎల్లప్పుడూ తోడుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ,అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబాన్ని ఆదుకున్న రెడ్ క్రాస్



**మహానంది. ఏప్రిల్ 06 . పల్లె వెలుగు ):**మహానంది మండలం గాజుల పల్లె గ్రామం పరిధిలోని ఆంజనేయపురం అనే గ్రామంలో గురువారం రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో మౌలాలి జయమ్మ కొట్టము అగ్నికి కాళీ బూడిద అయినది ఆ సమయమున వారి ఇంటి నుండి ఏ వస్తువు బయట తీసుకొని రాలేకపోయారు వీరికి నంద్యాల జిల్లా కలెక్టర్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులురాజకుమారి గనియ ఐఏఎస్ ఆదేశాల మేరకు నంద్యాల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ దస్తగిరి పర్ల సహాయ సహకారాలతో మహానంది మండల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు మరియు మండల తహసీల్దారు అయినా పి. రమాదేవి నిర్వహణలో బాధితులకు వంట సామాను టిక్కీ బియ్యము ఇంటిలోకి అవసరమైన వంట సరుకులు కొట్టం మీద కప్పుకునే తారుపాలు పట్టా అందజేసిరి. ఈ కార్యక్రమంలో మండల చైర్మన్ అమర్నాథ్ మరియు సభ్యులు స్వాములు, కమలాకర్ నాయుడు, మద్దిలేటి స్వామి, ఆంజనేయులు, మదన శేఖర్ పాల్గొన్నారు.

## శ్రీరామనవమి సందరరేగా పానకం , వడపప్పు పంపిణీ..



**పల్లె వెలుగు వెలుగోడు:** పట్టణంలోని స్థానిక పొట్టి శ్రీరాములు సెంటర్ నందు శ్రీ వాసవి కాంప్లెక్స్ యూత్ మరియు ఆర్యవైశ్య సంఘం నాయకులు బల్లాని వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో శ్రీరామనవమి పండుగ సందరరేగా ఏర్పాటుచేసిన పానకం , వడపప్పు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి మండల అధ్యక్షులు అన్నారపు శేషి రెడ్డి హాజరై పంపిణీ చేయడం జరిగింది .ఈ సందరరేగా శేషి రెడ్డి మాట్లాడుతూ అందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం భక్తాదులకు పానకం , వడపప్పు పంపిణీ చేయడం జరిగింది.



# అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణోత్సవం





## బనగానపల్లెలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి దంపతుల చేతుల మీదుగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుక కళ్యాణం మహోత్సవానికి హాజరైన కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా, జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా

**బనగానపల్లె ఏప్రిల్ 6 పల్లె వెలుగు** శ్రీరామనవమి పండగ సందర్భంగా బనగానపల్లె పట్టణంలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి దంపతులు ఈ కళ్యాణోత్సవాన్ని వైభవంగా జరిపించారు ఈ కళ్యాణోత్సవ కార్యక్రమానికి అశేషభక్తజనం హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ సకల గుణాభి రాముడు.. పిత ృ వాక్య పరిపాలకుడు.. ఏకపత్ని వ్రతుడు.. కష్టాలకు ఎదురు ఎదురొడ్డి నిలిచిన అయోధ్య నేలిన శ్రీరామచంద్రుడు.. అని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. ఎన్ని యుగాలు గడిచినా శ్రీరాముడి జీవితం సర్వదా ఆదర్శప్రాయం.. ఒకే మాట.. ఒకే బాణం.. ఒకే సహధర్మచారిని.. ఇదే రాముని విధానం.. అందరికీ ఆచరణీయమని మంత్రి పేర్కొన్నారు.. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు.. శ్రీరామ నవమి సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి – బీసీ ఇందిర రెడ్డి దంపతులు మరియు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో, బనగానపల్లె శ్రీ ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలోఆదివారం నాడు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవము వేలాది మంది భక్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా, కనుల విందుగా జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా, ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా తదితర అధికారులతో పాటు భక్తజనం పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ మహోత్సవానికి బనగానపల్లి వ్యాప్తంగా భారీ ఎత్తున జన సందోహం తరలివచ్చి శ్రీ సీతారాముల కళ్యాణం తిలకించి.. భక్తిశ్రద్ధలతో తీర్థ ప్రసాదములు స్వీకరించడం జరిగింది. కళ్యాణోత్సవం అనంతరం మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది





# కన్న ఊరు, ఉన్న ఊరు రెండు ఊర్లు మాకు ప్రేమనే: డాక్టర్ సి గంగన్న







**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 6 పల్లె వెలుగు** అందరూ బాగుండాలి అందులో మనం ఉండాలి అని కోరుకునే నేను అంటే ఆళ్లగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ను డాక్టర్ సి గంగన్న శ్రీరామ నవమి పండగను పురస్కరించుకొని కుటుంబంతో సహా కన్న ఊరికి వెళ్ళాము గ్రామానికి చేరుకోగానే చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుకొచ్చాయి పత్తికొండ నియోజకవర్గం తుగ్గలి మండలం, గుడిశగుప్పరాళ్ళ గ్రామంలో, శ్రీరామ కళ్యాణోత్సవం సందర్భంగా, సొంతూరు కెళ్ళి దారి వెంట వెళుతూ ఉంటే బాగున్నావా చిన్నోడా బాగున్నావా గంగన్న పెద్దలు మామయ్య, సార్ అని పిల్లలు బంధువులు పలకరిస్తూ ఉంటే ఆనందంతో ఉప్పొంగిపోయాను, ఇంటికెళ్లి అందరిని పలకరించి శ్రీరామ పండగ ప్రతి సంవత్సరం తను పుట్టి పెరిగిన గ్రామంలో చిన్న చిరు సహాయం చేయాలని తలంపుతో నిరుపేదలైన వయసు మళ్ళిన వారికీ 45 మందికి చీరలు, పెద్దలులకు టవళ్ళు, మజ్జిగ మరియు అరటి పండ్లు అందించాను వారి కళ్ళల్లో ఉన్న ఆనంద భాష్పాలతో ప్రేమతో దీవించారు ఈ సందర్భంగా డాక్టర్ . గంగన్న మాట్లాడుతూ,2014 నుండి ప్రతి సంవత్సరం మా ఊరు వెళ్ళి అన్నదానం చేసి, అక్కడ ఉన్న వారితో కలసి వారితో సంతోషం పంచుకొని తిరుగు ప్రయాణమైతాము ఉన్న ఊరు,కన్న తల్లి నీ మరిచి పోకూడదు" అని పెద్దలు చెప్పేవారు. మా ఊరు ప్రజలు అంటే మాకు చాలా ప్రేమ సంతోషం. గ్రామంలోని ప్రజలను బంధు వర్గాలను విడిచి రావాలంటే ఒకపక్క మనసులో బాధ, మరో ప్రక్క ఉద్యోగ ధర్మం అక్కడ ఉన్న ఇక్కడ ఉన్న మీ అందరి దీవెనలే మాకు శ్రీరామరక్ష అని మనసులో అనుకుంటూ మా కుటుంబం సహా తిరుగు ప్రయాణం అయ్యాను ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీరాముని జీవితం అందరికీ ఆదర్శం

## శ్రీరామనవమి వేడుకల్లో నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి ఊరువాడ వైభవంగా శ్రీరామనవమి వేడుకలు



**జూపాడుబంగ్లా మార్చి 6 పల్లె వెలుగు** శ్రీరాముడి జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమని నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మండ్ర శివానందరెడ్డి అన్నారు. జూపాడుబంగ్లా మండల పరిధిలోని తుడిచెర్ల గ్రామంలో రాములవారి దేవాలయం నందు సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్రా శివానందరెడ్డి, మార్కెట్ యాడ్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడు శ్రీరాముని ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు. శ్రీరాముడు సత్యానికి, న్యాయానికి, మంచి నీతి జీవనానికి నిలువెత్తు ప్రతిరూపం. భారతీయ సంస్క ృతిలో శ్రీరాముడి జీవితం ఒక గొప్ప మార్గదర్శకం. శాంతి, సహనం విశ్వాసం, కష్టనష్టాలను అధిగమించే విలువలను శ్రీరాముని జీవితం మనకు నేర్పుతుంది. అందుకే శ్రీరాముడు అందరివాడు, ఆదర్శ పురుషుడు సీతారాములే ఈ లోకానికి ఆదర్శమూర్తులు. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ మంచి ఆలోచనలతో మంచి పనులు చేయాలి. తోటి వారికి సాయం చేసే గుణాన్ని అలవర్చుకోవాలి. ఈ కార్యక్రమంలో తుడిచెర్ల గ్రామ సర్పంచ్ బాలమదిలేటి, నల్లబోతుల రాముడు దేవస్థానం చైర్మన్ వెంకటరమణ శెట్టి బొంతుల పద్మనాభయ్య అండ్ బ్రదర్స్ నందికొట్కూరు రూలర్ సిఐ టి సుబ్రమణ్యం జూపాడు బంగ్లా ఎస్సై లక్ష్మీనారాయణ గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పలు ఆలయాల్లో ఘనంగా రాములోరి కళ్యాణం



**రుద్రవరం ప్రతినిధి ఏప్రిల్ 06 పల్లె వెలుగు** రుద్రవరం మండల కేంద్రంలో ఆదివారం శ్రీరామనవమి సందరేగా అమ్మవారి శాల సమీపంలో గల శ్రీ పట్టాభి సీతారామస్వామి దేవస్థానం (చోళవేటి వారి దేవస్థానం) నందు సీతా రాములవారి కళ్యాణము అర్చకులు శేషఫణి శర్మ, విశ్వనాథ శర్మ ల ఆధ్వర్యంలో అంగరంగ వైభంగా స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. అలాగే బెస్త కాలనీలో గల రామాలయంలో అర్చకులు వారణాశి గోపి శర్మ, శివ స్వాముల ఆధ్వర్యంలో కళ్యాణం నిర్వహించారు. కళ్యాణం అనంతరం భక్తులకు శ్రీరామ నవమి విశిష్టత తెలియజేసి అనంతరం తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమాల్లో రుద్రవరం గ్రామ మరియు పరిసర ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఈదురుగాలి ధాటికి నేల కొరిగిన పంట పొలాలు..



**పల్లె వెలుగు వెలుగోడు:** ఆదివారం సాయంత్రం పెద్ద ఎత్తున గాలులు వీచి బీభత్సం స ృష్టించాయి వాతావరణం ఒక్కసారిగా మారిపోయి బలమైన గాలులు వీచాయి దీంతో చేతికొచ్చిన పంట పొలాలు నెలకొరిగాయి రైతులు తీవ్రంగా నష్టపోతామని తమను ఆదుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు

## కె ఎస్ ఎస్ ప్రక్రియను మూడు రోజుల్లో పూర్తి చేయాలి ఎమ్మెల్యే భూమా దంపతులు



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 6 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ నియోజకవర్గటిడిపి నాయకులకు భూమా అభిమానులకు తెలియజేయడం ఏమనగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ భార్గవ్ రామ్ ఆదేశాల మేరకు కె ఎస్ ఎస్ ప్రక్రియను భూత్ ఇంచార్జ్ లు క్లస్టర్లు. యూనిట్ ఇన్చార్జ్ ల ద్వారా నాయకులందరూ మూడు రోజుల్లో పూర్తిచేయాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ భార్గవ్ రామ్ తెలిపారు కె ఎస్ ఎస్ పూర్తిచేసే విధానాన్ని ఏ నాయకుడు ఎలా చేసాడు అనేది ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ భార్గవ్ రామ్ కచ్చితంగా పరిగణలోకి తీసుకుంటారని తెలిపారు

## కేసు నమోదు చేసిన ఎస్ఐ ఎం కేశవ్



**నందవరం పల్లె వెలుగు ఏప్రిల్ 6** నందవరం మండలంలో ముగతి లో ఎమ్మిగనూరు సంతకు నడిపించుటకు మంత్రాలయం వైపు నుండి సంతకు 5 మంది కలిసి గొర్రెల మంద(120) ను తీసుకొని ఎమ్మిగనూరు టౌన్ కు సంతకు నడిపించుకుంటు వస్తుండగా ముగతి గ్రామ సమీపములో కి రాగా ఉదయం సుమారు 04.00 గంటల సమయములో వెనుక వైపు నుండి లారీ వచ్చి తగిలించి ఆపకుండా వెళ్లగా, కురువ లింగప్ప చనిపోగా, గొల్ల నరసప్ప, బోయ నరసప్ప శ్రీనివాసులు లకు గాయాలు అయినాయని ఈ ప్రమాదంలో 3 గొర్రెలు చనిపోయాయని, 20 గొర్రెలు కుంటుపడినాయని పిర్యాది మరియు బాధితుడు అయిన శ్రీనివాసులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై కేశవ్ తెలిపారు



# నేత్రపర్వంగా సీతారాముని కళ్యాణ వేడుక.

## కోదండ రామాలయంలో కల్యాణ వేడుకల్లో ఎమ్మెల్యే కృష?ప్రసాదు శిరీష దంపతులు







**ఎన్టీఆర్ జిల్లా (విజయవాడ,) చీఫ్ బ్యూరో ఏప్రిల్ 6 పల్లె వెలుగు** ఇబ్రహీంపట్నం మండలంలోని కాచవరం వేంచేసియున్న శ్రీ కోదండ సీతారామస్వామి వారి దేవాలయంలో శ్రీరామనవమి వేడుక లను ఆదివారం నేత్రపర్వంగా నిర్వహిం చారు. సీతారాముని వారి కళ్యాణ మహో త్సవాన్ని కన్నుల పండువగా జరుపుకు న్నారు. ఈ వేడుకల్లో మైలవరం శాసనస భ్యులు వసంత వెంకట క ృష?ప్రసాదు ఆయన సతీమణి శిరీష పాల్గొన్నారు. వారి రువురు దేవతా మూర్తులను దర్శించు కున్నారు. వేదపండితుల శాస్త్రోక్త మంత్రో ఛ్ఛారణల మధ్య సీతారాముల వారి కల్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆల య సంప్రదాయం ప్రకారం శాసన సభ్యులు క ృష?ప్రసాదు దంపతులను దేవాలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ప్రజలం దరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతో షాలతో, శాంతి సౌభాగ్యలతో సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే క ృష?ప్రసాదు ఆకాంక్షించారు. ఈ కల్యాణ వేడుకల్లో భక్తులు, పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో శ్రీ రామ నవమి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి.

**అనంతపురం జిల్లా హెడ్ క్వార్టర్ ఏప్రిల్ 6 పల్లె వెలుగు (పండగ వెలుగు )** ఎంత పోలీసులైతే మాత్రం పండగలు.. పబ్బాలండవా? ఒకవైపు స్వామి కార్యం, మరో వైపు సౌకార్యం. రెండు అవసరమే! అనంతపురం జిల్లా పోలీస్ హెడ్ కోటర్స్ లోని శ్రీ కోదండ రామాలయంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా ఎస్పీ జగదీష్ హాజరయ్యారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి మొక్కు తీర్చుకొని, స్వామివారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలు పోలీసు అధికారులు పాల్గొన్నారు.



# రాయలసీమ వ్యాప్తంగా ఫిజికల్ ఎడ్యుకేషన్ కల్పించని కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలు.

## చర్యలు తీసుకొని రీజినల్ జాయింట్ డైరెక్టర్. రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆర్ఎస్ఓ డిమాండ్...

ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 6 ఈ సందరర్భంగా రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ మాట్లాడుతూ, రాయలసీమ వ్యాప్తంగా రీజనల్ జాయింట్ డైరెక్టర్ (%=జీఐ%) పరిధిలో ఉన్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు ఎటువంటి ఫిజికల్ ఎడ్యుకేషన్ కల్పించకుండా ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ లేకుండా ఈరోజు విద్యార్థులను ఐఐటీ నీట్ ఒలంపియాడ్ ఇలా రకరకాల బోధన పేరుతో విద్యార్థులను గోడలకే పరిమితం చేస్తూ విద్యార్థుల మానసిక ఆనందాన్ని కోల్పోయే విధంగా వ్యవహరిస్తూ విద్యార్థులను క్రీడా విధానంలో ప్రోత్సహించకుండా స్పోర్ట్స్ కు సంబంధించి ఎటువంటి గేమ్స్ లో కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థులను పాల్గొనివ్వకుండా ఉండడంతో స్పోర్ట్స్ పై గోల్ ఉన్న విద్యార్థులను పైకి రాణించడంలో విఫలమయ్యారని వారి మానసిక ఆనందాన్ని కోల్పోయి రోగులుగా మానసికంగా మెంటల్ గా ప్రవర్తిస్తూ ఆత్మహత్యలకు పాల్పడుతూ వారి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలం అవుతున్నారని ఇప్పటికైనా విద్యార్థుల తల్లిదండ్రులు గమనించి చదువుతోపాటు ఫిజికల్ ఎడ్యుకేషన్ పైన ద ృష్టి పెట్టి తమ పిల్లలకు సంబంధించిన ప్రైవేట్ కార్పొరేట్ స్కూళ్లను ప్రశ్నించి వారి మానసిక ఆనందం బాడీ ఫిట్నెస్ కోసం చర్యలు తీసుకోవాలని వారన్నారు, రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఆర్జెడి గారు పైన తెలిపిన విషయాలను ద ృష్టిలో పెట్టుకొని రాయలసీమ వ్యాప్తంగా ఉన్న ప్రతి కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలో ఫిజికల్ ఎడ్యుకేషన్ కల్పించి విద్యార్థుల మానసిక ఆనందం వారి ఆరోగ్య బాగోగులను కాపాడాలని ఈ సందరర్భంగా తెలియజేస్తున్నాం.....




# ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు

## కేక్ కట్ చేస్తున్న మండల టిడిపి నాయకులు



నందవరం పల్లె వెలుగు ఏప్రిల్ 6 నందవరం మండలంలో టిడిపి ఆఫీస్ లో ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న మండల టిడిపి నాయకులు పుట్టినరోజులు శుభాకాంక్షలు తెలుపుతూ ఇలాగే నిండు నూరేళ్లు జరుపుకోవాలని టిడిపి నాయకులు ఆ భగవంతుని ప్రార్థిస్తున్నామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల క్లస్టర్ ఇంచార్జి కాశిం వలి, రైస్ మిల్ నారాయణరెడ్డి ,మండల కన్వీనర్ చిన్న రాముడు, భార్గవ్, భాష ,కనక వీడు దబ్బా ఈరన్న, గోపాల్, వివిధ గ్రామాల నుంచి టిడిపి నాయకులు పాల్గొన్నారు



# ఘనంగా బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మంత్రాలయం పల్లె వెలుగు ప్రతినిధి: -కోసిగి. స్థానిక బిజెపి కార్యాలయంలో ఆదివారం బిజెపి మండల అధ్యక్షుడు.రాముడు అధ్యక్షతన పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందరర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో అతిపెద్ద పార్టీగా బిజెపి పార్టీ ఆవిర్భవించిందన్నారు. 1980 ఏప్రిల్ 4వ తేదీన అటల్ బిహారీ వాచ్ పేయి అధ్యక్షతన పార్టీ ప్రారంభించారన్నారు. ఆనాడు పార్టీ ప్రారంభించినప్పుడు చాలామంది అవహేళనగా చిన్నచూపు చూశారని , పార్టీ అధికారంలోకి వస్తుందా అన్న అనుమానాలు కూడా వ్యక్తం చేశారన్నారు. దేశం కోసం దేశ ప్రజల అభివ ృద్ధి కోసం బడుగు బలహీన వర్గాల న్యాయం చేయటం కోసం పార్టీ పుట్టిందన్నారు. ప్రస్తుతం దేశ గౌరవాన్ని ప్రపంచమంతా తెలిసే విధంగా బిజెపి పార్టీ చేసిందన్నారు. 45 ఏవిరాశే దినోత్సవాన్ని పురస్కరించుకొని పార్టీ జెండా ఆవిష్కరించామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మారెన్న , తమ్మారెడ్డి , కడిదొడ్డి. ఈరమ్మ , క ృష్ణ , ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమి సందర్భముగా శ్రీ సీతారాముల కల్యాణం







శ్రీశైలం ఏప్రిల్ 6 పల్లె వెలుగు శ్రీరామనవమిని పురస్కరించుకుని ( 06.04.2025) దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీప్రసన్నాంజనేయస్వామివారి ఆలయ ప్రాంగణంలోని శ్రీ సీతారామస్వామివార్ల కల్యాణమహోత్సవం జరిపించబడింది. రామాలయములో కాగా ఈ ఉత్సవాన్ని పురస్కరించుకుని ఈ ఉదయం సీతారామలవారికి, ఆంజనేయస్వామివారికి విశేష పూజాదికాలు జరిపించబడ్డాయి. తరువాత ఉదయం సీతారాముల కల్యాణోత్సవం జరిపించబడింది. ఈ కల్యాణమహోత్సవంలో ముందుగా దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రక ృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలని, జనులందరికి ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు జరగకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన, ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, ప్రజలందరు సుఖశాంతులతో ఉండాలంటూ ఆలయ అర్చకులు, వేదపండితులు లోకకళ్యాణమ్ని కాంక్షిస్తూ సంకల్పం పఠించబడింది. తరువాత కల్యాణోత్సవం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతి పూజ జరిపించబడింది. అనంతరం వ ృద్ధి, అభ్యుదయాలను కాంక్షిస్తూ పుణ్యాహవచనం జరిపించబడింది. ఆ తరువాత కంకణపూజ, కంకణధారణ, యజ్ఞోపవీతపూజ, యజ్ఞోపవీతధారణ, నూతన వస్త్ర సమర్పణ, వరపూజ, ప్రవర పఠన, గౌరీపూజ, మాంగల్య పూజ, శ్రీసీతాదేవివారికి మాంగల్యధారణ, తలంబ్రాలు మొదలైన కార్యక్రమాలతో సంప్రదాయ బద్ధంగా సీతారామ కల్యాణం జరిపించబడింది. కల్యాణోత్సవం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేయబడ్డాయి. ఈ కల్యాణోత్సవంలో కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, సహాయ కార్యనిర్వహణాధికారి ఎం. హరిదాసు, పర్యవేక్షకులు కె. అయ్యన్న, అర్చకస్వాములు, వేదపండితులు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీరామనవమి శుభాకాంక్షలు



ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఏప్రిల్ 6 ఎమ్మిగనూరు పట్టణంలోని సీతారాముల వారి గుడి లో 17 వ వార్డు ఇంచార్జ్ రామాంజి రెడ్డి పిలుపుమేరకు సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర వీరశైవ లింగాయత్ అధ్యక్షులు వై రుద్ర గౌడ్,పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప, జిల్లా చేనేత అధ్యక్షులు యం.కె.శివ ప్రసాద్, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందరర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ రాముని ఆశీస్సులు మీ జీవితంలో శాంతి, ఆనందం మరియు విజయం అందించాలి. రామభక్తి, ధర్మపథం మరియు న్యాయనిర?యంతో మీరు ముందుకు సాగాలి. ఈ పవిత్ర దినం మీకు ఆరోగ్యం, శ్రేయస్సు, సమ ృద్ధి మరియు ప్రశాంతత కలిగించాలని కోరుకుంటూ, రాముని అనుగ్రహం మీతో ఉండాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాను.శ్రీ రామచంద్రుడు మీ పారమార్గంలో వెలుగు చూపించాలని, ఆయన దివ్య క ృప మీ జీవితాన్ని పరిపూర?ం చేయాలని కోరుకుంటూ, ఈ పర్వదినం మీకు సుఖమయంగా ఉండాలని ఆశిస్తున్నాము అన్నారు ఈ కార్యక్రమంలో 18 వార్డ్ ఇంచార్జ్ సోమేశ్,2 వార్డ్ ఇంచార్జ్ చంద్రశేఖర్,29 వార్డ్ ఇంచార్జ్ పామయ్య,నాయకులు,కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.



# నేనున్నానని భరోసా ఇస్తున్న

## ఎవరైనా నా సమస్య ఇది అంటే అధికారులకు వెంటనే ఫోన్ ద్వారా సమస్య పరిష్కారం

## అన్ని కులాలకు అన్ని మతాలకు స్వార్థం లేకుండా ముందుకు దూసుకెళ్తున్న ఏకైక నాయకుడు

## వ్యాపారవేత తెలుగుదేశం నాయకుడు బి ,చంద్రశేఖర్



ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఏప్రిల్ 6 ఎమ్మిగనూరులో వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగించే నాయకుడు చరిత్ర స ృష్టించేవాడు ఎప్పుడు మాటలు చెప్పడు చేతల్లో చేసి చూపిస్తాడు ఒక్కడిగానే వస్తాడు ప్రజల గుండెల్లో నిలుస్తాడు చరిత్ర స ృష్టించే తీరుతాడు. తిరిగులేని ప్రజా నాయకుడిగా ఎదుగుతాడు. వ్యాపారవేత బి.చంద్రశేఖర్ తెలుగుదేశం నాయకుడు ఈ కార్యక్రమంలో బోడబండ వాల్మీకి రామక ృష్ణ నాయుడు బీవీ యూత్ అధ్యక్షులు టిడిపి నాయకులు పాల్గొన్నారు

# శ్రీ దత్తాత్రేయ ఆశ్రమం నందు శ్రీ గాయత్రీ సప్తాహ కార్యక్రమాలు ప్రారంభం



అమరాపురం పల్లె వెలుగు ఏప్రిల్ 06: మండల పరిధిలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ దత్తాత్రేయ ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ సిద్దేశ్వర స్వామి నేత ృత్వంలో శ్రీ గాయత్రీ సప్తాహ కార్యక్రమాల్లో భాగంగా నేటి నుండి ఆదివారం సాయంత్రం బ్రహ్మార్పం నందు కలసస్థాపన మరియు ధ్వజారోహణ అనంతరం రాత్రి 9 గంటల నుండి కార్యనిర్వాహకులు శ్రీ తిమ్మప్ప స్వామి శిష్య మండలి సంఘం వారి సహకారంతో భజన కీర్తనలు, శ్రీ సిద్దేశ్వర స్వామి వారి నుండి ప్రవచన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గురూజీ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులే అని ఆయన తెలియజేశారు.

# రాయచోటి మదనపల్లి రోడ్డులో బైక్ పై స్టంట్ చేసిన ఇద్దరు యువకులపై కేసు నమోదు

అన్నమయ్య జిల్లా ప్రతినిధి : ఏప్రిల్ 06 పల్లె వెలుగు జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ ఆదేశాల మేరకు.. నిన్నటి దినం సాయంత్రం రాయచోటి మదనపల్లి రోడ్డులో స్కూటీపై వేగంగా, నిర్లక్ష్యంగా స్టంట్ లు చేసిన ఇద్దరు యువకులపై కేసు నమోదు చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరిగింది. మరియు డ్రైవింగ్ లేని యువకులకు బండిని ఇచ్చిన యజమానిని కూడా ముద్దాయిగా చేర్చడం జరిగింది. కావున ప్రజలందరికీ పోలీసు శాఖ తరపున విజ్ఞప్తి ఏమనగా.. తమ పిల్లలకు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఎవరూ కూడా ఎలాంటి బైక్స్ ఇవ్వకండి. వారు అతి వేగంగా ప్రయాణించి ఏదైనా జరిగిన ఎడల అది ఆ తల్లిదండ్రులకే బాధను కలిగిస్తుంది. దీనిని ద ృష్టిలో పెట్టుకుని తల్లిదండ్రులు వారి పిల్లల పట్ల జాగ్రత్త వహించవలసిందిగా, బాధ్యతగల తల్లిదండ్రులుగా, పిల్లల భద్రతకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, రాయచోటి పట్టణ సీఐ, బి.వి.చలపతి ఓ ప్రకటనలో తెలియజేశారు. అన్నమయ్య పోలీస్







# చెత్తను తొలగించండి

పల్లె వెలుగు , ఏప్రిల్ 06 డోన్ కొత్త బస్టాండు కర్నూల్ వెళ్లే ప్రధాన రహదారి పక్కన పేరుకుపోయిన చెత్త కంపు కొడుతుంది. డోన్ మున్సిపాలిటీ అధికారులు కానీ, మున్సిపాలిటీ సిబ్బంది గానీ పట్టించుకోవడం లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదేనా స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛభారత్ కోశయం పన్నులు కట్టడం ఆలస్యం అయితే చాలు వడ్డీతో వసూలు చేస్తారు. చిన్న చిన్న సమస్యలు మున్సిపాలిటీ అధికారులు, ఇప్పటికైనా స్పందించి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# శోభాయమానంగా శ్రీరాములోరి కళ్యాణ మహోత్సవం.







**కేసముద్రం, ఏప్రిల్ 06పల్లె వెలుగు :** శ్రీరామనవమి ని పురస్కరించుకొని ఆదివారం మండలంలోని ప్రతి గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా, శోభాయమానంగా, కన్నుల విందుగా నిర్వహించారు. ఉదయం ఉత్సవ విగ్రహాలను గ్రామాలలో ఊరేగించి అనంతరం కళ్యాణ ఘట్టాన్ని పురోహితులు నిర్వహించారు. కల్వల, ఉప్పరపల్లి, అర్పణ పల్లి, కేసముద్రం స్టేషన్, ధన్నసరి తదితర గ్రామాల్లో నిర్వహించిన కళ్యాణ మహోత్సవానికి గ్రామ ప్రజలు విశేషంగా హాజరై సీతారాముల కళ్యాణాన్ని వీక్షించారు.

అర్పణపల్లి గ్రామంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణోత్సవంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి పాల్గొన్నారు. కేసముద్రం స్టేషన్ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవంలో సత్తుపల్లి అదనపు జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి మారగాని శ్రీనివాస్ దంపతులు పాల్గొన్నారు. కల్వల గ్రామంలో

లింగాల పిచ్చయ్య, గంట రామ్మోహన్ రెడ్డి, మూల వెంకట్ రెడ్డి, మెందు శ్రీనివాస్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



**నాగల్ గిద్ద మండలం /ఏప్రిల్/6/ పల్లె వెలుగు** నాగల్ గిద్ద మండలం దామరగిద్దలో కుస్తీ పోటీలు నిర్వహిస్తున్న ద ృశ్యం,. నాగలిగిద్ద ఏప్రిల్ 6 ఆంధ్రజ్యోతి.. శ్రీరామనవమి వేడుకలను మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా సీతారాముల కళ్యాణం నిర్వహించడంతోపాటు పలు గ్రామాల్లో కుస్తీ పోటీలను నిర్వహించారు పోటీలో గెలుపొందిన వారికి నగదు బహుమతులను అందజేశారు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఎస్సైలు బందోబస్తు ఏర్పాటు చేశారు..

## సీతాదేవిని పెళ్ళికూతురిగా చేసిన ఆది చందు దంపతులు.



**కేసముద్రం, ఏప్రిల్ 06 పల్లె వెలుగు :** చిన్నముప్పారం గ్రామంలోని శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం నిర్వహించిన శ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణమహోత్సవ కార్యక్రమంలో సీతాదేవి అమ్మవారిని గ్రామానికి చెందిన ఆది చందు-అనూష దంపతులు పెళ్లికూతురుగా తయారు చేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, గ్రామ భక్తులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల కోసం నిరంతర పోరాటం నిర్వహించిన మహనీయుడు కామ్రేడ్ బీటీ రణదివే

## సిఐటియు ఆధ్వర్యంలో కామ్రేడ్ బీటీ రణదీవే 35వ వర్ధంతి.

**కేసముద్రం, ఏప్రిల్ 06 పల్లె వెలుగు :** కార్మికుల హక్కుల కోసం నిరంతర పోరాటాలు నిర్వహించిన మహనీయుడు కామ్రేడ్ బీటీ రణదీవే అని సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు అన్నారు. ఆదివారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో కామ్రేడ్ బిటి రణదీవే 35వ వర్ధంతి వేడుకలను సిఐటియు అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ముల్క మురళి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బీటీ రణదీవే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు మాట్లాడుతూ బాలచంద్ర త్రయంబక రణదీవే 1904 డిసెంబర్ 19న ముంబై దాదర్ లోని దుర్వాడి ప్రాంతంలో ఒక మధ్యతరగతి కుటుంబంలో జన్మించారని, చిన్నతనం నుండి చదువులో చురుకుగా ఉంటూ అన్ని క్లాసులలో మొదటి ర్యాంకు సాధించేవాడన్నారు. బిటిఆర్ డిగ్రీ కోర్సులో చేరేందుకు 1925లో బాంబే స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ లో చేరారు. 1920 నాటికి ఎంఏ పరీక్షలో ప్రథమ స్థాయిలో పాస్ కావటమే కాక బాంబే విశ్వవిద్యాలయం నుండి గోల్డ్ మెడల్ కూడా అందుకున్నారు. పరిశోధనలను కొనసాగించటం కొరకు మూడేళ్లపాటు ఉపకార వేతనాన్ని అందుకున్నారు. కానీ అప్పుడు దేశంలో ఉన్న పరిస్థితుల వల్ల తన ఉద్యోగ భవిష్యత్ కన్నా క్రియాశీల రాజకీయాల్లో పాలు పంచుకోవడం ముఖ్యమని భావించి ఉపకార వేతనాన్ని తిరిగి ఇచ్చేసి మార్క్స్ సిద్ధాంతం పట్ల ఆకర్షితుడై 1928లో కమ్యూనిస్టు పార్టీలో సభ్యుడిగా చేరినట్లు తెలిపారు. అదే సంవత్సరంలో టెక్స్ టైల్ కార్మికుల నాయకులతో పరిచయాలు ఏర్పడి వారితోపాటు పని చేయడం ప్రారంభించి, అనేక కార్మిక ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొనేవారని తెలిపారు. ఆనాటి పెట్టుబడిదారులు బిటిఆర్ ను అనేకసార్లు జైల్లో వేసినా, విడుదలైన తరువాత ట్రేడ్ యూనియన్ లో ముఖ్య పాత్ర పోషించి కార్మికుల హక్కుల కోసం నిరంతర పోరాటాలు నిర్వహించిన మహనీయుడు సీఐటీయూ వ్యవస్థాపకులు కామ్రేడ్ బి టి రణదీవె అని కొనియాడారు. ఆయన 1990 ఏప్రిల్ 6న మరణించినారు. బిటిఆర్ ఆశయాల సాధన కోసం కార్మికులంతా ఐక్యంగా ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు చాగంటి కిషన్, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి గుంజపడుగు శ్రీను, గ్రామపంచాయతీ కార్మికులు సుంచు శ్రావణ్, లింగాడపు ఆకయ, బోడ ముని, లక్ష్మణ్, వెంకన్న, బాలు తదితరులు పాల్గొన్నారు.



## తొట్టెల కార్యక్రమంలో పాల్గొన్న డైరెక్టర్ మరియు మోటివేషన్ స్పీకర్ ప్రకాష్



**పల్లె వెలుగు / జహీరాబాద్:** జహీరాబాద్ మండలం జీర్లపల్లి గ్రామంలో సంపత్ దీపికా కుమారుని యొక్క తొట్టెల కార్యక్రమంలో రితిన్స్ అకాడమీ కోచింగ్ సెంటర్ డైరక్టర్ మరియు మోటివేషన్ స్పీకర్ ప్రకాష్ పాల్గొని ఆ కుమారుని ఆశీర్వదించాడు.ఇట్టి కార్యక్రమంలో రాములు,ప్రవీణ్,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారాముని కళ్యాణం చూద్దాం రారండి



**ములుగు జిల్లా బ్యూరో ఏప్రిల్ 6 పల్లె వెలుగు**

ములుగు జిల్లా ఇంచర్ల గ్రామంలోని శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వామి తిరు కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్యలో ఇంచర్ల రామస్వామి గుట్ట వద్ద ఘనంగా కళ్యాణ మహోత్సవం కనుల పండుగగా ఘనంగా నిర్వహించారు కళ్యాణ మహోత్సవం భక్తులు తిలకించి పునీతులయ్యారు సీతారాముల కల్యాణానికి ఇంచర్ల రామస్వామి గుట్ట హనుమాన్ దేవాలయం నందు ఏర్పాటు చేసిన క ల్యాణ మండపంలో అభిజిత్ లగ్నంలో సీతారా ములు ఒక్కటి కానున్నారు. ఈ వేడుకలు చూ సేందుకు ఇరు గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు . ప్రతి సంవత్సరం కళ్యాణ మహోత్సవ వేడుకలకు స్వయంగా బాలిని మల్లయ్య దంపతులు శ్రీ సీతారామచంద్రస్వామికి పట్టు వస్త్రాలు సమర్పి%శీ% చనున్నారు. అభిజిత్ లగ్నంలో..: చైత్రశుద్ధ నవమి, అభిజిత్ లగ్న ముహూర్తం రాగానే సీతా రాముల తలలపై జీలకర్ర, బెల్లం ఉంచుతారు. ఈ శ్రీరామనవమి సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవానికి నూతనంగా భద్రాచలం శ్రీ సీతరామచంద్ర స్వామి కళ్యాణానికి శ్రీరామదాసు చేపించిన మంగళసూత్రం పోలినవిధంగా బోయిని సాంబయ్య రమ దంపతులు నూతన మంగళసూత్రం చేయించి కళ్యాణ మహోత్సవంలో మంగళసూత్రం సీతమ్మ వారి మెడలో కట్టడంతో కల్యాణ వేడుకలో కీలక ఘట్టం ముగిసింది. ముత్యాలు కలిపిన, భక్తులు గోటితో ఒలిచిన తలంబ్రాలను వధూవరులైన సీతా రాముని పై పోస్తారు. తలంబ్రాల కార్యక్రమం ముగిసిన తర్వాత తాత్కాలిక నివేదన చేయించి, అనంతరం బ్రహ్మముడి వేసి వేద పండితులు మంగళహారతి భక్తులకు అందించారు. కళ్యాణానికి భక్తులు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు ఉండి కళ్ళారా తిలకించారు ఈ కళ్యాణ మహోత్సవానికి ప్రజలు నాయకులు యువకులు వ్యాపారస్తులు డెకరేషన్ టెంట్ హౌస్ వాళ్ళు ఈ కళ్యాణ ఘట్టం పూర్తి చేసుకోవడం జరిగింది ఈ కళ్యాణ మహోత్సవానికి ఇంచర్ల గ్రామ పెద్దలు జంగాలపల్లి ప్రజలు కలిసి సంయుక్తంగా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు



# జగన్ ఇరుక్కున్నారు.. తప్పించుకోలేరు: ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి

**జగన్ హయాం నాటి 32 కేసులు కొలిక్కి వచ్చాయి**

**వైఎస్సార్ హయాం నాటి మూడు ముఖ్యమైన కేసుల్లో జగన్ ఇరుక్కుపోయారు**

**సుధీర్‌రెడ్డి, అవినాష్‌రెడ్డి ఆటలు ఇక సాగవు**

**జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి**

వైసీపీ ప్రభుత్వ హయాంలో లిక్కర్, ఫైబర్ నెట్‌వర్క్, ఇసుక కుంభకోణం, మైనింగ్, బైజూస్ కుంభకోణంతోపాటు మొత్తం 32 కేసులు కొలిక్కి వచ్చాయని ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి తెలిపారు. నిన్న బీజేపీ ఆవిరావ దినోత్సవం సందర్భంగా జమ్మలమడుగులోని బీజేపీ కార్యాలయంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన తండ్రి వైఎస్సార్ హయాంలోని మూడు ముఖ్యమైన కేసుల్లో వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఇరుక్కున్నారని, ఇక తప్పించుకోలేరని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో సుధీర్‌రెడ్డి, అవినాష్‌రెడ్డి పదేపదే దేవగుడి గ్రామానికి వచ్చి వైఎస్సార్‌కు నివాళులు అర్పించేవారని, ఇప్పుడు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు.

అభివ ృద్ధిలో జమ్మలమడుగు దేశంలోని మొదటి నాలుగు స్థానాల్లో నిలవబోతోందని ఆదినారాయణరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఇకపై, సుధీర్‌రెడ్డి, అవినాష్‌రెడ్డి ఆటలు సాగవని హెచ్చరించారు. మరోమారు కూటమి ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఆస్తుల కల్పన, పరిరక్షణ కోసమే కేంద్రం వక్ఫ్ (సవరణ) బిల్లును ప్రవేశపెట్టినట్టు తెలిపారు. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ భూపేష్‌రెడ్డి మరింత కష్టపడితే తన కంటే పెద్ద నాయకుడు అవుతారని చెప్పారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ గెలిచేందుకు ఎలాంటి అవకాశం ఇవ్వకుండా అన్ని స్థానాల్లోనూ గెలుస్తామని ఆదినారాయణరెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# కుటుంబ పెద్దలని కోల్పోయి, కుమారుల పోషణ

**చదువుల కోసం ఇబ్బంది పడుతున్న కుటుంబానికి 17,000/- రూపాయల ఆర్థిక సహాయం అందించిన ముదిరాజ్ ఎంప్లాయిస్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (మెప) రాష్ట్ర కమిటీ:**

**ములుగు జిల్లా బ్యూరో: ఏప్రిల్ 6 పల్లె వెలుగు )** శాయంపేట మండలం, జోగంపల్లి గ్రామం లో, ఇటీవలే కుటుంబ పెద్దల అకాల మరణం తో ముదిరాజ్ సోదరి కౌటం కళావతి గారు కుటుంబ పోషణ మరియు పిల్లల చదువుల కై ఆర్థిక ఇబ్బందులు పడుతున్న సంగతి తెలుసుకొని, మెప రాష్ట్ర కమిటీ ఈ గ్రామానికి వచ్చి, కుటుంబ పరిస్థితుల్ని చూసి, వాళ్ళకి అన్ని





రకాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చి, పిల్లల చదువుల విషయం లో మెప తరుపున పూర్తి సహాయ, సహకారాలు ఉంటాయని మెప రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్. కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్ చెప్పారు. ముదిరాజులకి ఏ కష్టం వచ్చిన సొంత కుటుంబం లాగ ఆర్థిక పరమైన విషయం లో కూడా, మేము అండగా నిలబడుతామని మెప రాష్ట్ర అధ్యక్షులు రేగుల మొగిలి ముదిరాజ్ చెప్పారు. ముదిరాజ్ లు అన్ని రంగాల్లో ముందుకు పోవాలంటే విద్య ఒక్కటే మార్గం అని, కాబట్టి ఎంత కష్టం వచ్చినా విద్య ని వదిలేయద్దని, ముదిరాజ్ లు చదువుకుంటేనే పేదరికం నుండి బయట పడతారని మెప రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీస రమేష్ ముదిరాజ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంస్కృతిక శాఖ అధ్యక్షులు మల్లిక్ ఎంపీ కె ముదిరాజ్ గారు, మెప రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కొత్తగట్టు క ృష? స్వామి ముదిరాజ్, కార్యదర్శి పోలు పరమేశ్వర్ ముదిరాజ్ మెప భూపాలపల్లి ప్రధాన కార్యదర్శి కౌటం రమేష్ ముదిరాజ్, మెప ములుగు జిల్లా అధ్యక్షులు వీరబోయిన రాజేందర్, కార్యదర్శి రెడ్డి శ్రీనివాస్ ముదిరాజ్, మెప శాయంపేట మండల అధ్యక్షుడు మారబోయిన భాస్కర్, మండల ప్రధాన కార్యదర్శి చెక్క దామోదర్, మాజీ సర్పంచ్ కౌటం లక్ష్మీనారాయణ, కౌటం బాబు, కౌటం రాజేందర్, కౌటం ప్రభాకర్,కౌటం చంద్రబాబు, డాక్టర్ ఆర్.ఎం.పి చెక్క బిక్షపతి,ఎదుల, విజయ్, పల్లబోయిన రాజేందర్, సురేష్ , భాస్కర్, ఏదుల ఆగయ్య, కొమురయ్య, గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com